PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 111 | విజయవాడ, శనివారం 23 నవంబర్ 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 23 November 2024 | Rs

అదాని అరెస్ట్ కోసం ఆందోళనలు

- ధర్నాలు, నిరసన ప్రదర్శనలకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

2



తొలిరోజే 17 వికెట్లు పతనం

- ఇండియా-150ఆలౌట్, ఆస్ట్రేలియా-67/7
- బౌలింగ్‌లో మెరిసిన బుమ్రా, సిరాజ్

10



బెజ్జీ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్


- 10 మంది మావోయిస్టుల మృతి
- ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో ఘటన

ప్రజాశక్తి-చర్ల

బిజెపి పాలిత ఛత్తీస్‌గఢ్‌లో వారం రోజుల వ్యవధిలోనే మరో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. సుక్మా జిల్లా బందర్‌పదర్, కుర్రాజ్‌గూడ ప్రాంతాల్లో జరిగిన తాజా ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు చనిపోయారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఎన్‌కౌంటర్‌కు సంబంధించి ఎప్పటిలానే పోలీసులు తమదైన బాణీలో కథనం వినిపించారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో తాము ఎదురు కాల్పులు జరిపామని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. మృతుల్లో ఆరుగురు మావోయిస్టులను గుర్తించామని, మరో నలుగురిని గుర్తించాల్సి ఉందని అన్నారు. ఈ ఆరుగురిపై గతంలో అధిక మొత్తంలో రివార్డు ప్రకటించి ఉన్నట్టు సుకుమా జిల్లా ఎస్పీ కిరణ్ చౌహాన్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దండకారణ్యంలోని పోలీస్ స్టేషన్ పరిధి బెజ్జీ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం సమాచారం అందుకున్న భద్రతా బలగాలు.. గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టుల మధ్య జరిగిన భీకరమైన ఎదురుకాల్పుల్లో 10 మంది మావోయిస్టులు మరణించారు. మృతదేహాల వద్ద మావోయిస్టుల వస్తువులను, మందుగుండు సామగ్రి, తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. బస్తర్‌లో అభివృద్ధి, శాంతి భద్రతలకు భరోసా కల్పించడం తమ ప్రభుత్వ ప్రధానాంశమని ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తెలిపారు. మరణించిన వారిలో మావోయిస్టు పార్టీకి చెందిన డివిజన్ కమిటీ సభ్యుడు, బస్తర్ రీజియన్ మావోయిస్టుల మిలిటరీ ఇంచార్జి మడకం మాసా(42) ఉన్నట్లు పోలీసు ఐజి తెలిపారు. ఈ ఘటనతో సహా ఈ ఏడాది ఇంతవరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 207 మంది దాకా చనిపోయారు. 787 మంది నక్సలైట్లను అరెస్టు చేశారు. మరో 789 మంది లొంగిపోయారని ఐజి తెలిపారు.

ఇక గేర్ మారుస్తా!

ఐదోసారి సిఎంగా వస్తా...
ఇక 'వెల్త్, హెల్త్, హ్యాపీ స్వర్ణాంధ్ర



అసెంబ్లీలో చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'డిసెంబర్ ఒకటి నుండి గేర్ మారుస్తా ... టీమ్‌లీడర్‌గా ముందుండి నడిపిస్తా. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించుకుని చరిత్ర సృష్టించి, ఐదో సారి కూడా సిఎంగా వస్తా.' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శాసనసభలో శుక్రవారం విజన్ స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్ పై జరిగిన చర్చలో ఆయన సుదీర్ఘ ఉపన్యాసం చేశారు .ఈ తరహా డాక్యుమెంట్లను నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు కూడా తయారు చేసి అమలు చేయాలన్నారు. 2047 నాటికి నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందు పర్చాలని చెప్పారు. .ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తే ప్రజలు మళ్లీ గెలిపిస్తారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనను బ్యాలెన్సు చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. వెల్త్, హెల్త్, హ్యాపీ (సంపద, ఆరోగ్యం, సంతోషం) ఆంధ్ర ప్రదేశ్ నినాదంతో ఈ ఈస్వర్ణాంధ్ర డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైందన్నారు. 'అప్పులు పరాకాష్టకు చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు. వ్యవస్థలను విధ్వంసం చేశారు' అని అన్నారు. . రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలన్నారు. ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకోవాలన్నారు. జగన్ చెప్పే అబద్ధాలను నమ్మవద్దని కోరారు. ఈమేరకు ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఎమ్మెల్యేలను ఆయన కోరారు. 2047 విజన్ డాక్యుమెంటేషన్‌పై 17 లక్షల మంది తమ అభిప్రాయాలను వెల్లడిచారన్నారు. పది సూత్రాలతో విజన్ రూపకల్పన చేశామన్నారు. పీపుల్స్, పబ్లిక్ (ప్రభుత్వం),ప్రైవేటు,పార్టనర్ షిప్ (పి4) పద్ధతిలో విజన్ 2047 ప్రణాళిక రూపొందిస్తున్నామని వివరించారు. ప్రజలకు ఆరోగ్యం, సంపద, సంతోషం కల్గించాలన్న లక్ష్యంతో మెరుగైన పాలన అందిస్తామన్నారు.రైతుల పెట్టుబడి వ్యయం తగ్గిస్తామని చెప్పారు. ఆర్థిక అసమానతలు రూపుమాపడం కూడా తమ లక్ష్యమని బాబు చెప్పారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో కుల గణన చేపడితే ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్య గణన చేస్తున్నట్లు తెలిపారు.

డిసెంబరు 15 నుంచి రాజధాని పనులు :

రాజధాని గ్రామాల్లో గతంలో చేపట్టిన పనులకు పాత టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు త్వరలో పిలుస్తామన్నారు. డిసెంబర్ 15 నుంచి రాజధాని పనులు ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్యేలు, గ్రూప్ డి, గ్రూప్ బి, ఆల్ ఇండియా సర్వీస్, జడ్జీల బంగ్లాలు, హైకోర్టు, అసెంబ్లీ, సెక్రటేరియట్ టవర్లు కూడా మూడేళ్లలోపే పూర్తి చేస్తాం. రూ.50 వేల కోట్ల ప్రాథమిక అంచనాతో పనులు ప్రారంభిస్తామన్నారు. కేంద్రం కూడా పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు మంజూరు చేసిందని ఈ పనులను 2027 జులైకి పూర్తి చేస్తామన్నారు.

శాసనసభ సమావేశాలు నిరవధిక వాయిదా

16వ శాసనసభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ నెల 11న ప్రారంభమైన సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. మొత్తమ్మీద 10 రోజులు సమావేశాలు జరిగినట్లు శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. శుక్రవారం సమావేశాల ముగింపు సందర్భంగా సమావేశం జరిగిన రోజులు, చర్చలు గురించి ఆయన వెల్లడించారు. శాసనసభ సమావేశాలు 59 గంటల 55 నిమిషాలు జరిగాయన్నారు. మంత్రులు 75 నక్షత్ర ప్రశ్నలకు మౌఖికంగా జవాబులిచ్చారని, వీటితోపాటు మరో 51 నక్షత్ర ప్రశ్నలకు, మూడు నక్షత్ర గుర్తులు లేని ప్రశ్నలకు సమాధానాలిచ్చారని స్పీకరు తెలిపారు. సిఎం, మంత్రులు 8 ప్రకటనలు చేశారని, 21 బిల్లులు సభలో ప్రవేశపెట్టి ఆమోదించారని పేర్కొన్నారు. వివిధ అంశాలకు సంబంధించి 120 మంది సభ్యులు సభలో మాట్లాడారని చెప్పారు. శాసనసభ రెండు లఘు చర్చలు చేపట్టిందన్నారు. మూడు ప్రభుత్వ తీర్మానాలను కూడా సభ ఆమోదించిందన్నారు. 344 నియమం కింద సభ ఒక చర్చ చేపట్టిందన్నారు. ఇదే సభలో డిప్యూటీ స్పీకరును కూడా ఎన్నుకున్నామని పేర్కొన్నారు. విశాఖ డెయిరీ అవకతవకలపై సభా సంఘం నియమించాలని కూడా సభ తీర్మానించిందన్నారు. సభలో పార్టీ బలాబలాలు టిడిపి 135, జనసేన 21, వైసిపి 11, బిజెపి నుంచి 8 మంది కలిపి 175 మంది అని సభకు తెలిపారు. శాసనసభ సమావేశాలకు వైసిపి దూరంగా ఉంది.

అధ్యయనం చేసి స్పందిస్తాం

- అదాని పేరు ప్రస్తావించకుండా ప్రకటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ కూడా మా దగ్గర ఉంది.. దానిని అధ్యయనం చేసి, స్పందిస్తాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. వేల కోట్ల రూపాయల అదాని ముడుపుల వ్యవహారంపై అమెరికా కోర్టులో కేసు నమోదు కావడం, ఆ కేసులో రాష్ట్రం పేరు ప్రధానంగా వుండటం దేశ వ్యాప్తంగా కలకలం రేపుతున్న నేపథ్యంలో శుక్రవారం శాసనసభలో చేసిన ప్రసంగంలో సిఎం ఈ విషయంపై స్పందించారు. . సుదీర్ఘ ప్రసంగంలో ఈ అంశానికి చాలా తక్కువ సమయం చంద్రబాబు కేటాయించారు. అప్పుడు కూడా అదాని పేరునుగాని, ఆయన చేసిన కుంభకోణం గురించిగాని క్షణమాత్రం కూడా ప్రస్తావించకుండా ఆయన మాట్లాడారు. ' జగన్ చేసిన అవినీతి అంశం పస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది. మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా చూస్తాం. ఛార్జిషీట్‌ను అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటాం.' అని చంద్రబాబు అన్నారు. అవినీతి వ్యవహారం బట్టబయలు కావడంతో వివాదాస్పదంగా మారిన ఒప్పందాలను రద్దు చేయాలన్న డిమాండ్ రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తున్న నేపథ్యంలో వాటిని ఏం చేయనున్నారన్నది కూడా బాబు చెప్పలేదు.

సిఎఫ్ఎంఎస్ డొల్ల

- కాగ్ వెల్లడి

2

ప్రధానితో ప్రకటన చేయించండి

- 'విశాఖ'ఉక్కుపై వి. శ్రీనివాసరావు
- ప్రైవేటీకరణ జరగదని చెప్పడం మోసం చేయడమే



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగదంటూ టిడిపి కూటమి నేతలు చెబుతున్న మాటలు నిజమైతే అదే విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేత ప్రకటన చేయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విశాఖలోని ఎన్‌పిఆర్ భవన్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడులతో కలిసి శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 29న ప్రధానమంత్రి మోడీ విశాఖలో నిర్వహించనున్న పర్యటన, బహిరంగ సభల్లో ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయించి టిడిపి, జనసేన నేతలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై శాసన మండలిలో జరిగిన చర్చలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అదే సమయంలో ప్రైవేటీకరణ జరగదని గతంలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి చేసిన ప్రకటనను టిడిపి కూటమి పార్టీల నేతలు చెప్పడం సరికాదని ఆయన అన్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రైవేటీకరణ జరగదని అభయహస్తం ఇచ్చినట్లు పవన్ కల్యాణ్ చెబుతున్నారని తెలిపారు. అయితే, ప్రధానే దీనిపై అంతిమ ప్రకటన చేయాల్సి ఉందంటూ గతంలోనే కుమారస్వామి చెప్పిన రెండో మాటను రాష్ట్ర పాలకులు విస్మరిస్తున్నారని చెప్పారు. కేంద్ర కేబినెట్‌లో టిడిపి భాగస్వామిగా ఉందని, అక్కడ తీర్మానం చేయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణపై కేంద్రంలోని బిజెపి రెండు కమిటీలు వేసిందని, వాటిని రద్దు చేయకుండా ప్రైవేటీకరణ లేదని చెప్పడం ఎవరిని మోసం చేయడానికని శ్రీనివాసరావు ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ విషయమై కొందరు నాయకులు తన వద్దకు వచ్చి కలిశారని, కానీ వివరాలు ఇవ్వలేదని పవన్ అనడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం వద్ద నిజంగా వివరాల్లేవా? ప్రభుత్వం తెప్పించుకోలేదా? అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి మిగతా 5లో

ఇవీ డిమాండ్లు

- వ్యూహాత్మక విక్రయాలకు సంబంధించి కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలి
- 29వ తేది విశాఖ పర్యటనలో ప్రధాన మంత్రి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించాలి
- అంచనాలు, పరివర్తన కమిటీని ఉపసంహరించుకోవాలి.
- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర క్యాబినెట్ చర్చించి, తీర్మానం చేయాలి
- ప్రతిపాదిత మిట్టల్ ఉక్కు ఫ్యాక్టరీని కడప జిల్లాకు తరలించాలి.
- అదాని నుండి గంగవరం పోర్టు భూములను, వాటాలను వెనక్కి తీసుకుని విశాఖ ఉక్కుకు కేటాయించాలి.
- గంగవరం పోర్టును విశాఖ ఉక్కుతో అనుసంధానించాలి



తుపాకీ మిస్ ఫైర్

- ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

తుపాకీ మిస్‌ఫైర్ అయి ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన గుంటూరులో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సంపత్ నగర్‌లోని శృంగేరి పీఠం వద్దకు ఒక స్వామీజీ వచ్చారు. స్వామీజీకి బందోబస్తు నిమిత్తం ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ జి.శ్రీనివాసరావు (50) వెళ్లారు. ఆయన జీపులో కూర్చుని ఉండగా తుపాకీ పొరపాటున పేలింది. బుల్లెట్ శరీరంలోకి దూసుకుపోవడంతో శ్రీనివాసరావు వాహనం నుంచి కింద పడి అక్కడిక్కడే మృతి చెందారు. ఆ సమయంలో మిగతా సిబ్బంది భోజనానికి వెళ్లగా స్వామీజీ ఉన్న ఆలయం వద్ద శ్రీనివాసరావు ఒక్కరే ఉన్నారు. ఎస్కార్ట్ వాహనం డ్రైవర్ లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లాలాపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇది విధానపరమైన అవినీతి

- సమగ్ర విచారణ జరిపించాల్సిందే
- పబ్లిక్ సెక్టార్, పబ్లిక్ సర్వీసెస్ పీపుల్స్ కమిషన్ డిమాండ్
- కార్పొరేట్లకు లాభాలు, వినియోగదారులపై భారాలు మోపుతున్న విద్యుత్ సంస్కరణలు

న్యూఢిల్లీ : లాభదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టులను పొందేందుకు అదానీ గ్రూపు వేల కోట్ల రూపాయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోన్ని పెద్దలకు ముట్టజెప్పడం విధానపరమైన అవినీతి అని, కాబట్టి దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని పీపుల్స్ కమిషన్ ఆన్ పబ్లిక్ సెక్టార్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ (పిఎస్‌పిఎస్‌పిఎస్) డిమాండ్ చేసింది. ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించిన నివేదికను ఆరు మాసాల్లో పార్లమెంటు ముందు ఉంచాలని కూడా అది కోరింది. భారతీయ విద్యుత్ రంగంలో ప్రభుత్వం, కార్పొరేట్లు కుమ్మక్కవుతున్నారని, ఈ పరిస్థితుల్లో వారిని ప్రజలకు జవాబుదారీ చేయాల్సిన అవసరముందని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నొక్కి చెప్పారు. అదానీ గ్రీన్‌తో సహా అనేక కంపెనీలు భారత సోలార్ పవర్ కాంట్రాక్టులను చేజిక్కించుకునేందుకు వేల కోట్ల ముడుపులు ముట్టజెప్పాయనే ఆరోపణలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు పిఎస్‌పిఎస్‌పిఎస్ శుక్రవారం ఒక మీడియా ప్రకటన విడుదల చేసింది. అదానీ గ్రూపుపై అమెరికాలో నమోదైన కేసు కార్పొరేట్ అవినీతికి మాత్రమే పరిమితమైనది కాదు, ఇది కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అనుసరిస్తున్న వ్యాపార విధానాలు దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ వినియోగదారులను నిలువునా ముంచేస్తున్నాయని విమర్శించింది.

ఈ అవినీతికి దారితీసిన పరిస్థితులపై స్వతంత్ర న్యాయపరమైన పర్యవేక్షణలో సిబిఐ, ఇడి, సిబిడిటి వంటి దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరిపించాలని, యుఎస్ ఎస్ఇసి, ఎఫ్‌బిఐ నుంచి సాక్ష్యాధారాలను సేకరించాలని డిమాండ్ చేసింది. కేంద్ర విద్యుత్ శాఖ ఇటువంటి తప్పుదారి పట్టించే విధానాలను అవలంబించడం, రాష్ట్రాలకు చట్ట విరుద్ధమైన ఆదేశాలు జారీ చేయడం, ఇందులో భారత బడా వ్యాపారుల పాత్ర, వారు ఎంత లాభం పొందారు?, పిపిఎల ఏకపక్ష విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర, దేశంలో విద్యుత్ వినియోగదారులకు ఎంత నష్టం జరిగింది?, అనే అంశాలపైనా దర్యాప్తు చేయాలని మిగతా 5లో



కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వలంటీర్లు

వలంటీర్ల ఉద్యమ బాట

- ముఖ్యమంత్రి హామీని నిలుపుకోవాలి
- కొనసాగించాలని, రూ10 వేలు ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి- యంత్రాంగం

తమను కొనసాగించాలని, ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేలు వేతనం ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయ వలంటీర్లు శుక్రవారం ఉద్యమ బాట పట్టారు. బకాయి వేతనాలు చెల్లించాలని, బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అసెంబ్లీలో మంత్రి చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. అసెంబ్లీలో మంత్రి బాల వీరాంజనేయ స్వామి వలంటీర్ల విషయంలో ప్రజలకు అసత్యాలు చెప్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మౌనంగా ఉండడాన్ని తప్పుబట్టారు. 2023 ఆగస్టు తర్వాత వలంటీర్లను రెన్యువల్ చేయకుండా 2024 మే వరకు వేతనాలు ఎలా చెల్లించారని ప్రశ్నించారు. మంత్రి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వలంటీర్లందరిని కొనసాగించి రూ.10 వేల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎపి గ్రామ వార్డు వలంటీర్ల సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన ఈ కార్యక్రమం మిగతా 5లో



సదస్సులో మాట్లాడుతున్న ఎఆర్.సింధు

పోరాటాలతోనే మహిళా సాధికారత

- కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల జాతీయ సదస్సులో ఎఆర్.సింధు

6

పేదలకు పట్టాలిచ్చాకే.. చట్టం అమలు

- ల్యాండ్ గ్రాబింగ్ చట్టంపై పిడిఎఫ్ సభ్యులు లక్ష్మణరావు సూచన

2

మళ్లీ యురేనియం భయాలు

- నంద్యాల జిల్లాలో తవ్వకాలకు టెండర్లు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్రజలు



జక్కసానికుంట్ల గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్లలో యురేనియం తవ్వకాల ఆందోళనలు పూర్తి స్థాయిలో సద్దుమణగకముందే నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలో అదే భయం మొదలైంది. ప్యాపిలి మండలంలోని మామిళ్లపల్లి, రాంపురం, జక్కసానికుంట్ల గ్రామాల పరిధిలో యురేనియం తవ్వకాల కోసం అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌రేషన్ అండ్ రీసెర్చ్ (ఎఎండి) అధికారులు గత నెల 16న ఇ-టెండర్లు పిలిచారు. ప్యాపిలి మండలంలో మామిళ్లపల్లి-రాంపురం-జక్కసానికుంట్ల ప్రాంతంలో మొత్తం ఐదు వేల మీటర్ల కోర్ డ్రిల్లింగ్‌కు అనుమతి ఇచ్చారు. అవసరాన్ని బట్టి 150 మీటర్ల నుంచి 450 మీటర్ల లోతు వరకు డ్రిల్లింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో డోలోస్టోన్, గుల్చేరు క్వార్ట్‌జైట్, బేస్‌మెంట్ గ్రానైట్ గనులు ఉన్నాయని, వాటిని తవ్వేందుకు బోల్ వెల్స్ వేయాల్సి ఉంటుందని వివరించారు. యురేనియం తవ్వకాలకు టెండర్లు పిలిచిన ప్రాంతం డోన్ నియోజకవర్గ కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో, అనంతపురం జిల్లా గుత్తికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. మామిళ్లపల్లి, రాంపురం, జక్కసానికుంట్ల గ్రామాలను ఆనుకుని పది కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న అటవీ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు చేపట్టడం వల్ల తమ గ్రామాల పరిధిలోని పొలాలు నాశనం అవుతాయని, నీరు కలుషితం అవుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిపిఎం నాయకులు కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల, చెల్లెలిచెలిమల, నల్లచెలిమిల, గుండ్లకొండ గ్రామాల పరిధిలో అటామిక్ మినరల్ డైరెక్టరేట్ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ (ఎఎండి) ఆధ్వర్యాన 68 బోర్లు వేసేందుకు, యురేనియం తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడంతో పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించడం, దీంతో, మిగతా 5లో

డిసెంబర్ 15 నుంచి పనులు

- అమరావతిలో టెండర్లపై షెడ్యూల్
- ప్రకటించిన సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో పనుల ప్రారంభానికి సంబంధించి ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. దీన్ని సిఎం అసెంబ్లీలో వివరించారు. ప్రపంచ బ్యాంకు నుండి నిధులు రానుండటంతో డిసెంబర్ 15 నుండి పనులు ప్రారంభించి 30 నెలల కాల వ్యవధితో పూర్తి చేయాలని నిర్ణయించారు. దీనిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత అధికారుల క్వార్టర్ల పనులను డిసెంబరు 15వ తేదీన ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తి చేయనున్నారు. అలాగే గ్రూప్-డి, బి, గెజిటెట్ అధికారుల భవనాలు, ఎన్‌జిఒ, మినిస్టర్లు, జడ్జిల బంగ్లాలను డిసెంబరు 15న ప్రారంభించి తొమ్మిది నెలల కాలంలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ సదుపాయాల కల్పనలో భాగంగా జోన్ 1, 2, 3, 4, 5, 6 జోన్లలో 15వ తేదీన, ఏడు నుండి 12 జోన్లలో డిసెంబర్ 20న పనులు ప్రారంభించి రెండేళ్ల కాలంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సెక్రటేరియట్ టవర్లు, హైకోర్టు భవనాల పనులను జనవరి ఒకటో తేదీన ప్రారంభించి రెండున్నరేళ్లలో పూర్తి చేస్తామని వివరించారు. అసెంబ్లీ పనులను 2025 జనవరి 30న ప్రారంభించి రెండున్నరేళ్లలోనూ పూర్తి చేస్తామన్నారు.

మండలి చైర్మన్‌కు సభ్యుల అభినందనలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనమండలి చైర్మన్‌గా మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కె మోషేను రాజుకు శాసనమండలి సభ్యులు అభినందనలు తెలిపారు. మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో శుక్రవారం బి తిరుమల నాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించారు. జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, టిడిపి సభ్యులు దువ్వారపు రామారావు, పి అశోక్ బాబు, వైసిపి సభ్యులు తోట త్రిమూర్తులు అభినందనలు తెలిపారు. సభను నడిపించిన తీరును అభినందించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

మెరుగైన వైద్య సేవలు

- సీతంరాజు సుధాకర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తామని డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ పేర్కొన్నారు. మంగళగిరిలోని ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీతంరాజు మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన సిఎం చంద్రబాబు, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'ఆరోగ్యమే మహా భాగ్యం' అని విశ్వసించే తాను సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపి భరత్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, మాడుగు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ, మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, ట్రస్ట్ అదనపు సిఇఒలు, వివిధ విభాగాల కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.

అదాని అరెస్ట్ కోసం ఆందోళనలు

ధర్నాలు, నిరసన ప్రదర్శనలకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భారీ ఎత్తున అక్రమాలకు, అవినీతికి పాల్పడిన అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని, అదాని గ్రూపుతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న విద్యుత్‌తో పాటు అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ నిరసనల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరింది.

ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సెకీ నుండి రాష్ట్ర డిస్కాములు విద్యుత్ ఒప్పందాలు చేసుకునేందుకు అదానీ గ్రూపు భారీ ముడుపులు చెల్లించిన నేపథ్యంలో రాష్ట్రంలో అదానీ గ్రూపు చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని ఈ ప్రకటనలో ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. 2019-20 మధ్య సెకి ఒప్పందమే గాక రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంట్లు, విశాఖలో డేటా సెంటర్, గంగవరం పోర్టు వంటి వివిధ ప్రాజెక్టులకు అదానీ గ్రూపు సంస్థలతో నాటి ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని ప్రభుత్వ ఆస్తులను, ప్రజల సంపదను ధారాదత్తం చేసిందని పేర్కొన్నారు. ఆ ఒప్పందాలన్నింటిని రద్దు చేయాలని కోరారు.

ఇవీ డిమాండ్లు

1. అదానీ గ్రూపుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేసుకోవాలి.
2. వారికి కేటాయించిన భూములను, ప్రజల సంపదను వెనక్కి తీసుకోవాలి.
3. విశాఖ డేటా సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి
4. లంచాలు తీసుకున్న అవినీతిపరుల పేర్లు, వివరాలను అమెరికా ప్రభుత్వం నుండి పొందడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా వెంటనే దౌత్యపరమైన చర్యలు చేపట్టాలి.
5. అమెరికా న్యాయ స్థానాలు ఇచ్చిన సమాచారం ఆధారంగా అదానిపై కేసు నమోదు చేయాలి. వెంటనే కేసు నమోదు చేసేటట్లు సిబిఐని ఆదేశించాలి.
6. గౌతమ్ అదానీని, ఇతర నిందితులను వెంటనే అరెస్టు చేయాలి.
7. అదానీ గ్రూపు అక్రమాలను వెలికితీసేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలి.

హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరపండి

- సిఎంకు వి.శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సెకి నుండి రాష్ట్ర డిస్కాములు విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు అదానీ గ్రూపు భారీ ముడుపులు చెల్లించిందని అమెరికా కోర్టులో వ్యాజ్యం నమోదు నేపథ్యంలో ఈ అంశంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి శుక్రవారం ఒక లేఖ రాశారు. అదానీ గ్రూపుతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలని, గౌతమ్ అదానీతో పాటు ఇతర నిందితుల అరెస్టు చేయాలని కోరారు. అదే విధంగా ముడుపులు పొందిన వారి పేర్లను అమెరికా నుండి తెప్పించడానికి దౌత్యపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గౌతమ్ అదానీ, మరో ఏడుగురు నిందితులు 'సెకి' నుండి ఆంధ్రప్రదేశ్ డిస్కాములు ఏడు గిగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేయడానికి 2019-24 మధ్య అధికారంలో వున్న వారికి 1750 కోట్లు ముడుపులు చెల్లించినట్లు అమెరికాలో తూర్పు న్యూయార్క్ జిల్లా కోర్టులో (సిఆర్ నెం.24- సిఆర్- 433, తేదీ 2024 అక్టోబర్ 24) కేసు నమోదైన విషయాన్ని ఆయన లేఖలో పేర్కొన్నారు. సెకి నుండి విద్యుత్ కొనుగోలుకు రాష్ట్ర డిస్కాములు చేసుకున్న ఒప్పందం రాష్ట్రానికి నష్టదాయకమని తొలి నుండి సిపిఎం వ్యతిరేకించిందని, దానిని రద్దు చేయాలని కోరిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యుత్ నియంత్రణ మండలి జరిపిన పబ్లిక్ హియరింగ్‌లో సిపిఎం ప్రతినిధులు ఆయా సందర్భాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారని వివరించారు. అంతేగాక ప్రస్తుత ఆర్థిక మంత్రి, నాడు ప్రతిపక్షంలో ఉన్న పయ్యావుల కేశవ్ 'సెకి'తో ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్నీ గుర్తు చేశారు. ఒప్పందాన్ని విద్యుత్ ఉద్యోగులు, సాధారణ ప్రజలు కూడా వ్యతిరేకించారని తెలిపారు. 2019-20 మధ్య సెకి ఒప్పందమే గాక రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంట్లు, విశాఖలో డేటా సెంటర్, గంగవరం పోర్టు వంటి వివిధ ప్రాజెక్టులను అదానీ గ్రూపు సంస్థలతో నాటి ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని ప్రభుత్వ ఆస్తులను, ప్రజల సంపదను వారికి ధారాదత్తం చేసిందని తెలిపారు. అదానీ గ్రూపు ఆర్థిక అక్రమాలకు పాల్పడుతోందని గతంలోనే హిండెన్‌బర్గ్ నివేదిక కుండబద్దలు కొట్టిందని, ఇప్పుడు అధికారంలో వున్న వారికి భారీగా ముడుపులు చెల్లించినట్టు ఏకంగా కోర్టులో కేసు నమోదైందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గౌతమ్ అదానీని, ఇతర నిందితులను వెంటనే అరెస్టు చేయడం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు కట్టుబడి వున్నట్లు రుజువు చేసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్ర సంపదనూ కాపాడినట్లవుతుందని శ్రీనివాసరావు లేఖలో ప్రభుత్వానికి సూచించారు.

నదుల సంగమ తీరంలో కోతపై ఎన్‌సిసిఆర్ అధ్యయనం

- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నాగావళి, వంశధార నదీ సంగమ తీరంలో భూమి కోత నియంత్రణ సాధ్యాసాధ్యాల అధ్యయనానికి జాతీయ తీర ప్రాంత పరిశోధన కేంద్రం (ఎన్‌సిసిఆర్)ను కోరినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. శుక్రవారం సభలో ఎమ్మెల్యే గొండు శంకరరావు, ముప్పిడి వెంకటేశ్వరరావు, వేగుళ్ల జోగేశ్వరరావు, అయితాబత్తుల ఆనందరావు అడిగిన ప్రశ్నకు పవన్ సమాధానం ఇచ్చారు. ఈ నెల రెండో తేదీన ఎన్‌సిసిఆర్ బృందం రాష్ట్రంలో పర్యటించిందని చెప్పారు. నాగావళి నది పెదగళ్లపేట ఉత్తర ఒడ్డున, వంశధార నది కళింగపట్నం వద్ద దక్షిణ ఒడ్డున కోతను గుర్తించిందని, దీనిపై ఎన్‌సిసిఆర్ మరింత సమగ్ర అధ్యయనం చేస్తోందన్నారు. డిపిఆర్ తర్వాత కోత నివారణకు కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు.

ఉపాధి పనులు జరిగే ప్రాంతాల్లో మౌలిక వసతులు

జాతీయ ఉపాధి హామీ చట్టం పనులు జరిగే ప్రాంతాల్లో మానవతా దృక్పథంతో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. సభలో ఎమ్మెల్యేలు అయితా బత్తుల ఆనందరావు, పత్తిపాటి పుల్లారావు, కె మురళీమోహన్, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), పల్లె సింధూరరెడ్డి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

మెడికల్ కేర్ తీసుకుంటామని, తాగునీరు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జాబ్‌కార్డుల్లో అవకతవకలు నివారిస్తామని అన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది 1.49 లక్షల జాబ్ కార్డుదారులు 100 రోజులు పని పూర్తి చేసుకున్నారని వివరించారు. శ్మశాన వాటికలకు కాంపౌండ్ నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు.



విజయవాడ బీసెంట్ రోడ్డులో వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న సిపిఎం శ్రేణులు, చిత్రంలో పార్టీ నేతలు సిహెచ్.బాబూరావు, డి.కాశీనాథ్ తదితరులు

అదానీని అరెస్టు చేయాలి

- అన్ని ఒప్పందాలను రద్దు చేయాలి
- సిపిఎం ఆధ్వర్యాన విజయవాడ, మచిలీపట్నంలో ధర్నాలు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా)

ఆంధ్ర రాష్ట్ర సంపదను లూటీ చేస్తోన్న అదానీని తక్షణమే అరెస్టు చేయాలని, అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాల్లో నిందితుడైన అదానీతో గత వైసిపి ప్రభుత్వం చేసుకున్న విద్యుత్, స్మార్ట్ మీటర్లు, ఇతర ఒప్పందాలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు టిడిపి కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. అలా ప్రకటించకపోతే గత ప్రభుత్వ అవినీతి బాటలోనే ఈ ప్రభుత్వం కూడా నడుస్తున్నట్లు భావించాల్సి ఉంటుందని తెలిపారు. అదానీని అరెస్ట్ చేయాలని, ఆదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడ, మచిలీపట్నంలో సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం ధర్నాలు చేశారు.

విజయవాడలో అదానీ మాస్క్‌లను ముఖాలకు పెట్టుకొని ఆయన ఆర్థిక నేరాలను తెలియజేసేలా వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ప్లకార్డులు ప్రదర్శించారు. అంతర్జాతీయ ఆర్థిక నేరస్తుడైన అరెస్టు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బాబూరావు మాట్లాడుతూ.. అదానీ అవినీతి సామ్రాజ్యం వెనుక మోడీ అండదండలు పుష్కలంగా ఉన్నాయని విమర్శించారు. అదానీ అక్రమాలకు మోడీ, జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబు ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. రాష్ట్ర ప్రజలపై మోపిన వేల కోట్ల విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారాలతోపాటు స్మార్ట్ మీటర్లు, ఇతర ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి తలొగ్గి గత వైసిపి ప్రభుత్వం 25 ఏళ్లలో రూ.లక్ష కోట్ల నష్టం వాటిల్లే విద్యుత్ ఒప్పందాలను అదానీ కంపెనీలతో చేసుకుందని విమర్శించారు. రాజస్థాన్ నుంచి మన రాష్ట్రానికి 70 లక్షల యూనిట్ల చొప్పున 25 ఏళ్లపాటు సౌర విద్యుత్‌ను వినియోగించుకునే విధంగా ఒప్పందం చేసుకుందని తెలిపారు. మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.వేల కోట్లు లంచం రూపంలో ఇచ్చినట్లు అమెరికా విచారణ సంస్థలు నిర్ధారిస్తున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాల కారణంగా ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.17 వేల కోట్లకుపైగా భారాలను ప్రజలపై మోపడానికి టిడిపి కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఇటువంటి ఒప్పందాల వెనుక మోడీ ప్రభుత్వం ఉందని తెలిపారు. పోర్టులు, నౌకాశ్రయాలు, విద్యుత్, ఇలా సర్వం అదానీకే కట్టబెట్టే విధంగా ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకున్నాయని వివరించారు. అదానీ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలన్నింటిపైనా సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎఫ్ఎంఎస్ డొల్ల

- నకిలీ బిల్లులను గుర్తించలేదు
- ఫలితంగా 968 కోట్ల అదనపు చెల్లింపులు
- కాగ్ వెల్లడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సిఎఫ్ఎంఎస్) పనితీరుపై కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ విభాగం ద్వారా అమలు జరుగుతున్న కార్యకలాపాలు ఆశించిన స్థాయిలో లేవని అభిశంసించింది. శాసనసభ చరిత్రలోనే తొలిసారిగా సిఎఫ్ఎంఎస్‌పై రూపొందించిన నివేదికను రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలో శుక్రవారం ప్రవేశపెట్టారు.

ఈ నివేదికలో అనేక అంశాలను కాగ్ ప్రస్తావించింది.సిఎఫ్ఎంఎస్ ద్వారా జరిగే చెల్లింపుల్లో నకిలీ బిల్లులను సక్రమంగా గుర్తించకపోవడం వల్ల ఖజానా నుంచి అధిక చెల్లింపులు జరిగిపోయాయని కాగ్ గుర్తించింది. ఇలా 2018 నుంచి 2021 సెప్టెంబర్ మధ్య కాలంలో ఏకంగా 1,41,917 బిల్లులపై 968 కోట్ల రూపాయల వరకు అదనపు చెల్లింపులు చేశారని పేర్కొంది. వీటిని తిరిగి వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేసింది. చెల్లింపుల్లో స్పష్టమైన పరిమితులను పాటించకపోవడం వల్ల ఎక్కువ మొత్తాన్ని డ్రా చేసిన ఘటనలు కూడా నెలకొన్నాయని కాగ్ వివరించింది. రాష్ట్ర వ్యాప్తంగా 193 మంది ట్రెజరీ అధికారులు తమతమ డిడిఓల పరిధిలో 218 కోట్ల వరకు పెన్షనర్ల నిధులను అదనంగా డ్రా చేశారని పేర్కొంది. ఇంత భారీ నిధులను అక్రమంగా డ్రా చేసిన వైనంపై విస్తృత దర్యాప్తు చేయడంతోపాటు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాగ్ సూచించింది. ఆర్థిక నిర్వహణనుండి దీని పాత్రను తగ్గించడం మేలన్న సూచననూ చేసింది.

బ్యాక్ ఎండ్ ద్వారా ఖాతాలా!

వ్యక్తిగత ఖాతాలను సృష్టించాలంటే ఆర్థికశాఖ అనుమతి తప్పనిసరి. అయితే ఆర్థికశాఖలోని నగదు, రుణ నిర్వహణ విభాగం ప్రమేయం లేకుండానే సిఎఫ్ఎంఎస్ తన పరిధిలోని బ్యాక్ ఎండ్ ద్వారా ఏకంగా 1,44,493 పిడి ఖాతాలను సృష్టించినట్లు గుర్తించినట్లు కాగ్ తెలిపింది. అలాగే సరైన నిర్వహణ, అవగాహన లేకపోవడం వల్ల 2019 నుంచి 2021 మధ్య కాలంలో 3.41 లక్షల కేసుల్లో పిడి ఖాతాల నుంచి 71,568 కోట్ల రూపాయల నిధులు మురిగిపోయాయని కాగ్ అభిశంసించింది.

తిరస్కరణలోనూ లోపాలే

ఇ-కుబేర్ ద్వారా చెల్లించాల్సిన బిల్లుల విధానంలో కొన్ని బిల్లులను రద్దు చేయడం, లేదా తిరస్కరించడంపై అధికారులు అనుసరిస్తున్న విధానాలు కూడా సక్రమంగా లేవని కాగ్ ఆక్షేపించింది. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ పేమెంట్ గేట్‌వే వద్ద బిల్లులను నిలిపివేసు_న్నారని, ఇది పారదర్శకత లేమిగానే భావించాల్సి ఉంటుందని కాగ్ పేర్కొంది. ఇలా నిలిపివేసే అధికారం అధికారులకు లేదని తేల్చిచెప్పింది.

మాస్టర్ జాబితా ఎక్కడ?

లబ్దిదారులకు సంబంధించిన మాస్టర్ జాబితా సిఎఫ్ఎంఎస్‌లో కనిపించడం లేదని కాగ్ పేర్కొంది. లబ్దిదారులకు డీ-డూప్లికేషన్ తప్పనిసరి అయినప్పటికీ అందరికీ ఇది వర్తింపచేయడం లేదని గుర్తించింది. లబ్దిదారులు ఒకటి కంటే ఎక్కువ విభాగాల్లో ఉండడం వల్ల మోసపూరిత లావాదేవీలకు కారణమవుతుందని కాగ్ పేర్కొంది. ఇలా అనేక అంశాల్లో లోపభూయిష్ట విధానాలు అనుసరించడం, నియంత్రణలు లేకపోవడం, సమయ పాలన, సమాచార లభ్యత లేకపోవడం, ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, సమన్వయం లేకపోవడం వంటి కారణాల్లో సిఎఫ్ఎంఎస్ బలహీనంగా మారిపోయిందని కాగ్ ఆక్షేపించింది.

ఖజానాకు జమకాని ఆదాయం

ప్రభుత్వానికి వచ్చే ప్రతి ఆదాయం ఖజానాకు చేరాలి. అయితే పెద్ద సంఖ్యలో లావాదేవీలు ఖాతాలతో సమన్వయం కాకపోవడం వల్ల ఆ ఆదాయం ప్రభుత్వ ఖాతాలో కనిపించడం లేదని కాగ్ పేర్కొంది. అంటే ప్రభుత్వ ఆదాయం ఖజానాకు జమ కాలేదన్నది సుస్పష్టంగా తెలుస్తోందని అభిప్రాయపడింది. అలాగే అక్కౌంటింగ్‌కు సంబంధించి కొన్ని ప్రాథమిక సూత్రాలను కూడా అమలు చేయలేదని గుర్తించారు. దీనివల్ల ఖాతాల్లో తప్పుడు గణాంకాలు నమోదయ్యే అవకాశాల ఉంటాయని కాగ్ పేర్కొంది.

అసమతుల్యంగా ఆర్థికం

- భారీగా పెరిగిన రెవెన్యూ, ద్రవ్య లోటు
- కాగ్ విశ్లేషణ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

"రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అసమతుల్యత చోటుచేసుకుంటోంది. రాబడికి మించి వ్యయం చేస్తున్నారు. రెవెన్యూ, ద్రవ్య లోటు భారంగా మారుతున్నాయి. భారీగా అప్పులు చేస్తున్నా... అవి సంపద సృష్టికి ఉపయోగబడడం లేదు." అంటూ కాగ్ ఆక్షేపించింది. 2023 మార్చి నాటికి పూర్తయిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితిపై కాగ్ తయారుచేసిన వివరణాత్మక నివేదికను రాష్ట్ర శాసనసభలో శుక్రవారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అనేక అంశాలను కాగ్ ప్రస్తావించింది.గత ఐదేళ్ల కాలంలో స్థూల జాతీయోత్పత్తి భారీగా పెరిగిందని, 2018-19లో 8,73,721 కోట్లుగా ఉన్న జిఎస్‌డిపి 2022-23 నాటికి 13,17,728 కోట్లకు పెరిగినట్లు కాగ్ పేర్కొంది. అయితే ఆదాయానికి మించి వ్యయం చోటు చేసుకోవడంతో లోటు కూడా గణనీయంగా నమోదైనట్లు కాగ్ తెలిపింది, 2021-22లో అన్ని రకాల వ్యయం కలిపి 1,77,674 కోట్లుగా రికార్డుకాగా, 2022-23లో 2,10,272 కోట్లకు చేరుకుందని కాగ్ వివరించింది. అంటే 18.35 శాతం వ్యయం పెరిగినట్లు తేలింది. ఇందులో ఒక్క రెవెన్యూ వ్యయమే ఏకంగా 26.45 శాతం పెరగడాన్ని కాగ్ ప్రత్యేకంగా ప్రస్తావించింది. దీనివల్ల లోటుపైనా ప్రభావం చూపించినట్లు వివరించింది. తొలి సంవత్సరంలో 8,611 కోట్లుగా ఉన్న రెవెన్యూ లోటు 2022-23 నాటికి 43,487 కోట్లకు చేరినట్లు కాగ్ వెల్లడించింది. అంటే ఒక్కసారి 405 శాతం లోటు పెరిగిందని కాగ్ గుర్తు చేసింది.

పెరిగిన తప్పనిసరి వ్యయం

ఎన్ని సమస్యలు ఉన్నా తప్పనిసరిగా చేయాల్సిన కొన్ని ఖర్చులు కూడా గణనీయంగా పెరగడం కూడా లోటుపై ప్రభావం చూపించినట్లు కాగ్ పేర్కొంది. ముందు ఏడాదితో పోల్చి చూస్తే ఈ వ్యయం 15,451 కోట్లు పెరిగిందని, పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ఇచ్చే నిధులు కూడా 14 వేల కోట్లకుపైగా పెరగడం, సబ్సిడీలపై ఇచ్చే నిధులు 8,315 కోట్ల వరకు పెరగడంతో లోటు 405 శాతానికి చేరుకుందని కాగ్ పేర్కొంది. ఇదే సమయంలో ద్రవ్యలోటు కూడా 25 వేల కోట్ల నుంచి 52,508 కోట్లకు చేరుకుందని వివరించింది.

అక్కరకురాని రుణాల సొమ్ము

భారీగా రుణాలను సేకరిస్తున్నప్పటికీ ఆ నిధుల ద్వారా పెట్టుబడి వ్యయం మాత్రం సక్రమంగా సాగడం లేదని కాగ్ గుర్తించింది. 2022-23లో పెట్టుబడి వ్యయంగా 7,244 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఇది మొత్తం వ్యయంలో కేవలం 3.45 శాతమేనని కాగ్ పేర్కొంది. అలాగే ఆ ఏడాది తీసుకున్న మొత్తం రుణాల్లో మూలధన వ్యయం కేవలం 4.43 శాతమేనని కాగ్ గుర్తు చేసింది.

పేదలకు పట్టాలిచ్చాకే.. చట్టం అమలు

- ల్యాండ్ గ్రాబింగ్ చట్టంపై పిడిఎఫ్ సభ్యులు లక్ష్మణరావు సూచన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నూతన ల్యాండ్ గ్రాబింగ్ చట్టం అమలులోకి తీసుకొచ్చే ముందే అభ్యంతరం లేని భూముల్లో పేదలు నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. శాసనమండలిలో శుక్రవారం ల్యాండ్ గ్రాబింగ్ చట్టంపై ఆయన మాట్లాడుతూ... పేదలకు ముందే పట్టాలు మంజూరు చేయనిపక్షంలో, ఈ చట్టం వచ్చిన అనంతరం అవి కూడా అభ్యంతరకరంగా ఉన్నాయని తొలగించే అవకాశం ఉందన్నారు. పార్లమెంట్‌లో అయితే ఇటువంటి బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపమని కోరే అవకాశం ఉంటుందని, ఇక్కడ ఆ అవకాశం లేదు కాబట్టే విస్తృతమైన చర్చ జరగాలని కోరుతున్నట్లు చెప్పారు. పెద్దవాళ్లు భూములు ఆక్రమించుకుంటే ఏమీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. ప్రజా సంఘాలు, వామపక్ష భావాలున్న నాయకులు ఎక్కడైనా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేయించినప్పుడు వారిని అరెస్టు చేస్తారని, కేసులు పెడతారని తెలిపారు. పేదవాళ్లను దృష్టిలో పెట్టుకుని ఈ చట్టాలను అమలు చేయాలని కోరారు. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం ప్రస్తుతం కొనసాగుతుందని, పెట్టుబడుల పేరుతో వేలాది ఎకరాలు చట్ట విరుద్ధంగా ఆక్రమించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అసైన్డ్ భూములు వేలాది ఎకరాలు ఆక్రమించుకోవడం తాను చూశానని చెప్పారు. ఎవరైతే పెద్దలుంటారో వారు ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం చెప్పిన చట్టాలను వాడి కేసులు పెట్టాలని కోరారు.

పేదలు, బడుగు, బలహీనవర్గాల భూములకే ప్రస్తుతం ఇబ్బంది వచ్చిందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సభ్యులు ప్రస్తావించిన అంశాలకు ఆయన సమాధానమిస్తూ... పేదవారికి హాని చేయాలనే ఆలోచన లేని ప్రభుత్వం ఇదని తెలిపారు. అభ్యంతరం లేని భూములకు జిల్లా కలెక్టర్లతో మాట్లాడి పట్టాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకముందు చట్టం ఆవశ్యకతను వివరిస్తూ ప్రజా ఫిర్యాదుల వ్యవస్థకు 164 రోజుల వ్యవధిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 79,987 ఫిర్యాదులు అందాయన్నారు. రోజుకు సుమారుగా 500 ఫిర్యాదులు వస్తుంటే వీటిలో ల్యాండ్ గ్రాబింగ్ అంశానికి సంబంధించినవి 55 వరకూ ఉంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి 17 అంశాలతో ఈ చట్టాన్ని తెచ్చిందని పేర్కొన్నారు. ఈ చట్టంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారే తాము ఆ నేరం చేయలేదని నిరూపించుకోవాల్సి ఉంటుందన్నారు.

సెలక్షన్ కమిటీలో ప్రతిపక్ష సభ్యులకు అవకాశం ఇవ్వాలి

వ్యవస్థలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ జోడు గుర్రాల లాంటివని, రెండూ సక్రమంగా ఉంటేనే వ్యవస్థలకు మేలు జరుగుతుందని పిడిఎఫ్ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు అన్నారు. లోకాయుక్త సవరణ బిల్లుపై ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత లేనంత మాత్రన లోకాయుక్త సెలక్షన్ కమిటీలో ప్రతిపక్షం పాత్ర లేకుండా చేయడం సరైంది కాదని, ఆ స్థానంలో ప్రతిపక్ష సభ్యులకు ఎవరికైనా అవకాశం ఇవ్వాలని కోరారు. పడిఎఫ్ సూచనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పట్టణ ప్రజలకు భారంగా ఉన్న చెత్తపన్ను చట్టం రద్దును సమర్థిస్తున్నట్లు చెప్పారు.

ప్రతిపక్షం లేకపోయినా లోకాయుక్త స్ఫూర్తిని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని విద్యా, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. సభ్యులు లేవనెత్తిన అంశాలకు ఆయన సమాధానమిస్తూ... ఈ కమిటీకి చైర్మన్‌గా సిఎం, సభ్యులుగా స్పీకర్, హోంమంత్రి లేక మరో మంత్రి, ప్రతిపక్షనేత, కౌన్సిల్ చైర్మన్ ఉంటారన్నారు. సవరణ బిల్లులో ప్రతిపక్షనేత లేని సమయంలో అని మాత్రమే ఉందని, పిఎసి ఎన్నికలకు వైసిపి నామినేషన్ వేసిందని, ఎన్నికలకు మాత్రం గైర్హాజరైందని తెలిపారు. ఈ అంశాలన్నీ పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటామన్నారు.

మండలిలో చివరి రోజు మొత్తం ఎనిమిది బిల్లులకు ఆమోదం లభించింది. వీటిలో చెత్తపన్ను విధిస్తూ గత ప్రభుత్వం చేసిన చట్టం రద్దుకు మండలి ఆమోదం తెలిపింది. లోకాయుక్త సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీసెస్ సవరణ బిల్లు, సహజ వాయువు వినియోగంపై జిఎస్‌టి సవరణ బిల్లు, ఎపి హిందూ ధార్మిక, మత సంస్థలు దేవాదాయ చట్ట సవరణ బిల్లు, ఎపి మౌలిక సదుపాయాలు న్యాయపరమైన పారదర్శకత జ్యుడీషియల్ ప్రివ్యూ రద్దు బిల్లు, ఎపి ల్యాండ్ గ్రాబింగ్ చట్టం-2024 బిల్లు, పిడియాక్ట్ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది.

పాఠశాలల పనివేళలపై పిడిఎఫ్ వాయిదా తీర్మానం

- సోషల్ మీడియా కార్యకర్తలపై వైసిపి
- తిరస్కరించిన ఛైర్మన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల పనివేళలో మార్పుపై చర్చించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో వాయిదా తీర్మానం అందించారు. ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, స్వతంత్ర సభ్యులు పి రఘువర్మ కలిసి ఈ అంశంపై చర్చించాలని శుక్రవారం పట్టుబట్టారు. సోషల్ మీడియా కార్యకర్తలపై కేసుల గురించి చర్చించాలని వైసిపి సభ్యులు రామసుబ్బారెడ్డి, తూమాటి మాధవరావు, మొండితోక అరుణ్‌కుమార్ వాయిదా తీర్మానం అందించారు.

ఈ రెండు అంశాలపై చర్చించాలని పిడిఎఫ్, వైసిపి సభ్యులు పట్టుబట్టారు. వైసిపి సభ్యులు ఛైర్మన్ పొడియం ముందు నినాదాలు చేశారు. వాయిదా తీర్మానాలను తిరస్కరిస్తున్నట్లు ఛైర్మన్ కె మోషేను రాజు తెలిపారు.

మండలి నుంచి వైసిపి వాకౌట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనమండలి నుంచి వైసిపి సభ్యులు శుక్రవారం వాకౌట్ చేసి తమ నిరసన తెలిపారు. ప్రభుత్వ బిల్లులను సభలో ప్రవేశపెట్టేందుకు ఛైర్మన్ కె మోషేను రాజు అనుమతి ఇచ్చేందుకు ముందు ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో ఛైర్మన్ బొత్సకు అవకాశం ఇచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సభా సంప్రదాయం ప్రకారం ప్రతిపక్షానికి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) ఛైర్మన్ పదవి ఇస్తారనే అంశాన్ని ప్రస్తావిస్తుండగా, అధికారపక్షం సభ్యులు, మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వేరే హౌస్‌కు సంబంధించిన విషయం ఈ సభలో చర్చించడం సభా సంప్రదాయం కాదని మంత్రి నారా లోకేష్ ప్రస్తావించారు. ఈ అంశంపై ఇరుపక్షాల సభ్యులు అరుపులతో గందరగోళం నెలకొంది. దీంతో వైసిపి సభ్యులు తాము వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు.

26న కార్మికులు, రైతుల నిరసన

- ఎపి ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాల స్టీరింగ్ కమిటీ

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

2021 డిసెంబర్ 9న రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను నెరవేర్చని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసనకు ఎపి ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాల స్టీరింగ్ కమిటీ పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా ఈ నెల 26న రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని కార్మికులు, రైతులను కోరింది. ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన జరిగిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆ కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించింది. ఈ స్టీరింగ్ కమిటీ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, ఎపి రైతు సంఘం కార్యదర్శి కెవివి ప్రసాద్, రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రవీంద్రనాథ్, ఓబులేశు, కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు హరినాథ్, కిసాన్ కాంగ్రెస్ నాయకులు గోగినేని గుణశేఖర్, ఇఫ్టూ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

సాగర్ అదానీయే కీలకం!

- రూ. వేల కోట్ల ముడుపుల వివరాలు అతని మొబైల్‌లోనే
- రాయిటర్స్ వార్తా సంస్థ వెల్లడి



న్యూఢిల్లీ : భారత అపర సంపన్నుడు అదానీ, ఆయన మేనల్లుడు సాగర్‌తో పాటు మరో ఆరుగురిపై మోసం, లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైంది. ఈ వ్యవహారంలో సాగర్ అంబానీ కీలకంగా వ్యవహరించాడని తెలుస్తున్నది. లంచాలకు సంబంధించి ఎవరికి ఎంత ఇవ్వాలన్న సమాచారాన్ని ఆయన తన ఫోన్లో డాక్యుమెంట్ చేసి పెట్టుకున్నాడని సమాచారం. ఈ విషయాన్ని రాయిటర్స్ కోర్టు ఫైలింగ్స్ ఆధారంగా పేర్కొన్నది. తరచూ వాట్సప్ సందేశాల్లో ఇది ఉన్నదని వివరించింది. యుఎస్ ప్రాసిక్యూటర్లు దీనిని 'బ్రైబ్ నోట్స్'గా ఆరోపించారు.

ఎవరీ సాగర్ అదానీ?

భారత సంపన్న కుటుంబంలో పుట్టిన సాగర్ అదానీ (30).. గౌతమ్ అదానీకి మేనల్లుడు. అదానీ గ్రూపులో ఆయన కీలకంగా ఉన్నాడు. 2015లో అదానీ గ్రూపులో చేరాడు. ఆ తర్వాత అనతి కాలంలోనే సంస్థలో అనేక ర్యాంకులను అధిరోహించాడు. అదానీ గ్రీన్ ఎనర్జీ విషయంలో వ్యూహాలు, ఆర్థిక వ్యవహారాల్లో కీలకంగా ఉన్నా... ఆయన పేరు బయటకు అంతగా వినబడేది కాదు. ప్రస్తుత వ్యవహారంలో సాగర్ అదానీ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. గౌతమ్ అదానీతో అత్యంత దగ్గరగా పని చేశాడనీ, పవర్ కంపెనీలతో సమావేశాలకు హాజరయ్యేవాడనీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో ముడుపుల గురించి చర్చించేవాడని కోర్ట్ ఫైలింగ్స్ ప్రకారం రాయిటర్స్ పేర్కొన్నది.

అమెరికాలో మదుపర్లను మోసం చేయటం, భారత్‌లో అధికారులకు ముడుపులు ఇవ్వజూపటం వంటి ఆరోపణల విషయంలో గౌతమ్ అదానీ, సాగర్ అదానీలపై యుఎస్ అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసిన విషయం విదితమే. గురువారం ఆరోపణలు వచ్చిన తర్వాత వాటిని కొట్టిపారేసిన అదానీ గ్రూపు.. న్యాయపరంగా ముందుకు వెళ్తామని చెప్పింది. అరెస్ట్ వారెంట్ జారీ కావటంతో అదానీ వ్యవహారం ఆసక్తికరంగా మారిందని విశ్లేషకులు చెప్తున్నారు.

అదానీ వ్యవహారం తెర పైకి రావడంతో... ప్రతిపక్ష కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు.. పార్లమెంటు సమావేశాల్లో మోడీ సర్కారును గట్టిగానే నిలదీసే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కొన్ని కీలక బిల్లులను ఆమోదించుకునే విషయంలో వ్యూహాలతో వున్న కేంద్రం.. అదానీ వ్యవహారంతో సభలో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని అంచనా వేస్తున్నారు.

వాతావరణ నిధికి ఏటా రూ.25 వేల కోట్లు

- 2035కల్లా 1.3లక్షల కోట్ల డాలర్ల నిధుల సమీకరణ
- కొత్త ముసాయిదాను విడుదల చేసిన కాప్ 29 అధ్యక్షవర్గం



బాకూ : సంపన్న దేశాలు అందించాల్సిన వాతావరణ నిధి ప్యాకేజీ 2035 నాటికి ఏడాదికి 250 బిలియన్ల డాలర్లు చొప్పున వుండాలని కొత్త ముసాయిదా పేర్కొంటోంది. కాప్ 20 అధ్యక్ష వర్గం శుక్రవారం నాడు ఈ ముసాయిదాను విడుదల చేసింది. ప్రభుత్వ, ప్రైవేట వనరుల నుండి సేకరించే నిధులతో సహా 2035 కల్లా ఏటా 1.3లక్షల కోట్ల డాలర్ల మేరకు నిధులను సమీకరించడానికి విస్తృత లక్ష్యాన్ని కూడా ఈ ముసాయిదా నిర్దేశించింది. కొత్త ముసాయిదా ఒప్పందం చాలా వ్యయభరితంగా వుందని యురోపియన్ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు. నిధులు అందించే దేశాల సంఖ్యను పెంచడానికి తగిన రీతిలో కృషి చేయలేదని పేర్కొన్నారు. "ఈ సంఖ్యతో ఎవరూ సంతృప్తిగా లేరు. ఎందుకంటే ఇది చాలా అధికంగా వుంది. పైగా నిధులు అందించే దేశాల సంఖ్య పెంచేందుకు చర్యలు కూడా లేవు." అని ఆ ప్రతినిధి వ్యాఖ్యానించారు. గ్లోబల్ వార్మింగ్ వల్ల తలెత్తుతున్న దుష్ప్రభావాలను ఎదుర్కొనడానికి, కాలుష్య ఉద్గారాలను తగ్గించడానికి నిరుపేద దేశాలకు సహాయపడేలా నిధుల సమీకరణ ప్రణాళికపై అంగీకారం కుదుర్చుకోవాలన్నది కాప్ 20 సదస్సు ప్రధాన లక్ష్యంగా వుంది. ఇందుకోసం ప్రపంచ నేతలు కాస్పియన్ సముద్ర నగరమైన బాకూలో సమావేశమై తీవ్ర స్థాయిలో చర్చలు జరిపారు. శుక్రవారంతో ఈ సదస్సు ముగియాల్సి వుంది. తుది ఒప్పందంపై తర్జన భర్జనలు కొనసాగేట్లయితే మరికొంత సమయం పొడిగించబడవచ్చునని భావిస్తున్నారు.

అమెరికా జోక్యంతో యుద్ధ స్వభావమే మారిపోతుంది పుతిన్ హెచ్చరిక

పశ్చిమ దేశాలు అందచేస్తున్న దీర్ఘశ్రేణి క్షిపణులను ఉక్రెయిన్ ఉపయోగించడం వల్ల ఈయుద్ధం స్వభావమే మారిపోయిందని రష్యా అధినేత పుతిన్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం ఆయన క్రెమ్లిన్ నుండి జాతినుద్దేశించి టెలివిజన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు ముఖ్యాంశాలను ప్రస్తావించారు. ఉక్రెయిన్ భూభాగంపై కొత్త హైపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థ 'ఒరెష్నిక్' ను గురిపెట్టామని ఆయన వెల్లడించారు. ఉద్రిక్తతలను అమెరికా రెచ్చగొడుతోందని విమర్శించారు. శాంతి చర్చలకు తాము సుముఖంగానే వున్నామని పునరుద్ఘాటించారు. ఒరెష్నిక్‌ను అడ్డుకునే సామర్థ్యం ఇంతవరకు ఏ దేశానికీ లేదని పుతిన్ నొక్కి చెప్పారు. ఇటువంటి ఆయుధాలను ప్రతిఘటించే సాధనాల్లేవని చెప్పారు. ఈ క్షిపణితో ఉక్రెయిన్‌లోని అతిపెద్ద పారిశ్రామిక సముదాయాల్లో ఒకదానిపై దాడి చేశామని చెప్పారు. అమెరికా, నాటో దేశాలు ఉద్దేశ్యపూర్వకంగానే ఈ ఉద్రిక్తతలను పెచ్చరిల్లేలా చేస్తున్నాయని పుతిన్ విమర్శించారు. అంతర్జాతీయ ఆయుధ నియంత్రణా ఒప్పందాలను ధ్వంసం చేస్తూ, అంతర్జాతీయ భద్రతను తుడిచిపెడుతున్నారని అమెరికాపై విమర్శలు గుప్పించారు. అయినప్పటికీ రష్యా శాంతి చర్చలకు సిద్ధంగానే వుందని పుతిన్ స్పష్టం చేశారు. శాంతియుత మార్గాల ద్వారా అన్ని వివాదాలను పరిష్కరించుకోవాలని భావిస్తున్నామని చెప్పారు. రష్యా హెచ్చరికలను పశ్చిమ దేశాలు ముఖ్యంగా అమెరికా సీరియస్‌గా తీసుకోవాలని పుతిన్ పేర్కొన్నారు. రష్యాపై దాడి చేస్తే కచ్చితంగా సమాధానం చెప్పితీరుతామని స్పష్టం చేశారు.

పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాల దగ్ధం పెరగడంపై నివేదిక : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారం పలు అంశాలపై ఆదేశాలిచ్చింది. పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాల దగ్ధం పెరగడంపై నివేదిక ఇవ్వాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సిఎక్యూఎం)ను శుక్రవారం ఆదేశించింది. ఈ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దగ్ధం పెరిగిందని సిఎక్యూఎం వద్ద స్పష్టమైన సమాచారం ఉందని, ఉపగ్రహాల నిఘా లేని సమయంలో వ్యర్థాలను దగ్ధం చేస్తున్నారని ఒక పత్రికా కథనం పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిఎక్యూఎం గత రెండేళ్ల నుంచి వ్యర్థాల దగ్ధం గణనీయంగా తగ్గినట్లు సుప్రీంకోర్టుకు ఇప్పటికే తెలియజేసింది. ఢిల్లీలోకి ట్రక్కుల ప్రవేశంపై నిషేధం అమలుతీరుపైనా సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నిషేధం సక్రమంగా అమలు కావడం లేదని పేర్కొంది. నగర ప్రవేశ కేంద్రాల వద్ద ఈ నిషేధం అమలును పరిశీలించడానికి 13 మంది న్యాయవాదులను కోర్టు కమిషనర్లుగా నియమించింది.

టెలికాం సైబర్ సెక్యూరిటీ రూల్స్ నోటిఫై

న్యూఢిల్లీ : టెలికాం సైబర్ సెక్యూరిటీ రూల్స్‌ను కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. భారతీయ కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్స్ సంస్థలు, సేవలకు రక్షణగానూ, భద్రతాపరమైన సంఘటనలను నివేదించడానికి, బహిర్గతం చేయడానికి సంస్థలకు ఖచ్చితమైన సమయ వ్యవధితోపాటు మరిన్ని అంశాలతో ఈ రూల్స్‌ను తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ రూల్స్ భద్రతా చర్యలతోపాటు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలు, చర్యలు, శిక్షణ, నెట్‌వర్క్ టెస్టింగ్, రిస్క్ అసెస్‌మెంట్ వంటి అంశాలతో పొందుపర్చి ఉన్నాయని కేంద్రం తెలిపింది. టెలికాం సంస్థలు కూడా ఈ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ఈ నిబంధనల ప్రకారం టెలికాం సంస్థల నుంచి ట్రాఫిక్ డేటా, ఇతర డేటా (మెసేజ్‌ల సారాంశం కాకుండా)లను కోరే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదా దాని అధికారిక సంస్థలకు ఉంటుంది. ఇచ్చిన సమాచారాన్ని టెలికాం సంస్థలు గోప్యంగా ఉంచుతాయి. ఈ నిబంధనల ప్రకారం టెలికాం సంస్థలు ఒక చీఫ్ టెలికమ్యూనికేషన్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను నియమించాల్సి ఉంటుంది.

భద్రతాపరమైన సంఘటనలపై ఆరు గంటల్లోపు కేంద్రానికి ప్రాథమిక సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ తరువాత 24 గంటల్లో ఈ సంఘటనతో ప్రభావితమైన వినియోగదారుల సంఖ్య, భౌగోళిక ప్రాంతం, ఈ సంఘటనను ఎదుర్కోవడానికి తీసుకున్న చర్యలు వంటి అంశాలతో నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. టెలికాం సంస్థలు ఏదైనా విదేశాల్లో తయారైన యంత్రాలు, సామాగ్రిని వినియోగిస్తున్నట్లయితే దానికి అంతర్జాతీయ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ (ఐఎంఇఐ) సంఖ్యను తీసుకోవాల్సి ఉంటుంది.

సంపాదకీయం

మహా మాయగాడు


అదానీ గ్రూపు సంస్థలు ఉత్పత్తి చేసే సౌర విద్యుత్తును వివిధ విద్యుత్ పంపిణీ సంస్థలు కొనుగోలు చేయడానికి ఆ యా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు అదానీ గ్రూపు భారీగా ముడుపులు చెల్లించిందని అమెరికా కోర్టులో ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపడం పెను సంచలనం కలిగించింది. ముడుపుల మొత్తం రూ. 2,029 కోట్లు కాగా అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దకు రూ.1750 కోట్లు ముట్టజెప్పారని పేర్కొన్నారు. గౌతం అదానీ ఒక అంతర్జాతీయ మోసగాడని మరోసారి రుజువైంది. అయితే భారీ లంచం తిన్న ఆంధ్రప్రదేశ్‌లో 2019-24 మధ్య ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి సంగతి ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలి. 25 సంవత్సరాల పాటు రాష్ట్ర ఖజానాకు నష్టపర్చి అదానీకి అప్పనంగా కట్టబెట్టిన వైనాన్ని బట్టబయలు చేయాలి.

అదానీ గ్రూపు ఉత్పత్తి చేసిన సౌర విద్యుత్ కొనుగోలు చేయడానికి రాష్ట్ర డిస్కంలు నష్టదాయకమైన ఒప్పందం చేసుకోవడాన్ని సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు వ్యతిరేకించాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఎదుట పబ్లిక్ హియరింగ్‌లలో ఆ యా సందర్భాల్లో లేవనెత్తారు. అయితే, ఈఆర్సి యథావిధిగా బుల్డోజ్ చేసింది. ఈ అంశంపై ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న నేటి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి ఎదుట వివాదం లేవనెత్తారు కూడా! నాటి రాష్ట్ర ప్రభుత్వం బుకాయింపులకు దిగిందే తప్ప ప్రజలకు వాస్తవాలను వివరించలేదు. అమెరికాలో కేసు వచ్చాక ఇంత రచ్చ అయినా కూడా వైసిపి అదే వైఖరి కొనసాగించడం అభ్యంతరకరం. అలాగే ప్రతిపక్షంలో ఉండగా వ్యతిరేకించిన తెలుగు దేశం పార్టీ ఇప్పుడు మౌనవ్రతం పాటించడం దారుణం. ఈ రెండు పార్టీలు ఇక్కడ పరస్పరం దూషించుకున్నా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపినీ పల్లెత్తి మాట్లాడకపోవడం ఈ అంశంలోనూ కొనసాగిస్తున్నారని స్పష్టమవుతోంది.

శ్రీలంకలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, ఎయిర్‌పోర్ట్ నిర్మాణం, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల విషయంలో భారత ప్రధానమంత్రి కార్యాలయం జోక్యంతో అదానీ గ్రూపు కాంట్రాక్టులు దక్కించుకున్నదని 2022వ సంవత్సరంలో వార్తలు వచ్చాయి. అంతేగాక ఆస్ట్రేలియా నుంచి గ్రీస్ వరకు బొగ్గు, ఇతర ఖనిజ నిక్షేపాలపై అదానీ గ్రూపు ఆధిపత్యం ఉంది. మరిన్ని దేశాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను అదానీ గ్రూపు నిర్వహిస్తోంది. ప్రపంచ దేశాలన్నిటికీ విష కోరలను సాచిందన్న మాట. ఇది ఒక్క అదానీ గ్రూపునకు మాత్రమే సంబంధించినదికాక భారత వ్యాపారవేత్తలందరికి పెద్ద మరకగా మిగిలిపోతుంది.

అమెరికా కోర్టులు అలానే దర్యాప్తు సంస్థలు లంచావతారాన్ని ప్రపంచానికి వెల్లడించినప్పటికి అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం బాధ్యతారహితం. ఇప్పటికే కెన్యా ప్రభుత్వం అదానీ గ్రూపుతో చేసుకున్న ఎయిర్‌పోర్ట్ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేశారు. శ్రీలంక ప్రభుత్వం పునరాలోచన చేస్తున్నట్టు ప్రకటించింది. బంగ్లాదేశ్ సర్కారు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రద్దు చేసింది. అదే విధంగా మన రాష్ట్రంలో అదానీ గ్రూపుతో చేసుకున్న విద్యుత్, పోర్టులు, డేటా సెంటర్ తదితర ఒప్పందాలన్నిటినీ ప్రభుత్వం రద్దు చేయడం అవశ్యం. అంతర్జతీయ మోసగాడైన గౌతం అదానీ, ఇతర నిందితులను అరెస్టు చేయాలి. విపక్ష నేతలపైన, ప్రభుత్వానికి లొంగని వారిపైన సి.బి.ఐ, ఇ.డి వంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పే మోడీ-అమిత్ షా ద్వయం మహా మోసగాడు, తమ అనుంగు మిత్రుడు అయిన గౌతం అదానీని కటకటాల వెనక్కు పంపుతారనుకోలేం. ఈ దిశగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. కానీ వారంతట వారు చేస్తారని ఆశించలేం కనుక ప్రజా ఉద్యమాలతో ఒత్తిడి పెంచాలి. కార్పొరేట్లకు, ప్రభుత్వాధినేతలకు మధ్యగల 'బలమైన బంధాన్ని' బద్దలుకొట్టాలి.

మహనీయుల మాట



సామాజిక స్వాతంత్ర్యం
సాధించనంత కాలం
చట్టం కల్పించే ఎలాంటి
స్వేచ్ఛ అయినా
నీకు అందుబాటులోకి రాదు.

- డా॥ బి.ఆర్. అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత.

వ్యాఖ్య

శ్రీలంక ఎన్‌పిపి అపూర్వ విజయం



> 22 ఎలక్టోరల్ జిల్లాలలోనూ ఎన్.పి.పి 21 తెచ్చుకోగలిగింది. తమిళ జిల్లాలైన జాఫ్నా, వాన్ని లలో ఇలంకై తమిళ్ అరసు కచ్చి (ఐ.టి.ఎ.కె)ను ఓడించి ఎన్.పి.పి గెలుపొందడం అన్నిటికన్నా ప్రముఖంగా చెప్పుకోవలసిన ఫలితం. ముస్లిం జనాభా గణనీయంగా వున్న అంపారా, ట్రింకోమలై లలో కూడా ఎన్.పి.పి నే ఆధిక్యత సాధించింది. దక్షిణ జిల్లాలను తుడిచిపెట్టడమే గాక తమిళజాతి తోట కార్మికులు గణనీయంగా వుండే మధ్య ప్రాంతాలలో కూడా అదే మంచి ఫలితాలు తెచ్చుకుంది. ఆ విధంగా జాతి, మత తేడాలకు అతీతంగా సమాజంలోని అన్ని తరగతుల నుంచి ఎన్.పి.పి మద్దతు పొందగలిగింది. అధిక ధరలు, జీవన వ్యయం పెరుగుదలతో అల్లాడుతున్న ప్రజలకు ఆర్థికంగా ఉపశమనం కలిగించడం, అవినీతిని, దండగమారి ఖర్చులను నివారించడం, గల్లంతైన ప్రజా ధనాన్ని తిరిగి రాబట్టడం, పౌర స్వేచ్ఛలు ప్రజాస్వామిక హక్కులు పునరుద్ధరించడం ప్రధాన ఎజెండాగా వుంటుంది.

శ్రీలంక పార్లమెంటు ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్.పి.పి) చారిత్రాత్మక విజయం సాధించింది. మొదటిసారిగా ఒక రాజకీయ పార్టీ దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో మూడింట రెండు వంతుల మెజార్టీ సాధించింది. 61.6 శాతం ఓట్లు తెచ్చుకున్న ఎన్.పి.పి సభలోని 225 స్థానాల్లోనూ 159 పొందగలిగింది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్.పి.పి కేవలం మూడు సీట్లు మాత్రమే తెచ్చుకున్నదనే వాస్తవాన్ని గుర్తుచేసుకుంటే ఇదెంత అసాధారణ విజయమో అర్థమవుతుంది. లోగడ ఎన్.పి.పి అభ్యర్థి అనూర కుమార దిసనాయకే 42 శాతం ఓట్లు తెచ్చుకుని రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తర్వాత శ్రీలంక అధ్యక్షుడుగా ఎన్నికైనారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన దిసనాయకే పార్లమెంటును రద్దు చేయడంతో నవంబరు 14న ఎన్నికలు జరిగాయి.

అన్ని తరగతుల మద్దతు

2019లో ఏర్పడిన ఎన్.పి.పిలో మార్క్సిస్టు పార్టీ అయిన జనతా విముక్తి పెరుమన (జెవిపి) మరో ఇరవై ఇతర రాజకీయ పార్టీలూ, ట్రేడ్ యూనియన్లు, సామాజిక బృందాలు వున్నాయి. జె.వి.పి నాయకుడైన దిసనాయకే ఎన్.పి.పి నేతగా వున్నారు. దిసనాయకే, ఎన్.పి.పి ఎన్నికల్లో విజయం సాధించడం శ్రీలంక రాజకీయాల్లో సంచలనాత్మకమైన మార్పుకు సంకేతంగా వున్నాయి. సమాజంలో కులీన వర్గాలనూ కుటుంబాల ప్రయోజనాలను కాపాడే రాజపక్షే ఎస్.ఎల్.పి.పి, ముక్కలైన ఎస్.ఎల్.ఎఫ్.పి, రణిల్ విక్రమ సింఘే పూర్వ యునైటెడ్ నేషనల్ పార్టీ (యు.ఎన్.పి) అన్నీ ఎన్నికల్లో దెబ్బతిన్నాయి. సజిత్ ప్రేమదాస నాయకత్వంలోని ఎస్.జె.బి మాత్రమే 40 స్థానాలు తెచ్చుకుని పార్లమెంటులో నిలవగలిగింది. 22 ఎలక్టోరల్ జిల్లాలలోనూ ఎన్.పి.పి 21 తెచ్చుకోగలిగింది. తమిళ జిల్లాలైన జాఫ్నా, వాన్ని లలో ఇలంకై తమిళ్ అరసు కచ్చి (ఐ.టి.ఎ.కె)ను ఓడించి ఎన్.పి.పి గెలుపొందడం అన్నిటికన్నా ప్రముఖంగా చెప్పుకోవలసిన ఫలితం. ముస్లిం జనాభా గణనీయంగా వున్న అంపారా, ట్రింకోమలై లలో కూడా ఎన్.పి.పి నే ఆధిక్యత సాధించింది. దక్షిణ జిల్లాలను తుడిచిపెట్టడమే గాక తమిళజాతి తోట కార్మికులు గణనీయంగా వుండే మధ్య ప్రాంతాలలో కూడా అదే మంచి ఫలితాలు తెచ్చుకుంది. ఆ విధంగా జాతి, మత తేడాలకు అతీతంగా సమాజంలోని అన్ని తరగతుల నుంచి ఎన్.పి.పి మద్దతు పొందగలిగింది.

ఎన్.పి.పి ఆవిర్భావ నేపథ్యం

శ్రీలంకను కుదిపేసిన 2022 ఆర్థిక సంక్షోభం అరగాలయ ప్రజా వెల్లువకు దారితీసింది. ఆ సమయంలోనే ఎన్.పి.పి, జె.వి.పి ప్రజా మద్దతు పైకి ఎగబాకింది. రాజపక్షే వంశం ఆధ్వర్యంలో దేశాన్ని దోచుకున్న అవినీతికర రాజకీయ వ్యవస్థకు వ్యతిరేకంగా వచ్చిన తిరుగుబాటే ఆ వెల్లువ. ఆ తిరుగుబాటు నుంచే ఎన్.పి.పి ఆవిర్భవించింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి వ్యతిరేకంగా ప్రజల ఆర్థిక హక్కులు, జీవనోపాధి కోసం జరిగిన పోరాటానికి అగ్రభాగాన నిలిచి నాయకత్వం వహించింది ఎన్.పి.పి నే. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన కళంకిత అవినీతి నేతలకు వ్యతిరేకంగా అనుర దిసనాయకే ప్రజల ఆకాంక్షలలో కీలకంగా దృష్టినాకర్షించగలిగారు. రాజ్యాంగ రాజకీయ సంస్కరణలు తీసుకురావడం, ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేయడం జరగాలంటే దిసనాయకే, ఎన్.పి.పి పార్లమెంటులో స్పష్టమైన ఆధిక్యత సంపాదించుకోవడం తప్పనిసరి. పార్లమెంటులో మెజార్టీ లేకపోతే అధ్యక్షుడు దిసనాయకే చేతులు కట్టేసిన పరిస్థితే వుండేది. ఇప్పుడు పార్లమెంటులో ఎన్.పి.పి కి సూపర్ మెజార్టీ వచ్చింది గనక నిజమైన పరిపాలనా ప్రక్రియ మొదలు పెట్టొచ్చు. హరిణి అమర సూర్య ప్రధాన మంత్రిగా 21 మందితో క్యాబినెట్ ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రత్యామ్నాయ మార్గం దిశగా...

తాను అమలు చేసే విధానాల సమగ్ర స్వరూపం ఏమిటో పార్లమెంటు ఎన్నికల ముందు దిసనాయకే ప్రకటించలేదు. ఇప్పుడు వాటిని రూపొందించవచ్చు. అధిక ధరలు జీవన వ్యయం పెరుగుదలతో అల్లాడుతున్న ప్రజలకు ఆర్థికంగా ఉపశమనం కలిగించడం, అవినీతిని, దండగమారి ఖర్చులను నివారించడం, గల్లంతైన ప్రజా ధనాన్ని తిరిగి రాబట్టడం, పౌర స్వేచ్ఛలు ప్రజాస్వామిక హక్కులు పునరుద్ధరించడం ప్రధాన ఎజెండాగా వుంటుంది. అధ్యక్ష తరహా విధానానికి స్వస్తి చెప్పేలా నూతన రాజ్యాంగం తీసుకు వస్తామని కూడా ఎన్.పి.పి వాగ్దానం చేసింది. తక్షణం చూస్తే ప్రభుత్వం ముందు మూడు సవాళ్లు వున్నాయి. ఐ.ఎం.ఎఫ్ నుంచి శ్రీలంక 2900 కోట్ల డాలర్ల అప్పు తీసుకుంది. ప్రజలపై కఠోర షరతులు విధించి ఇందులో రెండు విడతల చెల్లింపు పూర్తి చేసింది. వీటిలో కొన్ని షరతుల సడలింపు తీసుకొచ్చి ప్రజలకు ఉపశమనం కలిగిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. నయా ఉదారవాద విధానాల ఊబిలో చిక్కుకుపోయిన శ్రీలంక ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిదారులు నుంచీ పశ్చిమ దేశాల ప్రభుత్వాల నుంచి బెదిరింపులకు గురి చేయబడే బలహీన స్థితిలో వుంది. ఈ నేపథ్యంలో వాటి నుంచి బయటపడేలా ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు ఎన్.పి.పి ప్రభుత్వం స్పష్టతతో సారథ్యం వహించాల్సి వుంటుంది. ప్రజానుకూల అభివృద్ధి విధానాలను రూపొందించ వలసి వుంటుంది.

దక్షిణాసియా దేశాలకు ప్రేరణ

ఇటు తన పొరుగున వున్న పెద్ద దేశమైన ఇండియాతో సన్నిహిత సంబంధాలు పాటిస్తూ మరోవైపు సంక్లిష్టమైన అంతర్జాతీయ రాజకీయ పరిస్థితిలో నావను నడిపించాల్సిన ప్రాధాన్యత ఏమిటో ఎన్.పి.పి నాయకత్వానికి గమనంలో వుంది. తమిళులు, ముస్లిం మైనార్టీల నుంచి గణనీయమైన మద్దతు పొందిన ఎన్.పి.పి వారి హక్కుల రక్షణకు భరోసా కల్పించేందుకై సానుకూల ప్రాతిపదిక ఏర్పరచి, అధికార చట్రంలో సముచిత వాటా ఇవ్వాలి. రాజ్యాంగ మార్పులు రాజకీయ వ్యవస్థలో మార్పుల ద్వారా దీన్ని సాధించడమెలాగో చూసుకోవాలి.

భారత దేశంలో ఏర్పాటు చేయాలనుకుంటున్న వామపక్ష ప్రజాతంత్ర సంఘటనతో సమానమైనది ఎన్.పి.పి. అలాంటి ఒక వామపక్ష ప్రజాతంత్ర వేదిక శ్రీలంక అధ్యక్ష స్థానంలోకి రావడం దక్షిణాసియా రాజకీయ చరిత్రలో మైలురాయి. మత, జాతి పరమైన ఘర్షణలతో ద్రవ్య పెట్టుబడి దోపిడీకి కార్పొరేట్ లూటీతో ఛిద్రమైపోతున్న దక్షిణాసియా దేశాలకు...శ్రీలంకలో వామపక్షం సాధించిన బ్రహ్మాండమైన విజయం ప్రోత్సాహకరమైన హర్షణీయ పరిణామం.

(నవంబరు 20 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

మరో పోరాటానికి సమాయత్తం

సందర్భం

కేంద్రంలో బిజెపికి పూర్తి మెజారిటీ రానందున సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. గతంలో అనుసరించిన కార్పొరేట్ అనుకూల విధానాలనే అమలు చేసేందుకు పూనుకుంటున్నది. 2021 డిసెంబర్ తొమ్మిదిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసే సందర్భంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల విధానాలనే మరొక రూపంలో అమలుకు పూనుకుంటున్నది.

బడ్జెట్ సందర్భంగా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (డి.ఎ.ఎమ్) పథకాన్ని ప్రకటించింది. ఆ పథకం ప్రకారం 2026 నాటికి 11 కోట్ల మంది రైతులను కార్పొరేట్ కంపెనీలకు అనుసంధానం చేస్తానని ప్రకటించింది. అందుకుగాను ఇప్పటికే భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐ.సి.ఎ.ఆర్) ద్వారా కంపెనీలకు అగ్రిమెంట్లు రాయిస్తున్నది.

గత ఏడాది బడ్జెట్ సమావేశాలలోనే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ నిలిపివేసింది. ఈ ఏడాది ధాన్యం గోదాముల కొనుగోళ్ళు నిలిపివేసింది. గోడౌన్లు ఖాళీ లేవని చెప్తున్నది. వాస్తవానికి ఎఫ్.సి.ఐ, సెంట్రల్ వేర్ హౌసింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీల గోడౌన్లు కార్పొరేట్ కంపెనీలకు అద్దెకు ఇచ్చివేసింది. ఏటా పంటల ఉత్పత్తి ఖర్చులు 12 నుండి 15 శాతం పెరుగుతున్నాయని లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు 2 నుండి 7 శాతం మాత్రమే పెంచింది. ఈ స్థితిలో పంటల కొనుగోళ్ళ నుండి తప్పుకుని రైతాంగాన్ని మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదలివేస్తున్నది. ఎరువులపై నియంత్రణ తొలగించింది. ఎరువుల ధరలు రైతులకు అందుబాటులో లేకుండా పెరిగిపోతున్నాయి. వ్యవసాయ ఉపకరణాలపై జి.ఎస్.టి భారంగా మారింది.

గత ఏడాది సహకార పరపతి సంఘాలను కేంద్రం అధీనంలోకి తీసుకుంటూ చట్టం చేసింది. పరపతి సంఘాలలో పెట్టుబడిదారులు సభ్యులుగా చేరటానికి వారు ఎన్ని షేర్లకు డిపాజిట్ వేస్తే అన్ని షేర్లకు ఓటింగ్ ఇచ్చే విధంగా చట్టం చేసింది. ఈ ఏడాది పరపతి సహకార సంఘాలకు తోడుగా పాల సహకార సంఘాలను, మత్స్య సహకార సంఘాలను దీనిలో చేర్చింది. పేద రైతులు, వృత్తిదారులు సభ్యులుగా ఉన్న సహకార సంఘాలన్నీ పెట్టుబడిదారుల, వడ్డీ వ్యాపారుల హస్తగతం అవుతాయి. వారి స్వలాభాలకే ఉపయోగపడతాయి.



వై. కేశవరావు

ఇప్పటికే పీకల లోతు అప్పులలో కూరుకుపోయి పేద రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారు. రైతుల రుణాలు మాఫీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుందని చెప్తున్న ప్రభుత్వం, ఈ కాలంలో కార్పొరేట్లకు రూ.16.50 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసింది. గత నెలలోనే అదానీ కంపెనీకి రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసింది. అటవీ హక్కుల చట్టానికి సవరణ చేసింది. అటవీ భూములన్నీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్ప చూస్తున్నది. పేదల చేతులలో ఉన్న బంజరు భూములను సముద్ర తీరంలోని ఉప్పు కళ్ళాలను కంపెనీలకు అప్పజెప్ప చూస్తున్నది. 2013 భూసేకరణ చట్టం సక్రమంగా అమలుపరచడం లేదు.

పేదరికంలో 127 దేశాలలో మన దేశం 112వ స్థానంలో ఉందని సర్వేలన్నీ చెప్తున్నాయి. ఈ స్థితిలో ఆహార భద్రత చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు పరచవలసి ఉండగా బడ్జెట్లో రూ.60,470 కోట్లు కోత విధించింది. ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్నది. ఆరు కోట్ల మంది ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులు తొలగించింది. గ్రామీణ పేదలు ప్రయాణించే పాసింజర్ రైళ్లను రద్దు చేసింది. ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో జనరల్ బోగీలను తీసివేసింది. ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నది. జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటుపరం చేస్తున్నది.

నవంబర్ 26న దేశవ్యాప్త నిరసనలు

ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలు వేగవంతం చేస్తున్నది. పరిశ్రమలను గనులను, నౌకాశ్రయాలను, రవాణా రంగాలన్నింటిని కారు చౌకగా కార్పొరేట్లకు అప్పగిస్తున్నది. ప్రభుత్వ రంగాలన్నింటిలోనూ అదానీ, అంబానీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించింది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడానికి నిర్ణయించింది. కార్మిక వర్గం 3 సంవత్సరాల నుండి ప్రతిఘటించడంతో ఫ్యాక్టరీని ఇబ్బందులపాలు చేస్తున్నది. ప్రజలు బ్యాంకుల్లో దాచుకుంటున్న డిపాజిట్లు అన్నింటిని కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నది.

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు పరచడం లేదు. సుప్రీంకోర్టు చెప్పినా స్కీమ్ వర్కర్లను, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్యకర్తలను కార్మికులుగా గుర్తించడం లేదు. ఎంతకాలం పని చేసినా కార్మికులను పర్మినెంట్ చేయడం లేదు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ట్రైనీ గౌరవ వేతనం పేర్లతో కార్మికులను అత్యంత దోపిడీకి గురి చేస్తున్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను...పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం...రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్లు ప్రవేశపెట్టింది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం పోయింది. 12 గంటల పని విధానం అమలులోకి వచ్చింది. పని భారం పెరగడంతో పాటు ప్రైవేట్ పరిశ్రమలలో పని భద్రత లేకుండా పోయింది. ప్రైయివేట్ పరిశ్రమలలో ప్రమాదాలు, కార్మికుల మరణాలు నిత్యకృత్యం అవుతున్నాయి.

ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం కేంద్ర విధానాలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నది. విద్యుత్ స్మార్ట్ మీటర్లు వ్యవసాయ మోటార్లతో పాటు, గృహ వినియోగదారులకు, చిన్న వ్యాపారులకు ఏర్పాటు చేస్తున్నది. ట్రూఅప్ చార్జీల ప్రీపెయిడ్ చార్జీల పేరుతో రూ.17 వేల కోట్లు భారాలు వేసి వసూలుకు పూనుకుంటున్నది.

2023 ఆగస్టు 24న ఢిల్లీలో సమావేశమైన దేశవ్యాప్త కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, సంయుక్త కిసాన్ మోర్చా కమిటీలో వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలోనూ సాధించవలసిన డిమాండ్లను రూపొందించాయి. 2023 నవంబర్ 26 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా మహా ధర్నాలు నిర్వహించింది. 13 మాసాలు పోరాడి చట్టాలను రద్దు చేయించిన అనుభవంతో డిమాండ్ల సాధనకు పోరాటానికి సిద్ధమయ్యింది. రాబోయే మూడు మాసాలలో తమ న్యాయమైన డిమాండ్లను ఆమోదించకపోతే సుదీర్ఘమైన పోరాటానికి సిద్ధమవుతుంది. అందుకు సన్నాహంగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు పిలుపునిచ్చింది. నవంబర్ 26 కార్మికులు, కర్షకులే కాకుండా వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, వృత్తిదారులు, మహిళలు, విద్యార్థులు, యువకులు వినియోగదారులందర్నీ కదిలించటం ద్వారా కేంద్రానికి హెచ్చరిక పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కార్మిక, కర్షక డిమాండ్లు ఇవీ...

- సి2 ప్లస్ 50 ప్రకారం మద్దతు ధరల అమలుకు గ్యారెంటీ చట్టం చేయాలి.
- నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలి. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలి.
- కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి. రూ.10,000 పెన్షన్ ఇవ్వాలి.
- రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల రుణాలు మాఫీ చేయాలి.
- ప్రభుత్వ రంగ పరిశ్రమలు, రక్షణ, ఆరోగ్య, విద్య, విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి. అవసరమైన గనులు కేటాయించాలి.
- డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పథకం ఉపసంహరించాలి.
- అక్రమ భూ సేకరణ నిలుపు చేయాలి. 2013 భూ సేకరణ చట్టం, ఫారెస్ట్ రైట్ యాక్ట్ 1/70 అమలుపరచాలి.

/ వ్యాసకర్త సీనియర్ రైతు నాయకులు /

విశ్లేషణ

సమ భాగస్వామ్యంతోనే హింస లేని సమాజం

> స్త్రీ పురుషుల మధ్య అసమానత దేశాభివృద్ధికి ఆటంకం. స్త్రీలు, బాలికల ప్రాథమిక హక్కులు మానవ హక్కుల్లో అంతర్భాగమని, వాటిని ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాలని యు.ఎన్.ఓ సదస్సు పేర్కొంది. సమాజంలోని అన్ని రంగాలలోనూ, అధికారాలలోనూ, నిర్ణాయాత్మక సంస్థలలోనూ మహిళలు సమ భాగస్వాములైనప్పుడే హింస లేని సమాజంతోపాటు, అభివృద్ధి, శాంతి, సమానత సాధ్యమని యు.ఎన్.ఓ వెల్లడించింది. ఆ దిశగా ప్రభుత్వాలు కచ్చితమైన నిర్ణయాలు చేసి అమలు జరపాలి.



కె. స్వరూపరాణి

మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన కోసం నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా విస్తృత క్యాంపెయిన్ చేయాలని 1981లో యునెస్కో ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. 4 దశాబ్దాలు గడిచినా మహిళలపై హింస బహు రూపాల్లో పెరుగుతూనే ఉంది.

ఇంటా బయటా మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస వ్యక్తిగత వ్యవహారం కాదు. సమాజం, కుటుంబం, న్యాయ వ్యవస్థ, ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ మహిళలకు న్యాయం, భద్రత కల్పించేలా చర్యలు చేపట్టాలి. కానీ ఆ విధమైన చర్యలు లేవు. స్త్రీల శరీరాన్ని ఒక ప్రాపర్టీగా చూస్తున్నారు. స్త్రీలు 'నో' అంటే వారి అభిప్రాయానికి విలువ, గౌరవం ఇవ్వకపోగా సామూహిక లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, స్వామీజీలు, బాబాలు, న్యాయవాదులు, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారు. వారిపై కేసులు నమోదు కావు. ప్రజాగ్రహంతో నమోదయినా రాజకీయ నాయకుల పలుకుబడితో శిక్షల నుండి తప్పించుకుంటారు. మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు వారి వస్త్రాలు, హావభావాలు, ప్రవర్తన రెచ్చగొట్టే విధంగా ఉండటం వలనే నేరాలు జరుగుతున్నాయని రాజకీయ నాయకులే నిస్సిగ్గుగా వ్యాఖ్యానిస్తున్నారు. నాలుగేళ్ళ చిన్నారుల మీదా అత్యాచారాలు చోటుచేసుకుంటున్నాయి. విధి నిర్వహణలో వున్న కలకత్తా జూనియర్ డాక్టర్ మీదా పాశవిక హత్యాకాండకు పాల్పడ్డారు. దీనికి ఈ పెద్ద మనుషులు ఏం సమాధానం ఇస్తారు?

మానవత్వాన్ని మరిచిపోయి మహిళలను సరుకుగా చూపే విష సంస్కృతి కొత్త రూపాల్లో రాజ్యమేలుతున్నది. వ్యాపార ప్రకటనలు, సినిమాలలోనూ వ్యాపార కోణంతో స్త్రీని అసభ్యంగా చిత్రీకరిస్తున్నారు. ఏ వస్తువులు అమ్ముకోవాలన్నా స్త్రీల ఆత్మగౌరవాన్ని, అంగాంగాలను ఎర చూపాల్సిందే!

1986లో అశ్లీల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చినా ఆ తర్వాత సోషల్ మీడియా, టీవీలు, ఇంటర్‌నెట్, యూట్యూబ్ వంటి వాటికి వర్తింపచేస్తూ 2000లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి) చట్టం చేశారు. ఇందులో సెక్షన్ 67 కింద అసభ్య, శృంగార చిత్రాలను (పోర్నోగ్రఫీ) తీవ్రమైన నేరంగా పేర్కొన్నారు. ఒక మహిళ మీద జరిగిన దాడి ఆమె జీవించే హక్కు పైన, గౌరవంపైన దాడి వంటిది. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుంది. ప్రభుత్వాలు ఘటన జరిగినప్పుడు కంటితుడుపు చర్యలు తప్ప నేరాలను అరికట్టేందుకు నివారణా చర్యలు లేవు. మాదక ద్రవ్యాలు, మత్తు మందులు, అశ్లీల సినిమాలు, సాహిత్యం, సోషల్ మీడియా, సెల్‌ఫోన్‌లో నీలి చిత్రాల వలన వయస్సుతో నిమిత్తం లేకుండా పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు బలవుతున్నారు.

గడప లోపలా హింసే

మహిళలపై జరుగుతున్న హత్యల్లో 28 శాతం కుటుంబ సభ్యులే చేస్తున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెప్తున్నాయి. మహిళలు భర్త, సన్నిహిత కుటుంబ సభ్యుల చేతుల్లోనే హతమవుతున్న ఘటనలు ఎన్నో. 2022లో ఆత్మహత్య చేసుకున్న 45,028 మందిలో సగానికి పైగా గృహిణులే వున్నారు. 2022లో భారత్‌లో ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం బాలికలు, మహిళలపై 4,28,000 కేసులు నమోదయ్యాయి. అందులో 7.9 శాతం అత్యాచార కేసులు, 21.8 శాతం భౌతిక దాడులు, 31.8 శాతం గృహ హింస కేసులు నమోదైనట్లు నివేదిక తెలుపుతున్నది. నమోదు కాని కేసులు లెక్కకు మించి ఉన్నాయి. 2030 నాటికి మహిళలకు, బాలికలకు సాధికారిత, లింగ సమానత్వాన్ని సాధించాలని ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఐదవదిగా పేర్కొంది. స్త్రీ పురుషుల మధ్య ప్రాకృతిక విభజనను సామాజిక కోణం నుంచి అర్థం చేసుకోవటానికి బదులుగా... సామాజిక అసమానతలకు ప్రకృతిని అన్వయించి ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అనే ధోరణి సహించరాని విషయం.

సమాజంలో స్త్రీ పురుష అంతరాలు

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కేటాయింపు విషయంలో మన రాజకీయ నాయకులు 1996 నుండి తగవులాడుకుంటూనే ఉన్నారు. ప్రజాస్వామ్య సంస్థలన్నింటిలోనూ స్త్రీలు చురుకుగా పాల్గొనడం సాధికారిత సాధనకు అత్యంత అవసరం. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో నిరాఘాటంగా పాల్గొనేంత వరకు వారి హక్కులు నిరాకరింపబడుతూనే ఉంటాయి. బాలికలకు ఉన్నత చదువులు, ఉద్యోగ, నైపుణ్యాలతో పాటుగా పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలి. స్త్రీ పురుష అక్షరాస్యతల మధ్య 17.2 పాయింట్ల తేడా ఉంది. రాజకీయ సాధికారిత సూచికలో భారతదేశం స్థానిక సంస్థల్లో కొంత మెరుగ్గా ఉన్నా విధాన నిర్ణయాలు చేసే పార్లమెంటులో మహిళా ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. 543 స్థానాలలో సుమారు 800 మంది మహిళలు పోటీ చేయగా 74 మంది మాత్రమే ఎన్నికయ్యారు. 2019 కన్నా 4 సీట్లు తగ్గాయి. మొత్తం 13.6 శాతమే. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో పార్లమెంట్‌లో ఆమోదం పొందినా కుంటి సాకులు చెప్తూ అమలు చేయలేదు. బిల్లు అమలైతే 181 మంది మహిళలు లబ్ధి పొందేవారు.



న్యూఢిల్లీ వరల్డ్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్టు-2024 ప్రకారం భారతదేశం 146 దేశాల్లో 129వ ర్యాంకులో ఉంది. ఈ తిరోగమనం విద్య, రాజకీయ సాధికారితలో క్షీణత ఫలితమే!

నాగరిక సమాజానికైనా పునాది మానవ హక్కులే. మహిళల హక్కులు లేకుండా మానవ హక్కులు లేవు. ఐక్యరాజ్య సమితి 1948 అక్టోబర్ 10 సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన రూపొందించింది. ఆ ప్రకటనలో ప్రజలందరూ వారి జాతి, మతం, లింగ బేధం లేకుండా విద్య, రాజకీయ, ఆర్థిక హక్కులను, మనిషి గౌరవంగా బతకటానికి కావల్సిన హక్కులన్నింటినీ పొందే హక్కును ప్రకటించింది.

అయినప్పటికీ జనాభాలో సగభాగంగా వున్న మహిళలు అన్ని విధాలా వెనుకబడే ఉన్నారు. స్త్రీల పట్ల వివక్షను నిర్మూలించేందుకు 1979 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి (యు.ఎన్.ఓ) ఆధ్వర్యంలో జరిగిన సదస్సు స్త్రీల హక్కులు మానవ హక్కులని పేర్కొంది. స్త్రీ పురుషుల మధ్య అసమానత దేశాభివృద్ధికి ఆటంకం. స్త్రీలు, బాలికల ప్రాథమిక హక్కులు మానవ హక్కుల్లో అంతర్భాగమని, వాటిని ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాలంది. సమాజంలోని అన్ని రంగాలలోనూ, అధికారాలలోనూ, నిర్ణాయాత్మక సంస్థలలోనూ మహిళలు సమ భాగస్వాములైనప్పుడే హింస లేని సమాజంతోపాటు, అభివృద్ధి, శాంతి, సమానత సాధ్యమని యు.ఎన్.ఓ వెల్లడించింది. ఆ దిశగా ప్రభుత్వాలు కచ్చితమైన నిర్ణయాలు చేసి అమలు జరపాలి.

(వ్యాసకర్త 'ఐద్వా' పూర్వ రాష్ట్ర కార్యదర్శి)

అదానీ లంచాలపై నాన్చుడు..!



• సెబీ రహస్య పరిశీలన • రెండు వారాల తర్వాత అధికారిక దర్యాప్తు • ఇడి, సిబిఐ మౌనం..

ముంబయి : అదానీ గ్రూపు లంచాల వ్యవహారంపై సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజి బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ఎప్పటిలాగే నాన్చుడు ధోరణిని అవలంభించే పనిలో ఉందని తెలుస్తోంది. అదానీ ఆర్థిక మోసాలు, కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకోవడం, మనీలాండరింగ్, లాబీయింగ్‌లకు సంబంధించి గతేడాది అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ విడుదల చేసిన రిపోర్ట్‌పైనా సెబీ పక్షపాత విచారణ జరిపిందనే తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. అదే తరహాలో ఇప్పుడు కూడా అదానీ గ్రీన్ ఎనర్జీ ముడుపుల వ్యవహారంపై విచారణ సాగే అవకాశం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భారత్‌లో సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం అదానీ రూ.2 వేల కోట్లకు పైగా లంచాలు ఇచ్చారని అమెరికన్ కోర్టులో అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. దీనిపై పెట్టుబడుల రెగ్యులేటర్ సెబీ రహస్య విచారణను చేపట్టే అంశాన్ని పరిశీలిస్తుందని జాతీయ మీడియాలో రిపోర్టులు వస్తున్నాయి. అదానీ గ్రూప్ నిబంధనలను ఉల్లంఘించిందా? లేదా? అనే దానిపై విచారణ చేయనుందని ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన వ్యక్తులు పేర్కొన్నట్లు బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. అదానీ ముడుపుల అభియోగంపై ప్రాథమిక నిజనిర్ధారణ ప్రక్రియ రెండు వారాల పాటు కొనసాగుతుందని, ఆ తర్వాత అధికారికంగా దర్యాప్తు ప్రారంభించాలని సెబీ భావిస్తోన్నట్లు తన పేరు చెప్పుకోవడానికి ఆసక్తి చూపని ఓ అధికారి పేర్కొన్నారు. భారత్‌లో ఇంధన ప్రాజెక్టులను తమకు అనుకూల విధానాలతో అదానీ కంపెనీలు, ఆ సంస్థ ఛైర్మన్ పొందుతున్నారని.. ఇందులో అధికారుల ప్రమేయం కూడా ఉందని మార్చి 15న బ్లూమ్‌బర్గ్ న్యూస్ రిపోర్ట్ చేసింది. దీనిపై మార్చి 19న అదానీ గ్రీన్ ఖండనను విడుదల చేస్తూ.. తాము ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ప్రకటించింది. బుధవారం అమెరికా కోర్టులో దీనిపై అభియోగాలు నమోదు కావడం గమనార్హం.

విచారణ ఏజెన్సీల నిశ్శబ్దం

గౌతం అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రభుత్వ విచారణ సంస్థలు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఇ), బిఎస్ఇలు ఈ అంశంపై మౌనంగా ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు, బిజెపియేతర ప్రభుత్వాల్లోని వ్యక్తులపై రూ.100 కోట్ల మోసం ఆరోపణలు వస్తేనే అడ్డగోలు విచారణలు చేపట్టే ఈ ఏజెన్సీలు అదానీ వేల కోట్ల లంచాలు ఇచ్చారని స్పష్టమవుతోన్న నిశ్శబ్దంగా ఉండటం గమనార్హం. ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన అదానీకి తాజా మోసంపైనా ఆయా సంస్థలు రక్షణ కల్పిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అదానీ కంపెనీల పరపతికి కోత

అదానీ మోసాలపై అంతర్జాతీయ ఏజెన్సీలు మాత్రం నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మూడు అదానీ గ్రూప్ సంస్థల పరపతికి గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పి కోత పెట్టింది. అదానీ ఎలక్ట్రిసిటీ, అదానీ పోర్ట్స్‌కు ప్రతికూల రేటింగ్‌ను ఇచ్చింది. ఈ రెండు కంపెనీల రేటింగ్‌ను బిబిబి మైనస్‌కు తగ్గించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీకి కూడా నెగిటివ్ రేటింగ్‌ను ఇచ్చింది. ఇంతక్రితం వీటికి బిబి ప్లస్ రేటింగ్ ఉంది. ఎస్ అండ్ పి తాజా నిర్ణయంతో ఆయా కంపెనీలకు నిధుల సమీకరణ క్లిష్టంగా మారనుంది. అదానీ గ్రూపు కంపెనీల డైరెక్టర్ల బోర్డుల్లో సీనియర్ మేనేజ్‌మెంట్ (సిఇఒలతో సహా)లో అదానీ కుటుంబ సభ్యులు ఉండటం వల్ల వారు వ్యాపార వ్యూహం, వృద్ధి ప్రణాళికలు, ఆర్థిక విధానాలు, రిపోర్టింగ్, నిర్వహణ అంశాలను గణనీయంగా ప్రభావితం చేయగలరని ఎస్అండ్‌పి పేర్కొంది. వివిధ గ్రూప్ కంపెనీలు ట్రెజరీ, ఫైనాన్స్, టెక్నికల్ విభాగాలలో ఒకే రకమైన సమాచారాన్ని పంచుకుంటున్నాయని విమర్శించింది. ఇది అదానీ గ్రూపు సంస్థల నిర్వహణ, పాలనపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని తెలిపింది. అదానీ లంచాలపై ఆరోపణలు రుజువైతే, అది కాలక్రమేణా కంపెనీ కార్యకలాపాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని ఎస్ అండ్ పి పేర్కొంది.

ప్రపంచాన్ని తాకిన జగన్ అవినీతి

• అదానీ గ్రూప్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి : షర్మిల

హైదరాబాద్ బ్యూరో: ఆంధ్రప్రదేశ్‌ను అదానీప్రదేశ్‌గా జగనన్న మార్చారని, ఆయన అవినీతి ప్రపంచాన్ని తాకిందని ఎపి పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. అగ్రరాజ్యం బయట పెట్టే దాక అదానీ, జగన్ లంచాల గురించి తెలియలేదంటే ఇక్కడ ఉన్న ప్రభుత్వ శాఖలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. అంతర్జాతీయ స్థాయిలో మన దేశ అవినీతి గురించి చర్చ జరగడం దేశానికే అవమానమన్నారు. అప్పటి సిఎం జగన్‌మోహన్ రెడ్డి రూ.1750 కోట్లు లంచాలు తీసుకొని ఆంధ్ర రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.17 వేల కోట్ల సర్దుబాటు ఛార్జీలు మోపారని విమర్శించారు. లంచాల కోసం ఆంధ్ర రాష్ట్రాన్ని అదానీకి తాకట్టు పెడతారా? అని ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో విలేకరులతో షర్మిల మాట్లాడారు. జగన్ అవినీతిపరుడని ప్రపంచం మొత్తం చర్చ జరుగుతోందని, ఇది వైఎస్ఆర్ కుటుంబానికి, రాష్ట్రానికి అవమానమని చెప్పారు. అదానీ కంపెనీలతో చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని సిఎం చంద్రబాబును డిమాండ్ చేశారు. అదానీ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. దేశం మొత్తం ఇదే స్థాయిలో స్కాంలు జరుగుతున్నా ప్రధాని మోడీ చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రధాని మోడీ అండతోనే అదానీ అవినీతి పెరిగిందన్నారు.

తక్షణ దర్యాప్తు అవశ్యం

అమెరికా కంటే భారత్‌కే ఎక్కువ ఆసక్తి వుండాలి

అదానీ కేసుపై పలు పత్రికల సంపాదకీయాలు



న్యూఢిల్లీ : అదానీ కేసు విచారణపై అమెరికా కన్నా భారతదేశమే ఎక్కువ ఆసక్తి చూపాలని, చొరవ తీసుకోవాలని పలు జాతీయ మీడియా సంస్థలు తమ సంపాదకీయాల్లో పేర్కొన్నాయి. తక్షణమే ఈ అభియోగాలపై దర్యాప్తు చేపట్టాల్సిన ఆవశ్యకతను ముక్త కంఠంతో స్పష్టం చేశాయి.

సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం గౌతమ్ అదానీతోపాటు ఆ గ్రూప్‌నకు చెందిన మరో ఆరుగురు ఎగ్జిక్యూటివ్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2.029 కోట్ల ముడుపులు ఇవ్వజూపడం లేదా ఇస్తామని వాగ్దానం చేయడం వంటివి జరిగాయని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలిపింది. ఇందుకు సంబంధించి 54పేజీల నేరాభియోగపత్రాన్ని న్యాయవాదులు కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రభుత్వ సౌర విద్యుత్ కాంట్రాక్టులపై తాజా వివాదం రేగింది. అదానీతో ప్రధాని మోడీ సంబంధాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి.

ఈ నేపథ్యంలో అదానీ చుట్టూ రేగిన వివాదంపై పత్రికల సంపాదకీయాలు ఏమన్నాయో చూద్దాం :

అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఇసి) అభియోగాలు, నిధుల సమీకరణపై గల ప్రభావాల దృష్ట్యా ఈసారి అదానీలు మరింత క్లిష్టమైన సమయాన్ని ఎదుర్కోనాల్సి వుంటుందని టైమ్స్ ఆఫ్ ఇండియా తన సంపాదకీయంలో పేర్కొంది. చాలా తక్కువ సమయంలోనే ఇన్ని వివాదాల్లో ఒక బడా కార్పొరేట్ సంస్థ చిక్కుకోవడం చాలా అరుదని వ్యాఖ్యానించింది. పలు దేశాల్లో కార్యకలాపాలు నిర్వహించే అదానీ గ్రూపు వంటి సంస్థకు అంతర్జాతీయంగా ఇది మంచిది కాదని పేర్కొంది. సమీప భవిష్యత్తులో అమెరికాలో ఈ సంస్థ నిధులు సమీకరించడం ఇక క్లిష్టతరమవుతుందని వ్యాఖ్యానించింది. భారత్‌లో కూడా ఈ గ్రూపు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన వారు మరోసారి తీవ్రంగా దెబ్బ తిన్నారు. దీంతో స్వదేశంలో ఈ గ్రూపు పట్ల ఇన్వెస్టర్లు, రుణదాతల్లో కచ్చితంగా ఒక అప్రమత్తత నెలకొంటుంది. వివిధ రంగాల్లో మౌలిక వసతుల రూపకల్పన,నిర్మాణ కార్యకలాపాలే అదానీ కీలక వ్యాపారమైనందున వీటికి నిధుల దాహం కూడా అధికమే, అందువల్ల పెద్ద మొత్తంలో నిధుల సమీకరణ కోసం ఆధారపడక తప్పదు. అయితే విదేశాల్లో బిజినెస్ చేయాలనుకుంటున్న అమెరికన్ కంపెనీల పట్ల ఎఫ్‌సిపిఎ (విదేశీ అవినీతి కార్యకలాపాల నిరోధక చట్టం) అన్యాయంగా ఉందని, దీనిని రద్దు చేయాలని ట్రంప్ తన మొదటి పదవీ కాలంలోనే భావించారు. ఇక ట్రంప్ తన తాజా పదవీ కాలంలో ఈ రద్దుతో ముందుకు సాగాలనుకోవడం మంచి వ్యూహం కాకపోవచ్చునని వ్యాఖ్యానించింది.

ఈ అభియోగాల్లోని వాస్తవాలను వెలికి తీయడంలో అమెరికా సంస్థల కన్నా భారత సంస్థలే మరింత వేగంగా, ఆసక్తిగా, చొరవ తీసుకుని పని చేయాల్సి వుందని డెక్కన్ హెరాల్డ్ పత్రిక తన సంపాదకీయంలో పేర్కొంది. "ప్రధాని మోడీ, బిజెపి అదానీకి సన్నిహితంగా వున్నప్పటికీ.. ఈ గ్రూపు దుర్వినియోగం అభియోగాల నేపథ్యంలో రక్షణ కల్పించకూడదు. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తిరస్కరించింది. అయితే మొత్తంగా అభియోగాలన్నింటినీ స్థూలంగా తిరస్కరించడమనేది విశ్వసనీయ ప్రతిస్పందన కాబోదు. అదానీ గ్రూపుపై ఆరోపణలు వచ్చినప్పుడల్లా బిజెపి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సమర్థించాలనే చూస్తోంది. కానీ, ఇప్పుడు 'చట్టం తన పని తాను చేసుకుపోతుంది' అని పార్టీ వ్యాఖ్యానిస్తోంది. అయితే అది జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంది.' అని ఆ సంపాదకీయం పేర్కొంది. ఈ విషయంపై స్పష్టత రావాలంటే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ అవసరమని ట్రిబ్యూన్ సంపాదకీయం వ్యాఖ్యానించింది. విచారణ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకీయం కూడా స్పష్టం చేసింది. భారతీయ మార్కెట్లను దెబ్బతీయడానికి అంతర్జాతీయంగా పన్నిన కుట్రలో భాగమే ఇది అంటూ బిజెపి ప్రతినిధి వ్యాఖ్యానించడం చూస్తుంటే భారతీయ ఇన్వెస్టర్ల తెలివితేటలను అవమానించడమే అవుతుందని పేర్కొంది. ముడుపులు ఇతరులకు అందాయా లేదా, సెకీ కేవలం ఒక సాధనంగా మాత్రమే వుందా లేదా అన్న విషయాలను భారత పౌరులు కచ్చితంగా తెలుసుకోవాల్సి వుందని ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ సంపాదకీయం పేర్కొంది.

ఫ్రంట్ పేజీల్లో ఆంగ్ల పత్రికల పతాక శీర్షికలు

ప్రపంచ కుబేరుల్లో ఒకరైన గౌతమ్ అదానీపై అమెరికా న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలైన వార్తను దేశవ్యాప్తంగా పలు ఆంగ్ల దినపత్రికలు ప్రముఖంగా ఫ్రంట్ పేజీలో ప్రచురించాయి. 'అమెరికా సౌర తుపానులో చిక్కుకున్న అదానీ' అనే పతాక శీర్షికతో ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ ఈ వార్తను ప్రముఖంగా ఇచ్చింది. ఈ పరిణామాలతో అదానీ గ్రూపు స్టాక్‌లు ఎలా భారీగా పతనమయ్యాయో, మార్కెట్‌లో రూ.26లక్షల కోట్లు కంపెనీ నష్టపోయిన వైనాన్ని వివరించింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అవినీతి బాగోతాన్ని కూడా ఇచ్చింది.

'సౌర విద్యుత్ కుంభకోణం దర్యాప్తులో అదానీని అభిశంసించిన అమెరికా' అనే శీర్షికతో మింట్ ఈ వార్తను ప్రముఖంగా ఇచ్చింది. అదానీ ఇచ్చిన ముడుపుల వివరాలను కూడా ఇచ్చింది. ఈ ఆరోపణలకు ప్రతిగా తాము చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామంటూ అదానీ గ్రూపు చేసిన ప్రకటన కూడా ఇచ్చింది. టెలిగ్రాఫ్ తనదైన శైలిలో హెడ్డింగ్‌ను 'జస్టిస్ ఫర్ ఆ(ల్)దాని' అని పెట్టింది. బిజెపిని గౌతమ్ గ్లాడియేటర్స్‌గా వ్యాఖ్యానించింది.

'అదానీ, ఆయన మేనల్లుడుపై అమెరికాలో అరెస్టు వారంట్లు' అన్న శీర్షిక ట్రిబ్యూన్‌లో వచ్చింది. 'అదానీని కదిలించిన అమెరికా అభియోగాలు' అన్న శీర్షికతో ఎకనామిక్ టైమ్స్ వార్త ఇచ్చింది. విదేశాల్లో నిధులు సమీకరించడం ఈ గ్రూపునకు కష్టమైందని వ్యాఖ్యానించింది.

అదానీ సంక్షోభాన్ని అధిగమిస్తాం !

• వైట్‌హౌస్ ధీమా

వాషింగ్టన్ : భారత్, అమెరికా మధ్య సంబంధాలు బలమైన పునాదులపై నిర్మించబడ్డాయని వ్యాఖ్యానిస్తూ, గౌతమ్ అదానీ ముడుపుల వ్యవహారాన్ని అధిగమిస్తామని వైట్‌హౌస్ పేర్కొంది. అదానీపై అమెరికా కోర్టులో నమోదైన అభియోగ పత్రంపై స్పందించాల్సిందిగా కోరగా, వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరినె జేన్ పియర్రె గురువారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అదానీపై వచ్చిన ఆరోపణల గురించి ప్రభుత్వానికి తెలుసా అని ప్రశ్నించగా, తెలుసునని చెప్పారు. ఈ విషయంలో తాను చెప్పగలిగేది ఒక్కటేనన్నారు. భారత్, అమెరికాల మధ్య ధృఢమైన బంధం వుందని అన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య నెలకొన్న సంబంధాలు, పలు అంతర్జాతీయ అంశాలపై సహకారం పునాదిగా ఈ బంధం ఏర్పడిందన్నారు. ఈ సంక్షోభం నుండి గట్టెక్కగలమని తాము విశ్వసిస్తున్నట్లు పియర్రె చెప్పారు.



ఎఫ్ఎంఆర్ఎఐ సభలో మాట్లాడుతున్న తపన్‌సేన్

కార్మికులకు మోడీ సర్కార్ ద్రోహం

• లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

• మెడికల్ రిప్స్ ర్యాలీలో తపన్‌సేన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కార్మికులకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేస్తోందని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ విమర్శించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఎస్‌పిఇ చట్టాన్ని పరిరక్షించాలని, చట్టబద్ధమైన పని నియమాలను ఫ్రేమ్ చేయాలని, ఉద్యోగాలు, హక్కులను పరిరక్షించాలని తదితర డిమాండ్ల సాధనకు శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ సమాఖ్య (ఎఫ్ఎంఆర్ఎఐ) భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్‌లో పనిచేసే అందరినీ వర్క్‌మెన్‌గా నిర్ణయించాలని కోరారు. పని సమయాల్లో నిబంధనలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్‌ను పరిరక్షించాలని, మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్‌ల ఉద్యోగాలను నియంత్రించాలని కోరారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలు, కార్పొరేట్ అనుకూల నిర్ణయాలు అమలు చేస్తోందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, భద్రతకు సంబంధించిన చట్టాలను రద్దు చేసి, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. మోడీ సర్కార్ కార్మికులను మాత్రమే కాకుండా రైతులు, పేదల, వ్యవసాయ కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలపై దాడికి పూనుకుందని విమర్శించారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.

పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్‌సహా 16 బిల్లులు

• వాటిలో సహకార యూనివర్శిటీతో సహా ఐదు కొత్తవి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వక్ఫ్‌సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. వాటిలో ఐదు కొత్త బిల్లులు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జాబితా చేసింది. ఈ సమావేశాల్లో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) తన నివేదికను సమర్పించిన తరువాత, ఉభయ సభల పరిశీలన, ఆమోదం కోసం వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లును కూడా జాబితా చేసింది. ఐదు కొత్త బిల్లుల్లో సహకార యూనివర్శిటీ ఏర్పాటు చేయడం కూడా ఉంది. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన తరువాత జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపిన వక్ఫ్ (సవరణ) బిల్లుపైనే అందరి దృష్టి ఉంటుంది. శీతాకాల సమావేశాల మొదటి వారం చివరి రోజున ప్యానెల్ తన నివేదికను సమర్పించడం తప్పనిసరి. వక్ఫ్ బిల్లును పరిశీలిస్తున్న జెపిసి పదవీకాలాన్ని పొడిగించాలని ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే కోరడంతో ప్రస్తుత సెషన్‌లో గందరగోళం నెలకొనే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ బిల్లులో ప్రతిపాదించిన అనేక సవరణలను ప్రతిపక్షాలు, ముస్లిం సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి. శీతాకాల సమావేశాల్లో 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' బిల్లును ప్రవేశపెడతారని ప్రచారం జరిగినా, జాబితాలో చేర్చలేదు. 11 పెండింగ్ బిల్లులతో సహా మొత్తం 16 బిల్లులు ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభ సెక్రటేరియట్‌లకు సమర్పించిన జాబితాలో భాగంగా ఉన్నాయి. మొత్తం మూడు బిల్లులు రాజ్యసభలోనూ, ఎనిమిది బిల్లులు లోక్‌సభలోనూ పెండింగ్ ఉన్నాయి. వీటితో పాటు జాబితా చేసిన కొత్త బిల్లుల్లో రాష్ట్రీయ సహకార విశ్వవిద్యాలయం ఏర్పాటు బిల్లు, పంజాబ్ కోర్టుల (సవరణ) బిల్లు, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, ఇండియన్ పోర్టు బిల్లు ఉన్నాయి.వక్ఫ్ సవరణ బిల్లును జెపిసి రిపోర్టు ప్రవేశపెట్టి ఆమోదించాల్సి ఉంది.

ఇది విధానపరమైన అవినీతి

(మొదటిపేజీ తరువాయి)

కోరింది. అమెరికా నమోదు చేసిన కేసులో ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత నాయకులు, అధికారులు, వ్యాపారులు, ప్రమోటర్లు భారతదేశ విద్యుత్ రంగంలో కార్యాకలాపాలు చేపట్టకుండా బ్లాక్ లిస్ట్ చేయాలని పిసిపిఎస్‌పిఎస్ డిమాండ్ చేసింది. కేంద్ర విద్యుత్ శాఖ 2003 విద్యుత్ చట్టంలోని సెక్షన్ 11ను ఏ విధంగా ఉల్లంఘిస్తుందో, దుర్వినియోగం చేస్తుందో గతంలో తాము విడుదల చేసిన 2022 జూన్ 2, జూన్ 30, ఈ ఏడాది ఆగస్టు 16న విడుదల చేసిన ప్రకటనల్లో పదేపదే ఎత్తిచూపామని పిసిపిఎస్‌పిఎస్ గుర్తు చేసింది. సౌర విద్యుత్ కేంద్రాల నుంచి రాష్ట్రాలు తమ మొత్తం విద్యుత్ అవసరాల్లో 10 శాతాన్ని కొనుగోలు చేయాలని కేంద్రం ఆదేశించిందని, రాష్ట్రాలు తమ ఆర్థిక స్థితి, యూనిట్ ధర వంటి అంశాలతో సంబంధం లేకుండా ఈ కొనుగోలు బాధ్యతను నిర్దేశించిందని పిసిపిఎస్‌పిఎస్ విమర్శించింది. కేంద్రం దేశవ్యాప్తంగా కావాలనే బొగ్గు పరిస్థితిని సృష్టించి, బొగ్గు కొరతను ఎదుర్కోవడానికి విదేశీ సంస్థల నుంచి బొగ్గును కొనుగోలు చేయాలని రాష్ట్రాలను ఆదేశించిందని గుర్తుచేసింది. కేంద్రం తీసుకున్న ఈ రెండు చర్యలు దేశవ్యాప్తంగా వినియోగదారులపై ఆర్థిక భారం మోపడమే కాకుండా, అధికార పార్టీకి సన్నిహితంగా ఉండే కొన్ని దేశీయ ప్రైవేట్ వ్యాపార సంస్థలకు ప్రయోజనం చేకూర్చాయని విమర్శించింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఎలాంటి సిగ్గు, భయం లేకుండా తీసుకున్న ఇలాంటి నిర్ణయాలు అధికార పార్టీకి, కొన్ని వ్యాపార సంస్థలకు ఉన్న దగ్గర సంబంధాలకు ఉదాహరణగా ఉన్నాయని తెలిపింది. పేదలు ఎక్కువగా ఉండే దేశ విద్యుత్ వినియోగదారుల రక్షణ కోసం విద్యుత్ శాఖ ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడం లేదని విమర్శించింది. అమెరికా సంస్థలు చేసిన వివరణాత్మక పరిశోధనాల్లో అదానీ గ్రూపు అధికారులు ఏ విధంగా రాష్ట్రాల నియంత్రణలో ఉన్న విద్యుత్ సంస్థలను ఒప్పించారానే విషయం స్పష్టంగా వెల్లడయిందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, ఒడిషా, జమ్ముకాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో జరిగిన ఏకపక్ష విద్యుత్ కొనుగోలు ఒప్పందాలతో ఆయా ప్రైవేటు కంపెనీలు రాబోయే దశాబ్దాల్లో బిలియన్ల డాలర్ల లాభాలను ఆర్జిస్తాయని, ఇదంతా దేశంలో విద్యుత్ వినియోగదారులపై భారంగా మారుతుందని విమర్శించింది. విద్యుత్ మంత్రిత్వ శాఖ వినియోగదారుల వ్యతిరేక విధానాలు, ఆదేశాలతో వినియోగదారులను మోసగించడమే కాకుండా, డిస్కమ్‌ల ఆర్థిక వ్యవస్థను కూడా కుంగదీస్తుందని తెలిపింది. కాగా, పిసిపిఎస్‌పిఎస్ అనేది ప్రముఖ విద్యావేత్తలు, న్యాయనిపుణులు, మాజీ అధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, సామాజిక కార్యకర్తలుతో కూడిన ఒక సంఘం.

వలంటీర్ల ఉద్యమ బాట

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సిఐటియు, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. తిరుపతిలో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. గుంటూరు జిల్లాలో వలంటీర్లకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నాలో సంఘం రాష్ట్ర కార్యదర్శి గంధం దీప్తి మాట్లాడుతూ నాడు చంద్రబాబు చెప్పిన మాటకు పూర్తి భిన్నంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాటలు ఉన్నాయన్నారు. వలంటీర్ల వ్యవస్థ లేదని ప్రకటించడం విశ్వాస ఘాతుకమని తెలిపారు. వలంటీర్లను కొనసాగిస్తామని గత ఎన్నికల సమయంలో పదేపదే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. తమ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించాలని కోరారు. తమ భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని అన్నారు. తిరుపతి కలెక్టరేట్ ఎదుట వలంటీర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పి.మునిరాజా, వలంటీర్ల నాయకులు సుప్రజ, మురళి, నవీన్, రమణి, కావ్య, ఇస్మాయిల్‌లను అరెస్టు చేసి తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత వారిని విడుదల చేశారు. అరెస్టులను సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బాలసుబ్రమణ్యం, కందారపు మురళి ఖండించారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వమూ ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూడడం సరికాదన్నారు. వలంటీర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వలంటీర్లకు పోలీసులు గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు నోటీసులు జారీ చేస్తూనే ఉన్నారు ధర్నాలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ నోటీసులో హెచ్చరించారు. బాపట్లలో పాత బస్టాండ్ వద్ద ధర్నా చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ సలీమాకు వినతిపత్రం అందజేశారు. ఏలూరు, శ్రీకాకుళం, కాకినాడ కలెక్టరేట్ల వద్ద ధర్నా చేశారు

రేషన్ కార్డుల రద్దు అన్యాయం

• ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

5.80 కోట్ల రేషన్ కార్డుల రద్దు అన్యాయమని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన సంఘం రాష్ట్ర సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. కోట్లాది మంది వలస కార్మికులను పట్టించుకోకుండా, రేషన్ కార్డులను రద్దు చేయడం దారుణమన్నారు. లక్షలాది మంది కూలీలకు ఆధార్ కార్డులు లేవని, అలాంటి వారి కార్డులను రద్దు చేశారని విమర్శించారు. ఆధార్ ప్రామాణికంగా తీసుకోవద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ బిజెపి ప్రభుత్వం అమలు చేయకుండా రాజ్యాంగం ఉల్లంఘనకు పాల్పడుతుందని చెప్పారు. ఇప్పటికే ఉపాధి హామీలో ఆరు కోట్ల మంది ఉపాధి కార్డులను రద్దు చేశారని, ఇప్పుడు రేషన్ కార్డులను రద్దు చేశారని విమర్శించారు. ఈనెల 26న దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మోడీ, జై శంకర్, దోవల్‌లకు నిజ్జార్ హత్యతో సంబంధం ఉందనలేదు

• వెనక్కి తగ్గిన కెనడా ప్రభుత్వం

న్యూఢిల్లీ : గతేడాది జూన్‌లో చోటు చేసుకున్న ఖలిస్తానీ అనుకూల కార్యకర్త హర్‌దీప్ సింగ్ నిజ్జార్ హత్యతో ప్రధాని మోడీ, విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లకు సంబంధాలున్నాయని తాము అనలేదని కెనడా ప్రభుత్వం పేర్కొంది. ఒట్టావాలో జాతీయ భద్రతా అధికారి వెల్లడించిన వివరాల ఆధారంగా... మోడీ, జై శంకర్, దోవల్‌ల మద్దతుతో హోం మంత్రి అమిత్ షా, నిజ్జార్ హత్యకు పచ్చ జెండా వూపారని అక్కడి మీడియాలో వార్తా కథనం రావడంతో శుక్రవారం కెనడా వివరణ ఇచ్చింది. ఈ మేరకు కెనడా ప్రధానికి జాతీయ భద్రతా, ఇంటెలిజెన్స్ సలహాదారు, ప్రైవేట్ కౌన్సిల్ డిప్యూటీ క్లర్క్ నాథలి జి.డ్రౌయిన్ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. భారత ప్రభుత్వ ఏజెంట్లు కెనడాలో తీవ్రమైన నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నారని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు (ఆర్‌సిఎంపి), అధికారులు ప్రకటనలు చేశారని వివరించారు. కెనడా ప్రభుత్వం ఇటువంటి వ్యాఖ్యలు చేయలేదని, వాటికి సంబంధించిన సాక్ష్యాధారాల గురించి కూడా తెలియదని తెలిపారు. కెనడా మీడియాలో వచ్చిన వార్తా కథనంపై భారత్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కేవలం దుష్ప్రచారమని పేర్కొంది.

నేడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు

• కౌంటింగ్‌కు సర్వం సిద్ధం.. ఫలితాలపై ఉత్కంఠ

న్యూఢిల్లీ : మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. శనివారం ఉదయం 8 గంటలకు రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలుకానుంది. వీటితోపాటు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లోని 46 అసెంబ్లీ స్థానాలకు, నాందేడ్, వాయనాడ్ లోక్‌సభ స్థానాల (ఉపఎన్నికల) ఓట్లను లెక్కించనున్నారు.

రికార్డుస్థాయి పోలింగ్..

మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలతోపాటు నాందేడ్ లోక్‌సభకు ఇటీవల ఓటింగ్ జరిగింది. రాష్ట్రంలో 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 61.1శాతం పోలింగ్ నమోదు కాగా.. తాజా ఎన్నికల్లో 66.05శాతం పోలింగ్ నమోదైంది. ఈ స్థాయిలో పోలింగ్ నమోదు కావడం మూడు దశాబ్దాల్లో ఇదే తొలిసారి కావడం విశేషం. 1991లో మహారాష్ట్రలో అత్యధికంగా 71.7శాతం నమోదైంది.

ఉదయం 8గంటలకు కౌంటింగ్..

శనివారం ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభం కానుండగా.. 9 గంటల నుంచి ఫలితాల సరళి తెలిసే అవకాశం ఉంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకరు చొప్పున 288 మంది అబ్జర్వర్లతో పర్యవేక్షణ కొనసాగనుంది. నాందేడ్ లోక్‌సభ లెక్కింపును ప్రత్యేకంగా ఇద్దరు అబ్జర్వర్లు పర్యవేక్షించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 1732 టేబుళ్లు, ఎలక్ట్రానిక్ పోస్టల్ బ్యాలెట్ (ఇటిపిబిఎస్)ల కోసం 592 టేబుళు ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మహారాష్ట్రలో విజయంపై అధికార మహాయుతి, విపక్ష ఎంవిఎ కూటములు ధీమాగా ఉన్నాయి.

జార్ఖండ్‌లో 81 స్థానాలకు..

జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగగా.. తొలిసారిగా 67.74శాతం పోలింగ్ నమోదైంది. నవంబర్ 15, 2000లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఈస్థాయిలో పోలింగ్ నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక్కడ నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరిగాయి. అధికార జెఎంఎం మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేస్తుండగా, ఎన్‌డిఎ కూడా గెలుస్తామని చెబుతోంది.

మళ్లీ యురేనియం భయాలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ దేవనకొండ మండలంలో యురేనియం తవ్వకాలు నిలుపుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇటీవల ప్రకటించడం విదితమే. ప్యాపిలి మండలంలోనూ యురేనియం తవ్వకాలు విరమించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అడ్డుకుంటాం : భాస్కర్ రెడ్డి, జక్కసానికుంట్ల

ప్యాపిలి మండలంలో ఉన్నవన్నీ మెట్టు భూములే. పది బోర్లు వేసినా ఒక్కచోట కూడా నీరు పడడం కష్టం. యురేనియం తవ్వకాలు చేపడితే భూగర్భ జలాలు విషతుల్యమై గడ్డి పరక కూడా మొలవదు. పొలాలు బీడుగా బారిపోతాయి. తవ్వకాలను అడ్డుకుంటాం. అధికారులు ఏది చేయాలన్నా మొదట గ్రామ సభ పెట్టి ప్రజల అభిప్రాయం తీసుకొని దీనికి అనుగుణంగా నడుచుకోవాలి.

సిఎం స్పందించి ప్రకటన చేయాలి : టి.రమేష్ కుమార్, సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి

ప్యాపిలి మండలంలో యురేనియం తవ్వకాల కోసం పిలిచిన టెండర్లను రద్దు చేయాలి. తవ్వకాల విషతుల్యంతో అటవీ ప్రాంతం చుట్టూ ఉండే గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. తవ్వకాలు విరమించుకోకుంటే రైతులు, ప్రజలతో కలిసి ఉద్యమిస్తాం. కప్పట్రాళ్లలో తవ్వకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినట్లుగా ప్యాపిలి విషయంలోనూ ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి.

జక్కసానికుంట్లలో సిపిఎం నాయకుల పర్యటన

నంద్యాల ప్యాపిలి మండలం జక్కసానికుంట్ల, రాంపురం, మామిళ్లపల్లె గ్రామాల్లో సిపిఎం నాయకులు శుక్రవారం పర్యటించి గ్రామస్తులతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. యురేనియం తవ్వకాల వలన చుట్టూ వంద కిలోమీటర్లు ప్రభావానికి గురవుతాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ పంచాయతీ పరిధిలోని వారికి ఎకరం నుండి ఐదు ఎకరాలలోపు చొప్పున మాత్రమే భూములు ఉన్నాయని రైతులు నాగన్న, మధు, ప్రతాప్, మద్దయ్య, రాజు తదితరులు తెలిపారు. అంతా కొండల ప్రాంతమని, ఆ కొండల చుట్టూ గుడిపాడు, పిఆర్‌పల్లి, జక్కసానికుంట్ల, నల్లమేకల పల్లి, రాచవాండ్లపల్లి, రాంపురం, మామిళ్లపల్లి, మాన్‌దొడ్డి, కొట్టాల తదితర గ్రామాలు ఉంటాయని తెలిపారు. యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ గ్రామాల రైతులు కూడా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం టెండర్లను రద్దు చేయాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ బలవంతంగా యురేనిజం తవ్వకాలని ప్రయత్నిస్తే చేస్తే ప్రజలతో కలిసి పోరాడుతామన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా ప్రజలు అందరూ ఏకతాటిపైకి రావాలని కోరారు. గ్రామంలో పర్యటించిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు నాగరాజు, నక్కి శ్రీకాంత్, టి.శివరాం, రామాంజనేయులు, శ్రీనివాసులు, నాగన్న ఉన్నారు.

ప్రధానితో ప్రకటన చేయించండి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన ఈ ఆరు నెలల్లో ఏనాడైనా స్టీల్‌ప్లాంట్‌పై రాష్ట్ర కేబినెట్‌లో చర్చించారా? స్టీల్ ప్లాంట్‌ను ఎలా రక్షించాలో మాట్లాడుకున్నారా? అని నిలదీశారు. విశాఖ ఉక్కుపై చర్చించని పాలకులు అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద మిట్టల్ కంపెనీకి ఎంత రాయితీలు, భూమి, విద్యుత్ ఇవ్వాలి, పోర్టు లింకేమిటి అన్ని విషయాలపై మాత్రం రెండుసార్లు చర్చించారని చెప్పారు. ప్రభుత్వం కడపలో స్టీల్‌ప్లాంట్ పెడతామని చెబుతూ శంకుస్థాపనలు చేస్తోందని, మిట్టల్ ప్లాంట్‌ను కడపలో పెడితే ఉపయోగం ఉంటుందని, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు దగ్గర్లో మరో ప్రైవేట్ ప్లాంట్ పెట్టడమంటే ప్రభుత్వ రంగాన్ని మూతపెట్టడం కాదా? అని నిలధీశారు. ఇప్పటికైనా విశాఖ ఉక్కుపై అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం ఉద్దేశించి నిర్మించిన గంగవరం పోర్టు గురించి కూడా మాట్లాడడం లేదన్నారు. 2033 నాటికి చట్టప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి గంగవరం పోర్టు స్వాధీనం కావాల్సి ఉన్నా, గత ప్రభుత్వం తన 16 శాతం వాటాను వదిలేసుకుందని, దీంతో స్టీల్‌ప్లాంట్‌కు కష్టాలు మొదలయ్యాయని వివరించారు. రాష్ట్రంలో ఎవరికీ ఇవ్వని మెజారిటీ గాజువాకలో టిడిపిపై నమ్మకం ఉంచి ప్రజలు ఇచ్చినా ప్రభుత్వానికి వైజాగ్ స్టీల్ కార్మికులపై కృతజ్ఞత లేదా? అని ప్రశ్నించారు.

అదానీపై అరెస్ట్ వారెంట్ జారీ చేసే దమ్ముందా?

అదానీ కుంభకోణం ప్రపంచాన్నే షేక్ చేసిందని, గతంలో అదానీ ఆర్థిక భాగోతాలపై హిడెన్‌బర్గ్ నివేదించిందని వి.శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను మింగేయాలని అదానీ చూస్తుంటే ప్రభుత్వం మిన్నకుండడం తగదన్నారు. రూ.2,029 కోట్ల లంచాలను అదానీ ఇచ్చారని, అందులో రూ.1,750 కోట్లు మన రాష్ట్రంలోనూ, మిగతావి కేంద్రంలోని అధికారులకు ఇచ్చారని తెలుస్తోందని చెప్పారు. అదానీపై అరెస్ట్ వారెంట్ జారీ చేసే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పవన్ సనాతన ధర్మం డిక్షనరీలో అవినీతి గురించి ఉందా? లేదా? అనే దానిపై ఆయన స్పందించాలని వి.శ్రీనివాసరావు అన్నారు. సోలార్ పవర్ అర్ధ రూపాయికి వస్తుందని, అదానీ మనపై రూ.2.49 రుద్దాలని చూస్తున్నారని తెలిపారు. అదానీ కోసం రహస్యంగా జరిగిన ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దకుండా వారు సంక్షేమం పేరుతో భారాలు వేస్తే, అభివృద్ధి పేర కూటమి ప్రభుత్వం ఇప్పుడు బాదుడుకు దిగడం సమంజసమా? అని ప్రశ్నించారు. అదానీతో ఏం చర్చలు చేశారో బయటపెట్టాలని, ట్రూ అప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తేనే అదానీ అవినీతికి అడ్డుకట్ట పడుతుందని, లేదంటే అదానీతో కూటమి ప్రభుత్వం కుమ్మక్కయిందని ప్రజలు భావిస్తారని అన్నారు. జిల్లా రోడ్లపై టోల్ ట్యాక్స్‌లు వేస్తామనడం దారుణమని, చంద్రబాబు ఎన్నికల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ 30 వేల మంది అమ్మాయిలు రాష్ట్రంలో తప్పిపోయారని పులిలా గర్జించారని, అధికారంలోకొచ్చాక పిల్లిలా మారారని అన్నారు. రాష్ట్రంలో అఘాయిత్యాలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ 160 మంది అక్రమ రవాణా అయ్యారని తెలిపారు. దోషులపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖలో లా కాలేజీ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్‌పై ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పదవి విషయంలో సంప్రదాయం ప్రకారం ప్రతిపక్షాలకే ఇవ్వాలని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీనివాసరావు చెప్పారు. గతంలో పయ్యావుల కేశవ్‌కు ఇచ్చారని, నేడు పార్లమెంటరీ సంప్రదాయాన్ని గౌరవించి ప్రతిపక్షాలకు ఇవ్వాలని అన్నారు. కానీ, ఆ నియమాన్ని పాటించలేదన్నారు. కేంద్రంలో మోడీ బాటలోనే రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం పయనిస్తోందని వివరించారు.

డ్రోన్‌లతో ఉద్యోగ అవకాశాలు మెరుగు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీతో వివిధ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రూపొందించిన విధానాన్ని శుక్రవారం రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు. టెక్నాలజీ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు వీలుగా కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

డ్రోన్ల తయారీ దారులకు కూడా ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. వీరికి జిఎస్‌టి రాయితీ కూడా ఇస్తామన్నారు. డ్రోన్ల వినియోగంపై నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ఓర్వకల్లు హబ్ వల్ల 15వేలమందికి ఉపాధి కల్పుతుందన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ హబ్‌గా ప్రకటించడం ముదావహం అన్నారు. పోలీసు శాఖతోపాటు వ్యవసాయ రంగంలో కూడా డ్రోన్ల వినియోగం పెరిగిందన్నారు. గంజాయి నిర్మూలన డ్రోన్ల వినియోగం ఎంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. డ్రోన్ల వినియోగానికి ధరలను తగ్గించి ఎక్కువమంది రైతులు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ మాట్లాడుతూ అన్ని ప్రాంతాలకు ఈ సేవలను విస్తరించాలన్నారు.

భారత్ వేదికగా 2036లో ఒలింపిక్స్

- కేంద్ర మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే వెల్లడి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి
భారత్ వేదికగా 2036లో ఒలింపిక్ క్రీడా సంగ్రామం జరగనుందని, ఈ మేరకు భారత ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని కేంద్ర డిప్యూటీ క్రీడా శాఖ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే తెలిపారు. శుక్రవారం ఆమె కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. ఆమెకు శాప్ చైర్మన్ రవి నాయుడు, ఇఒ బాపిరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆమె ఆలయం వెలుపల మీడియాతో నిఖిల్ ఖడ్సే మాట్లాడుతూ భారత్‌లో దేశం గర్వించదగ్గ క్రీడాకారులు ఉన్నారన్నారు. వారిని ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం కషి చేస్తోందని తెలిపారు.

పోరాటాలతోనే మహిళా సాధికారత

- కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల జాతీయ సదస్సులో ఎఆర్.సింధు



కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల జాతీయ సదస్సులో మాట్లాడుతున్న సిఐటియు జాతీయ కార్యదర్శి ఎ.ఆర్.సింధు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్
దేశంలో కేంద్ర ప్రభుత్వం, దాని అనుబంధ సంస్థల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం పోరాటాలతోనే సాధ్యమవుతుందని సిఐటియు జాతీయ కార్యదర్శి ఎఆర్.సింధు అన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, కార్మికుల (సిసిజిఇడబ్ల్యు) 6వ జాతీయస్థాయి రెండు రోజుల సదస్సు కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకిలోని ఆర్.సీతాలక్ష్మినగర్ (మురళి గార్డెన్స్)లో శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో సింధు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. మారుతున్న కాలంతోపాటు మహిళా ఉద్యోగుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న చట్టాల కంటే మరింత కఠినమైన చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా వర్కింగ్ కొన్ని హక్కుల్లో మార్పులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లయినా దేశంలోని కొన్ని ప్రాంతాల్లో కేంద్ర విభాగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులపై లైంగిక, మానసిక దాడులు జరగడం విచారకరమన్నారు. ప్రధాన నగరాల్లో మహిళా ఉద్యోగుల సంతాన సంరక్షణ కోసం తప్పనిసరిగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులు బాధ్యతలు నిర్వహిస్తున్న కార్యాలయాల్లో సిసి కెమెరాల ఏర్పాటులో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు. రైల్వే విభాగంలో ఆర్ఎంఎస్ సేవలందిస్తున్న మహిళా ఉద్యోగులకు కనీస వసతులు కల్పించాలని కోరారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ జాతీయ అధ్యక్షులు రూపక్ సర్కార్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న ప్రదేశాల్లో జరుగుతున్న అఘాయిత్యాలపై విచారణను 90 రోజుల్లోపు పూర్తిచేయాలన్నారు. అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయడంతోపాటు క్యాజువల్ విధానంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ముందుగా మహిళా ఉద్యోగ సంఘం నేతగా ఎన్నో పోరాటాలకు రూపకల్పన చేసి పలు సమస్యలకు పరిష్కారం చూపిన నాయకురాలు ఆర్.సీతా లక్ష్మికి నివాళులర్పించారు. కాన్ఫెడరేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శి ఎ.అజీజ్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన తొలిరోజు సదస్సులో ఉమెన్స్ సబ్ కమిటీ చైర్‌పర్సన్ మనీషా మజుందార్, కాన్ఫెడరేషన్ ఉమెన్స్ సబ్ కమిటీ కన్వీనర్ ఐ.సుశీలారాణి, పూర్వపు కన్వీనర్ బోనేపల్లి ఉష, సిసిజిఇడబ్ల్యు కార్యదర్శి ఎస్‌బి.యాదవ్, బిఎస్‌ఎన్‌ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రమాదేవి, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కన్వీనర్ ఎ.రాజలక్ష్మి, సిసిజిఇడబ్ల్యు తెలంగాణ, ఎపి రాష్ట్రాల అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, రెండు రాష్ట్రాల ఆదాయపు పన్ను శాఖ ఉద్యోగుల కార్యదర్శి కె.వి.రమణారావు తదితర నాయకులతోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జల్లి విల్సన్ తదితరులు

వక్ఫ్ బచావో


- 24న విజయవాడలో బహిరంగ సభ

ప్రజాశక్తి - విజయవాడ :
వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ 'వక్ఫ్ బచావో' పేరిట ఈ నెల 24న విజయవాడలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను శుక్రవారం విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విల్సన్ మాట్లాడుతూ.. మైనార్టీలకు వ్యతిరేకంగా ఉన్న వక్ఫ్ సవరణ బిల్లును వామపక్ష పార్టీలతో పాటు ఇండియా వేదికలోని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయని చెప్పారు. ఈ నెల 29న పార్లమెంట్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రయత్నాలు చేస్తోందన్నారు. ముస్లిముల స్థితిగతులపై గతంలో రూపొందించిన సచార్ కమిటీ సిఫార్సులను అమలు చేయాల్సిన బాధ్యత నుంచి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటోందని విమర్శించారు. 24న జరిగే సభలో ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ కెఎస్.లక్ష్మణరావు పాల్గొంటారని చెప్పారు.

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముస్లిం నాయకులు అబ్దుల్ మతిన్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్.బాజి సయ్యద్, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టీ, ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అప్సర్ పాల్గొన్నారు.

వేతనాల కోసం ఉక్కు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



ఉక్కు పరిపాలనా భవనం రహదారి వెంట ధర్నా చేస్తున్న కార్మికులు

తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం ఉక్కు ప్రధాన పరిపాలనా భవనం వద్ద స్టీల్ కార్మికులకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి.దాస్, యు.రామస్వామి మాట్లాడారు. ఉక్కు కార్మికులకు రెండు నెలల నుంచి వేతనాలు చెల్లించలేదని, దీంతో వారంతా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కార్మికులు వారి కుటుంబాలతో సహా రోడ్లపైకి వచ్చి నిరసనలు చేస్తున్నప్పటికీ యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఉన్నతాధికారులు మాత్రం ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు తీసుకుంటూ కార్మికులకు మాత్రం వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేయడంలో అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు. ఈ నెల 29న విశాఖ పర్యటనకు వస్తున్న ప్రధాని మోడీతో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ చర్యను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన చేయించాలని చంద్రబాబు, పవన్‌లకు విజ్ఞప్తి చేశారు. ఉక్కు పరిరక్షణకు ఈ నెల 23న రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం, 24న మేధావులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నాలో స్టీల్‌ప్లాంట్‌లోని పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు.

అసమతుల్యంగా ఆర్థికం

- భారీగా పెరిగిన రెవెన్యూ, ద్రవ్య లోటు
- కాగ్ విశ్లేషణ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి
"రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అసమతుల్యత చోటుచేసుకుంటోంది. రాబడికి మించి వ్యయం చేస్తున్నారు. రెవెన్యూ, ద్రవ్య లోటు భారంగా మారుతున్నాయి. భారీగా అప్పులు చేస్తున్నా... అవి సంపద సృష్టికి ఉపయోగబడడం లేదు." అంటూ కాగ్ ఆక్షేపించింది. 2023 మార్చి నాటికి పూర్తయిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితిపై కాగ్ తయారుచేసిన వివరణాత్మక నివేదికను రాష్ట్ర శాసనసభలో శుక్రవారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అనేక అంశాలను కాగ్ ప్రస్తావించింది.గత ఐదేళ్ల కాలంలో స్థూల జాతీయోత్పత్తి భారీగా పెరిగిందని, 2018-19లో 8,73,721 కోట్లుగా ఉన్న జిఎస్‌డిపి 2022-23 నాటికి 13,17,728 కోట్లకు పెరిగినట్లు కాగ్ పేర్కొంది. అయితే ఆదాయానికి మించి వ్యయం చోటు చేసుకోవడంతో లోటు కూడా గణనీయంగా నమోదైనట్లు కాగ్ తెలిపింది, 2021-22లో అన్ని రకాల వ్యయం కలిపి 1,77,674 కోట్లుగా రికార్డుకాగా, 2022-23లో 2,10,272 కోట్లకు చేరుకుందని కాగ్ వివరించింది. అంటే 18.35 శాతం వ్యయం పెరిగినట్లు తేలింది. ఇందులో ఒక్క రెవెన్యూ వ్యయమే ఏకంగా 26.45 శాతం పెరగడాన్ని కాగ్ ప్రత్యేకంగా ప్రస్తావించింది. దీనివల్ల లోటుపైనా ప్రభావం చూపించినట్లు వివరించింది. తొలి సంవత్సరంలో 8,611 కోట్లుగా ఉన్న రెవెన్యూ లోటు 2022-23 నాటికి 43,487 కోట్లకు చేరినట్లు కాగ్ వెల్లడించింది. అంటే ఒక్కసారి 405 శాతం లోటు పెరిగిందని కాగ్ గుర్తు చేసింది.

పెరిగిన తప్పనిసరి వ్యయం

ఎన్ని సమస్యలు ఉన్నా తప్పనిసరిగా చేయాల్సిన కొన్ని ఖర్చులు కూడా గణనీయంగా పెరగడం కూడా లోటుపై ప్రభావం చూపించినట్లు కాగ్ పేర్కొంది. ముందు ఏడాదితో పోల్చి చూస్తే ఈ వ్యయం 15,451 కోట్లు పెరిగిందని, పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ఇచ్చే నిధులు కూడా 14 వేల కోట్లకుపైగా పెరగడం, సబ్సిడీలపై ఇచ్చే నిధులు 8,315 కోట్ల వరకు పెరగడంతో లోటు 405 శాతానికి చేరుకుందని కాగ్ పేర్కొంది. ఇదే సమయంలో ద్రవ్యలోటు కూడా 25 వేల కోట్ల నుంచి 52,508 కోట్లకు చేరుకుందని వివరించింది.

అక్కరకురాని రుణాల సొమ్ము

భారీగా రుణాలను సేకరిస్తున్నప్పటికీ ఆ నిధుల ద్వారా పెట్టుబడి వ్యయం మాత్రం సక్రమంగా సాగడం లేదని కాగ్ గుర్తించింది. 2022-23లో పెట్టుబడి వ్యయంగా 7,244 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఇది మొత్తం వ్యయంలో కేవలం 3.45 శాతమేనని కాగ్ పేర్కొంది. అలాగే ఆ ఏడాది తీసుకున్న మొత్తం రుణాల్లో మూలధన వ్యయం కేవలం 4.43 శాతమేనని కాగ్ గుర్తు చేసింది.

విద్యుదాఘాతంతో గిరిజన రైతు మృతి

ప్రజాశక్తి-కావలి
విద్యుదాఘాతంతో గిరిజన రైతు మృతి చెందిన ఘటన నెల్లూరు జిల్లా కావలి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు..మోర్లవారి పాలెం గ్రామానికి చెందిన గిరిజన రైతు కట్టా ప్రభాకర్ తన పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యారు. తోటి రైతులు గమనించి ఆయనను కావలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిర్వాసితులకు దక్కని ప్రతిఫలం

- 1970లో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు భూములు
- 16850 మందిలో 8000 మందికే ఉపాధి
- ప్రయివేటీకరిస్తే మా భూములు తిరిగిచ్చేయండి



ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో
విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు భూములిచ్చిన నిర్వాసితులకు నేటికీ ప్రతిఫలం దక్కలేదు. ఆనాడు నామమాత్రపు ధరకు ప్రభుత్వానికి భూములిచ్చినా వారికి న్యాయం లభించలేదు. తమ పిల్లలకు ఉద్యోగాలు లభిస్తాయన్న ఆశతో ప్లాంట్‌కు భూములిచ్చారు. ఇందులో 50 శాతం కుటుంబాలకు కూడా నేటికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. విశాఖ స్టీల్‌ను 100 శాతం అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంతో మా భూములను మాకు తిరిగి ఇచ్చేయాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. భూములు వదులుకొని....ఉద్యోగాలు లభించక..ఇప్పుడు ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తే చూస్తే ఊరుకునేది లేదని వారు తెగేసి చెబుతున్నారు.

ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేసిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు విశాఖపట్నం గాజువాక పరిసర 64 గ్రామాలకు చెందిన 16850 మంది రైతులు 1970-1980 మధ్య కాలంలో 20 వేల ఎకరాల భూములను త్యాగం చేశారు. ఎకరా మెట్టు భూమి రూ.1050, మాగాణి రూ.2500కు నామమాత్రపు ధరకు ప్రభుత్వానికిచ్చారు. ప్రభుత్వ రంగంలో పరిశ్రమ ఏర్పాటైతే తమకు, తమ పిల్లలకు ఉద్యోగాలొచ్చి భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని ఆనాడు వారు ఆశపడ్డారు. కేవలం ఎనిమిది వేల మందికే ఉద్యోగాలు కల్పించారు. మిగిలిన 8850 మందికి ఆర్ కార్డులు ఇచ్చి యాజమాన్యం చేతులు దులుపుకుంది. ఉపాధికోసం నేటికీ పోరాడుతూనే ఉన్నారు. భూములిచ్చి 50 ఏళ్లు దాటినా నేటికీ సరైన న్యాయం జరగలేదు. కేవలం 107 గజాలు మాత్రమే ఇంటి స్థలం అప్పట్లో ఇచ్చారు. ఉపాధి పొందిన 8800 మందిలో సుమారు ఆరువేల మంది రిటైర్‌మెంట్ అయినా వీరి స్థానాలను స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం భర్తీచేయలేదు. వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వలేదు. విశాఖ స్టీల్‌ను 100 శాతం అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం 2021లో నిర్ణయించడం నిర్వాసితులకు అశనిపాతంగా పరిణమించింది. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, తమకు న్యాయం జరగాలంటూ 1380 రోజులుగా ఉద్యోగులు, కార్మికులతో పాటు నిర్వాసితులు పోరాడుతూనే ఉన్నారు.

దేశంలోని మిగతా ఇండస్ట్రీస్‌లో అనుభవాలేమిటి? విశాఖ స్టీల్‌లో ఏం జరిగింది?

విశాఖ స్టీల్‌ప్లాంట్ కంటే ముందు దేశంలో ఏర్పడిన బొకారో, దుర్గాపూర్, భిలాయ్, రూర్కెలా స్టీల్ ప్లాంట్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులందరికీ ఉద్యోగాలు కల్పించబడ్డాయి. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో మాత్రం కొందరు నిర్వాసితులకు ఉద్యోగాలు లభించలేదు. స్టీల్‌ప్లాంట్ నిర్వాసితుల కోసం 50 శాతం కాంట్రాక్టు ఉద్యోగాలు వారికే ఇవ్వాలన్న పోరాటాలు ఒకవైపు సాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయాలని చేసిన నిర్ణయంపై నిర్వాసితులు తీవ్రస్థాయిలో ఆందోళనకు గురవుతున్నారు. తాము ప్రభుత్వ రంగ సంస్థకోసం భూములిచ్చామని, రూ.లక్షల కోట్ల విలువైన 20వేల ఎకరాలను తీసుకుని తమకు ద్రోహం చేయడం ప్రభుత్వాలకు తగదని, ప్లాంట్‌ను అమ్మేస్తామంటే ఆనాడు భూములు ఇచ్చేవారం కాదని నిర్వాసిత సంఘం నాయకులు గురప్ప ప్రజాశక్తికి తెలిపారు. ప్రభుత్వ రంగంలో ప్లాంట్ ఉంటేనే నిర్వాసితులకు ఏనాటికైనా న్యాయం జరుగుతుందన్న భావనతో వేలమంది నిర్వాసితుల కుటుంబాలు నేటికీ పోరాడుతూనే ఉన్నాయి.



అరటి పండ్ల రవాణా రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీ, కలెక్టర్

తాడిపత్రి నుంచి బనానా కిసాన్ రైలు ప్రారంభం

- ట్రైన్‌లో ముంబయికి అరటిపండ్ల రవాణా

ప్రజాశక్తి-తాడిపత్రి
అరటి పండ్లను రవాణా చేసుకోవడానికి అనువుగా తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక కిసాన్ బనానా రైలు శుక్రవారం ప్రారంభమైంది. అనంతపురం జిల్లా తాడిపత్రి రైల్వేస్టేషన్ నుంచి ముంబయికి వెళ్లే ఈ రైలును జిల్లా పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, కలెక్టర్ వినోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. విజయవాడ నుంచి వర్చువల్‌గా వ్యవసాయ, మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి రాజశేఖర్, గుంటూరు హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ డైరెక్టర్ కె శ్రీనివాసులు పాల్గొన్నారు. 34 వ్యాగన్లలో 680 మెట్రిక్ టన్నుల ఈ అరటి పంట.. తాడ్రిపత్రి నుంచి ముంబయికి చేరి అక్కడ నుంచి షిప్ ద్వారా ఇరాక్ దేశానికి చేరనుంది. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ జిల్లాలో పండ్ల రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన ఈ బనానా ట్రైన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, జెసి.ప్రభాకర్ రెడ్డి, న్యూఢిల్లీ ఎపిఇడిఇ జనరల్ మేనేజర్ వినీత సుధన్షు, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ అనిత బారిక్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాల్గొన్నారు.

రూ.10వేల కోట్ల అమ్మకాలు లక్ష్యం

- సిగ్నేచర్ గ్లోబల్ ఛైర్మన్ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.10,000 కోట్ల అమ్మకాలను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రియల్ ఎస్టేట్ సంస్థ సిగ్నేచర్ గ్లోబల్ ఛైర్మన్ ప్రదీప్ అగర్వాల్ పేర్కొన్నారు. ప్రథమార్థంలో ఇప్పటికే రూ.5,900 కోట్ల బుకింగ్స్‌ను సాధించామన్నారు. మిగితా ఆరు నెలల్లో తమ లక్ష్యాన్ని చేరాలని నిర్దేశించుకున్నామన్నారు. గతేడాది ఇదే ఏప్రిల్-సెప్టెంబర్‌లో రూ.1,860 కోట్ల అమ్మకాలు చేశామని.. ఈ ఏడాది మూడు రెట్లు పెరిగాయన్నారు. గురుగామ్ మార్కెట్‌లో భూమిని కొనుగోలు చేసే ప్రతిపాదనల్లో ఉన్నామన్నారు.

ఓలా ఎలక్ట్రిక్‌లో 500 ఉద్యోగులపై వేటు


బెంగళూరు : ప్రముఖ ద్విచక్ర విద్యుత్ వాహన కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ వందలాది మంది ఉద్యోగులను రోడ్డున పడేయనుంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 500 మందిపై వేటు వేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు రిపోర్టులు వస్తున్నాయి. లాభాలు పెంచుకోవడం, పొదుపు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

సెన్సెక్స్ 2వేల పాయింట్ల ర్యాలీ

ముంబయి : ఎన్నో రోజులుగా నష్టాలను ఎదుర్కొంటున్న దేశీయ స్టాక్ మార్కెట్లకు భారీ ఉపశమనం లభించింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో శుక్రవారం పరుగులు పెట్టాయి. బిఎస్ఇ సెన్సెక్స్ ఓ దశలో 2 వేల పాయింట్లకు పైగా పెరగ్గా.. చివరకు సెన్సెక్స్ 1,961 పాయింట్ల లాభంతో 79,117కు చేరింది. నిఫ్టీ సైతం 557 పాయింట్లు లాభపడి 23,907.25 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌డి బ్యాంక్ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడ్డాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలజైషన్ దాదాపు రూ.7 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది. లంచాల ఆరోపణలతో తీవ్ర నష్టాలను చవి చూసిన అదానీ గ్రూపు కంపెనీల షేర్లు వారాంతంలో మిశ్రమంగా నమోదయ్యాయి. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ విల్మర్ స్టాక్స్ నష్టాలను చవి చూడగా.. మిగితా స్టాక్స్ కొంత రికవరీ అయ్యాయి.

సత్యసాయి సేవలు అభినందనీయం

- యుఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్
- ఘనంగా శ్రీసత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ స్నాతకోత్సవం


స్నాతకోత్సవం లో మాట్లాడుతున్న సేతురామన్ పంచనాథన్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్
సత్యసాయి బాబా ఆశయాలు, సేవలను కొనసాగిస్తూ విద్య, వైద్య, ఆధ్యాత్మిక విభాగాల ద్వారా ట్రస్ట్ చేపడుతున్న సేవలు అభినందనీయమని యుఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సేతురామన్ పంచనాథన్ అన్నారు. శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయంలో పరిశోధనలతో పాటు విద్యార్థులకు సేవలు నేర్పించడంలో అధ్యాపకులు ప్రదర్శిస్తున్న తీరు అమోఘమని కొనియాడారు. శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకల్లో భాగంగా శుక్రవారం ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లెర్నింగ్ 43వ స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి సేతురామన్ పంచనాథన్ మాట్లాడుతూ.. మానవతా విలువలతో కూడిన విద్యను అందించేందుకు విద్యాసంస్థలను సత్యసాయి బాబా స్థాపించారన్నారు. ఈ విద్యార్థులు చేస్తున్న పరిశోధనలు ప్రపంచస్థాయి గుర్తింపును తెస్తున్నాయని తెలిపారు. సత్యసాయిబాబా ఆశయ సాధన కోసం విద్యార్థులు చేస్తున్న కృషి తదుపరి తరాలకు ఆదర్శనీయం అన్నారు. 463 మంది విద్యార్థులు డిగ్రీల్లో ప్రవేశం పొందగా వారిలో 22 మందికి బంగారు పతకాలు, 14 మందికి పిహెచ్‌డిలను శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయ ఛాన్సలర్ చక్రవర్తితో పాటు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాఘవేంద్రప్రసాద్ అందజేశారు. విద్యార్థులనుద్దేశించి సత్యసాయిబాబా మాట్లాడిన మాటలను వీక్షణ పరికరాల ద్వారా వినిపించారు. విశ్వవిద్యాలయం పురోగతిని ప్రదర్శిస్తూ వార్షిక నివేదికను వైస్ ఛాన్సలర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్‌జె.రత్నాకర్, ట్రస్టీ ఎస్ఎస్.నాగానంద్, టికెకె.భగవత్, డాక్టర్ మోహన్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయివేటు టెల్కోలకు ఓ దండం

- జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్‌లకు కోటి మంది గుడ్‌బై

హైదరాబాద్ : ప్రయివేటు టెల్కోల టారీఫ్ పెంపుతో జనం బెంబేలెత్తిపోతున్నారు. జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా (విఐ)కు గత సెప్టెంబర్‌లో దాదాపు కోటి మంది ఖాతాదారులు గుడ్‌బై చెప్పారు. ట్రాయ్ గణంకాల ప్రకారం.. గడిచిన సెప్టెంబర్‌లో రిలయన్స్ జియోను 79.69 లక్షల మొబైల్ ఖాతాదారులు వీడారు. భారతీ ఎయిర్‌టెల్‌ను 14.34 లక్షల మంది, విఐని 15.53 లక్షల మంది వద్దనుకున్నారు. మరోవైపు బిఎస్ఎన్ఎల్ మాత్రం కొత్తగా 8.49 లక్షల ఖాతాదారులను జోడించుకుంది. దీంతో బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సంఖ్య 9.18 కోట్లకు చేరింది. జియో ఖాతాదారుల సంఖ్య 46.37 కోట్లుగా, భారతీ ఎయిర్‌టెల్ 38.34 కోట్లు, విఐ 21.24 కోట్ల చొప్పున వినియోగదారులను కలిగి ఉన్నాయి. ఈ ఏడాది జులైలో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, విఐ 27 శాతం వరకు టారీఫ్‌లను పెంచేశాయి. ప్రభుత్వ రంగ బిఎస్ఎన్ఎల్ మాత్రం చౌక ధరల్లోనే నాణ్యమైన సేవలందిస్తోంది. ఈ క్రమంలో జులై, ఆగస్టు నెలల్లోనూ బిఎస్ఎన్ఎల్‌లో కొత్తగా 55 లక్షల మంది పైగా చేరారు.

బొత్స, పవన్ ఆలింగనం

శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ శుక్రవారం ఆలింగనం చేసుకున్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో కారు ఎక్కుతుండగా పవన్ వస్తుండగా బొత్స, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎదురుపడ్డారు. పవన్‌కు బొత్స నమస్కారం చేశారు. బొత్స స్పందన చూసిన పవన్‌కల్యాణ్ ఎదురెళ్లారు. బొత్స వచ్చి ఆయనను ఆలింగనం చేసుకున్నారు.

మంత్రి సవిత వ్యాఖ్యలపై దుమారం

- మహిళలను అవమానించారన్న వైసిపి సభ్యులు
- బిసి మంత్రిని అవమానించారని ప్రతిపక్ష సభ్యులపై టిడిపి
- ఇరుపక్షాల ఆందోళనతో మండలి వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత చేసిన వ్యాఖ్యలు శాసనమండలిలో దుమారం రేగాయి. గత ప్రభుత్వంలో స్వయం ఉపాధి లేకపోవడం, ప్రభుత్వం డిబిటి విధానం అమలు చేయడం వల్ల గంజాయి, మందుకు అలవాటుపడ్డారని మంత్రి అన్నారు. ఈ వ్యాఖ్యలపై వైసిపి సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో వైసిపి సభ్యులు తూమాటి మాధవరావు, పి రామసుబ్బారెడ్డి అగ్రవర్ణాల్లోని పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు గురించి అడిగారు. ఈ సందర్భంగా మంత్రి చేసిన వ్యాఖ్యలపై వైసిపి సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచేలా మాట్లాడారని ఛైర్మన్ పోడియం ముందు ఆందోళన నిర్వహించారు. నిజాలు జీర్ణించుకోలేక వైసిపి సభ్యులు అరుస్తున్నారని మంత్రి సవిత అన్నారు. మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మహిళలకు క్షమాపణ చెప్పాలని వైసిపి సభ్యులు డిమాండ్ చేశారు. వైసిపి సభ్యులు తోట త్రిమూర్తులు మాట్లాడుతూ.. బటన్ నొక్కడం వల్ల వచ్చే డబ్బులకు అలవాటుపడ్డారని, వాటితో మహిళలు గంజాయికి అలవాటు పడ్డారని మంత్రి చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్రంలోని మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. దళితులకు శిరోముండనం చేసిన వారితో, దళితుల శవాలను డోర్ డెలివరీ చేసిన వ్యక్తులతో తాము చెప్పించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మహిళా మంత్రిని వైసిపి సభ్యులు అవమానపరిచారంటూ వైసిపి సభ్యులకు వ్యతిరేకంగా ఛైర్మన్ పోడియం ముందు టిడిపి సభ్యులు ఆందోళన నిర్వహించారు. తమ స్థానాలకు వెళ్లి కూర్చోవాలని ఇరుపక్షాలనూ ఛైర్మన్ సూచించారు. అయినా ఆందోళన కొనసాగించడంతో సభను కొంతసేపు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమైన తరువాత మహిళా మంత్రిని అవమానపరిచిన వైసిపి సభ్యులు సభకు క్షమాపణ చెప్పాలని టిడిపి సభ్యులు రామ్‌గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంత్రి మాట్లాడిన మాటల్లో అభ్యంతరకరమైన మాటలు ఉంటే రికార్డుల నుంచి తొలగిస్తామని ఛైర్మన్ అన్నారు. మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. మంత్రి ఎక్కడా, ఎవరినీ అసభ్యకరంగా మాట్లాడలేదని, మంత్రి మాట్లాడే సమయంలో అవాస్తవాలు చెప్పారని అన్నారు.

'అగ్రకులాలు' పదప్రయోగం అభ్యంతరకరం
పిడిఎఫ్ ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు

వైసిపి సభ్యులు అడిగిన ప్రశ్నలో 'అగ్రకులాలు' అనే పదప్రయోగం అభ్యంతరకరమని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు అన్నారు. కొన్ని అగ్రకులాలు అనే భావాన్ని ఆమోదిస్తున్నామా? అని ప్రశ్నించారు. సమాధానంలో ఇడబ్ల్యుఎస్ కమ్యూనిటీ అనే పదప్రయోగం సరైంది అని తెలిపారు. వెంకటేశ్వరరావు ప్రస్తావించిన అంశం సరైందని ఛైర్మన్ సమర్ధించారు. అలాగే గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులను కాంట్రాక్టు విధానంలోకి మార్చాలని ఐ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ విధానం తొలగించాలని చాలా ఏళ్ల నుంచి పిడిఎఫ్‌గా తాము పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యలు అధికారంలో ఉన్న సమయంలో ఒక విధంగా, ప్రతిపక్షంలో మరోవిధంగా కనపడుతున్నాయని వ్యాఖ్యానించారు. వైసిపి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి కుంభా రవిబాబు మాట్లాడుతూ.. అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులను కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని కోరారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలపై ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపించామని గిరిజన సంక్షేమశాఖ గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.

పోలవరం నిర్వాసితుల పునరావాసం ఎప్పటికి పూర్తవుతుంది?
పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

పోలవరం ప్రాజెక్టు బాధితులకు పునరావాసం ఎప్పటికి పూర్తవుతుందని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ప్రాజెక్టు త్వరగా పూర్తికావాలని ఆకాంక్షించారు. గతంలో రూ.55 వేలకోట్లతో ప్రాజెక్టు అంచనా వేసిన సమయంలో రూ.33 వేలకోట్లు పునరావాసం కోసం కేటాయించారని తెలిపారు. పునరావాసం ప్రాజెక్టులో కీలకమని, ఎంతశాతం ఇది పూర్తయిందని అడిగారు. ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి పూర్తవుతుందా? లేదా అని ప్రశ్నించారు. పునరావాసం నిర్వాసితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

ఒలింపిక్స్ నిర్వహణకు కృతనిశ్చయంతో ఉన్నాం

- మంత్రి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమరావతిలో ఒలింపిక్స్ పోటీలు, విశాఖపట్నంలో ఏషియన్ గేమ్స్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని యువజన క్రీడాశాఖ మంత్రి ఎం రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో శుక్రవారం ఆయన నూతన క్రీడా విధానంపై మాట్లాడారు. రాష్ట్రంలో క్రీడాకారులకు పలు ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు రాష్ట్రంలో అంతర్జాతీయ, జాతీయ క్రీడా పోటీలను పెద్దయెత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. విజన్-2047లో గ్లోబల్ హబ్‌గా క్రీడా విధానం ఉంటుందన్నారు. శాప్‌లో గ్రేడ్-3 కోచ్‌ల కోసం అంతర్జాతీయంగా పథకాలు సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు.

పర్యాటకానికి పారిశ్రామిక హోదా

- మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వం పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించిందని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక పాలసీ 2024-29ను అసెంబ్లీలో మంత్రి ప్రవేశపెట్టారు. ప్రైవేటు పెట్టుబడి రూ.25 వేలకోట్ల పెట్టుబడిని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రపంచస్థాయి వసతులు కల్పించడం ద్వారా పర్యాటకంలో 12 శాతంగా ఉన్న ఉద్యోగ కల్పన 15 శాతానికి, జివిఎ 4.6 శాతం నుంచి 28 శాతానికి పెంచడానికి అవకాశం ఉందని తెలిపారు. డెస్టినేషన్ అండ్ డైవర్సిఫికేషన్ డెవలప్‌మెంట్‌లో విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండిగుంట తిరుపతి ప్రాంతాల్లో యాంకర్ హబ్‌లను, 10 టెంపుల్ సర్క్యూట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌లో 75 శాతం పోస్టులు ఖాళీ


ఉద్దానంలోని కిడ్నీ రిసెర్చ్ సెంటర్‌లో 75 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అసెంబ్లీలో శుక్రవారం తెలిపారు. కేటాయించిన 61 స్పెషలిస్టు పోస్టుల్లో 17 మంది మాత్రమే ఉన్నారని, కీలకమైన నెఫ్రాలజీ, యూరాలజీ, అనస్తీషియా, కార్డియాలజీ, రేడియాలజీ విభాగాల్లో 41 ఖాళీలున్నాయని వివరించారు. ఈ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ముగిసిన పిఎసి ఎన్నికలు

- పోలింగ్‌కు దూరంగా వైసిపి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో పాటు, ఇతర అసెంబ్లీ కమిటీలకు పోలింగ్ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. పిఎసికి వైసిపి తరుపున మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేసినప్పటికీ వైసిపి పోలింగ్ ప్రక్రియకు దూరంగా ఉంది. కూటమికి చెందిన వారిలో 135 మంది టిడిపి, 21 మంది జనసేన, 8 మంది బిజెపి సభ్యులుండగా, ఇందులో సింగనమల టిడిపి ఎమ్మెల్యే బండారు శ్రావణి పోలింగ్‌కు గైర్హాజరయ్యారు. ఆమెకు టిడిపి షోకాజ్ నోటీస్ ఇచ్చినట్లు సమాచారం. పోల్ మేనేజ్ మెంట్ బాధ్యతలను కూటమి తరుపున ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో పిఎసికి నక్కా ఆనందబాబు, అరిమిల్లి రాధాకృష్ణ, అశోక్‌రెడ్డి ముత్తముల, బూర్ల రామాంజనేయులు, బి జయనాగేశ్వరరెడ్డి, కోళ్ల లలితకుమారి, రాజగోపాల్ శ్రీరామ్,పులపరి రామాంజనేయులు, పెన్మత్స విష్ణుకుమార్‌రాజు ఎంపికయ్యారు. అంచనాల సమితిలో భూమా అఖిలప్రియ, బండారు సత్యానందరావు, నిమ్మక జయకృష్ణ, వి జోగేశ్వరరావు, కందుల నారాయణరెడ్డి, ఎం వెంకటరాజు, వాల్మీకి పార్ధసారథి, పాశిం సునీల్ కుమార్, ఏలూరి సాంబశివరావు ఎన్నికయ్యారు. ప్రభుత్వ రంగ సంస్థల సమితి విజేతల్లో ఐతాబత్తుల ఆనందరావు, ఎన్ ఈశ్వరరావు, గిడ్డి సత్యనారాయణ, గౌతు శిరీష, కూన రవికుమార్, వర్ల కుమార్‌రాజా, ఆర్‌విఎస్‌కె రంగారావు, తెనాలి శ్రావణ్‌కుమార్, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గెలిచినట్లు స్పీకర్ ప్రకటించారు. వివిధ కమిటీల సభ్యులు త్వరలో సమావేశమై తమ ఛైర్మన్లను ఎన్నుకుంటారని సమాచారం.



పిఎసి ఎన్నికల్లో ఓటు వేస్తున్న చంద్రబాబు నాయుడు

ఒంటెద్దుపోకడ... వైసిపి విమర్శ

శాసనసభ కమిటీ హాలులో పోలింగ్ ప్రారంభమైన వెంటనే శాసన మండలిలో వైసిపి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. పిఎసి ఛైర్మన్ పదవి అధికార పక్ష సభ్యులకు ఇవ్వడం సరికాదన్నారు. పార్లమెంటరీ ప్రతిపక్ష హోదా లేని పార్టీలకు కూడా ఇచ్చారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1994లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా లేకపోయినా అప్పట్లో పిఎసి ఛైర్మన్ ఇచ్చారన్నారు. 2019-24 మధ్య వైసిపికి 151 మంది ఎమ్మెల్యేలున్నా తాము టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్‌కు పిఎసి ఛైర్మన్ పదవి ఇచ్చామన్నారు. పార్లమెంటరీ సంప్రదాయాలను తుంగలో తొక్కి, ఒంటెద్దు పోకడలతో వెళ్లడం మంచిది కాదన్నారు. అందుకే ఈ ఎన్నికలను బహిష్కరించామన్నారు.

డిఎస్‌సి నోటిఫికేషన్, సిలబస్ ప్రకటించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి నోటిఫికేషన్, సిలబస్ ప్రకటించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, విద్యాశాఖ మంత్రి ఒఎస్‌డి ఆకుల వెంకటరమణకు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న శుక్రవారం వినతిపత్రం అందజేశారు. లక్షలాది మంది నిరుద్యోగులు ఆరు నెలల నుంచి డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వారి ఆవేదనను అర్థం చేసుకుని తక్షణమే షెడ్యూల్, సిలబస్ ప్రకటించాలని కోరారు. త్వరలో ఉపాధ్యాయ, పట్టభద్ర ఎన్నికలు రానున్న నేపథ్యంలో నిరుద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. నోటిఫికేషన్‌లో ఏ జిల్లాకూ అన్యాయం జరగకుండా చూడాలని కోరారు.

సిఎంఆర్‌ఎఫ్‌కు రూ.75 లక్షల విరాళం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి సహాయనిధికి నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) రూ.75 లక్షల విరాళాన్ని అందించింది. సంస్థ ప్రతినిధులు శుక్రవారం నాడు అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి చెక్కును అందజేశారు. గతంలో ఇచ్చిన రూ.25 లక్షలతో కలిపి సిఎంఆర్‌ఎఫ్‌కు మొత్తం రూ.కోటి విరాళాన్ని అందించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం నిర్ణయాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక విధానం నిర్మాణ రంగానికి మేలు చేస్తోందని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పెరుగుతాయన్నారు. సిఎంను కలిసిన వారిలో కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఉపాధ్యక్షులు పి కిరణ్‌కుమార్, దుర్గాప్రసాద్, శివాజీ, ప్రధాన కార్యదర్శి ఎం సీతారామయ్య తదితరులు ఉన్నారు.

సెకీ ఒప్పందంపై అన్ని కోణాల్లో పరిశీలన

- రాష్ట్ర ప్రయోజనాల అంశాల్లో రాజీ వద్దు
- టిడిపి ఎంపిలతో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో చేసుకున్న ఒప్పందంపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని కోణాల్లోనూ పరిశీలిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపి ఎంపిలతో అన్నారు. టిడిపి పార్లమెంటరీ సమావేశం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో శుక్రవారం జరిగింది. సమావేశ నిర్ణయాలను కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మీడియాకు వెల్లడించారు. సెకీపై న్యాయ నిపుణుల సలహాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో విచారణ చేపట్టవచ్చా అనే కోణాన్ని పరిశీలిస్తున్నారని చెప్పారు. కేంద్రం నుంచి మరిన్ని నిధులు రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేయాలని, ఈ అంశంపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలని తమకు సిఎం దిశానిర్దేశం చేశారని తెలిపారు. ఎంపిలకు అప్పగించిన శాఖల బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని, సంబంధిత కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై కేంద్రంతో చర్చిస్తామన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ముందుకెళ్తామని, దీనికి కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. టిడిపి పార్లమెంటరీ నేత లావు కృష్ణదేవరాయులు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టుకు నిధులు తీసుకొచ్చేలా ప్రయత్నాలు చేస్తామన్నారు. ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ.. కేంద్ర ప్రయోజిత పథకాలను సాధ్యమైనంత రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిలు అప్పలనాయుడు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భరత్, జి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు తరలించేది లేదు : మంత్రి పయ్యావుల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కర్నూలులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు తరలించేది లేదని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శాసన మండలిలో శుక్రవారం నాడు వై శివరామిరెడ్డి అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రస్తుతం ఉన్న లోకాయుక్త, హెచ్‌ఆర్‌సి కార్యాలయాలను, పరిశ్రమలను తరలించేది లేదన్నారు. ఎంఎస్‌ఎంఇ ఇండస్ట్రియల్ ఎస్టేట్ విషయాన్ని సందిగ్ధంలో ఉంచడానికి కారణం కేంద్రం భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు కొనసాగుతుందని, ఇటీవల కేంద్ర ప్రభుత్వ అధికారులు వారు ప్రాజెక్టు రాజధానిలో ఉండాలని ప్రస్తావించడంతో ఈ సందిగ్ధంలో ఉంచుతూ సిఎం నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గత ఐదేళ్లలో రాయలసీమలో ఎన్ని పరిశ్రమలు పెట్టారని ఈ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులను మంత్రి ప్రశ్నించారు. హజ్ యాత్రికులకు విజయవాడలో పాయింట్ ఏర్పాటుచేసిన నాటి నుంచి రూ.లక్ష అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎమ్‌డి ఫరూక్ తెలిపారు. హజ్ యాత్రికులకు ఆర్థిక సాయంపై ఇసాక్ బాషా అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో మైనార్టీ మహిళ అయిన డిప్యూటీ ఛైర్‌పర్సన్‌కు గన్‌మెన్‌ను తొలగించారని చెప్పారు. ఈ అంశంపై చర్చకు అనుమతి ఇవ్వాలని వైసిపి పట్టుబట్టింది. మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు స్పందిస్తూ ఈ అంశం తన దృష్టికి రాలేదని తెలిపారు. చర్చకు ఆయన అనుమతి ఇవ్వలేదు. అంతకముందు ఇసాక్ బాషా మాట్లాడుతూ.. గతంలో హజ్ యాత్రకు వెళ్లిన వారికి రూ.60 వేలు నుంచి 80 వేలు అదనంగా ఖర్చయ్యాయని, ఆ నిధులు విడుదల చేయాలని కోరారు.

నందిగం సురేష్ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ ఎంపి నందిగం సురేష్ బెయిల్ పిటిషన్ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం నోటీసులిచ్చింది. మరియమ్మ హత్య కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ నిరాకరిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ నందిగం సురేష్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. నందిగం సురేష్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. ఇది రాజకీయ కక్షతో పెట్టిన కేసని, ఘటన జరిగిన ప్రాంతంలో సురేష్ లేరని వాదించారు. దర్యాప్తు అధికారి అనుకూలంగా (ఫేవర్) చేశారని స్థానిక న్యాయమూర్తి ఎలా చెబుతారని అన్నారు. 2020లో రాయి తగిలి మృతిచెందిన మరియమ్మ కేసులో 78వ నిందితుడుగా చేర్చి, సురేష్‌ను పోలీసులు అరెస్టు చేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా టిడిపి ప్రభుత్వం సురేష్‌పై కేసులు బనాయిస్తోందని ధర్మాసనానికి తెలిపారు. ఇతర కేసులు పెట్టి మాజీ ఎంపిని ప్రభుత్వం వేధిస్తోందన్నారు. వాదనలు అనంతరం ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేసింది.

గెస్ట్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- ప్రభుత్వాన్ని కోరిన పిడిఎఫ్ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాలల్లోని గెస్ట్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని పిడిఎఫ్ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు కోరారు. శాసనమండలి 'ప్రత్యేక ప్రస్తావన'లో భాగంగా శుక్రవారం ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. గెస్ట్ టీచర్లుగా 1,253 మంది పనిచేస్తున్నారని, వీరిని కంట్రాక్టు విధానంలోకి మార్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, పనిభారం తగ్గించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వైద్యారోగ్య శాఖలో కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల పోస్టులను క్రమబద్ధీకరించాలని, పిహెచ్‌సిల్లో కాంట్రాక్టు నర్సుల పోస్టులు పెంచాలని, వీరికి గ్రాస్ శాలరీ ఇవ్వాలని, బీమా ప్రీమియం చెల్లించాలని, బదిలీలకు అవకాశం ఇవ్వాలని కోరారు.

డిఎస్‌సి, ఎపిపిఎస్‌సి ఉద్యోగాలకు వయోపరిమితి 42 నుంచి 47 ఏళ్లకు పెంచాలని పిడిఎఫ్ సభ్యులు ఐ వెంకటేశ్వరరావు కోరారు. గ్రూప్-1 ప్రిలిమినరీ అభ్యర్థుల నిష్పత్తిని 1:50 నుంచి 1:100కు పెంచాలని కోరారు. డిప్యూటీ ఇఒ పోస్టులకు ప్రిలిమినరీ నుంచి మెయిన్స్‌కు కటాఫ్ మార్కులు తగ్గించాలన్నారు. 2003లో నియమితులైన ఉపాధ్యాయులకు, పోలీసులు, రెవెన్యూ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని పాకలపాటి రఘువర్మ కోరారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఆర్థికశాఖకు ప్రభుత్వం ఆదేశాలివ్వాలన్నారు.

కాకినాడ సెజ్‌లో పరిశ్రమల కోసం 10,500 ఎకరాలు కేటాయించారని, రెండు దశాబ్దాలుగా ఈ భూములు నిరుపయోగంగా ఉన్నాయని పి హరిప్రసాద్ తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు భూములు తీసుకున్న సంస్థలు ఆ భూములు సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణకు ప్రజాప్రతినిధులతో కమిటీలు ఏర్పాటు చేయాలని ఇందుకూరి రఘురాజు కోరారు. తిరుపతి రూరల్ మండలం, పేరూరు గ్రామంలో హోటల్ ముంతాజ్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని రద్దు చేయాలని బల్లి కళ్యాణ చక్రవర్తి కోరారు. టిడిఆర్ బాండ్లలో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహించాలని భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి కోరారు. ఒక్క తిరుపతిలోనే విచారణకు ఆదేశాలిచ్చారని, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, కడప తదితర నగరాల్లోనూ టిడిఆర్ బాండ్ల జారీలో పెద్దయెత్తున కుంభకోణం జరిగిందన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపి గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యాన ప్రతినిధుల బృందం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. గత నాలుగు నెలల నుంచి సచివాలయ ఉద్యోగులకు కేటాయిస్తున్న వివిధ సర్వేల పేరు ఉద్యోగుల తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని, భవిష్యత్తులో పని ఒత్తిడి లేకుండా చూడాలని కోరారు. సచివాలయ ఉద్యోగులకు బయోమెట్రిక్‌తో ముడిపెట్టి జీతం ఇస్తున్నారని, ఉద్యోగుల మధ్య తారతమ్యత, ఇబ్బంది విధానాలు లేకుండా చూడాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డి జాని పాషా నేతృత్వంలోని ప్రతినిధుల బృందం ఆ క్రమంలో శాసనమండలి విప్ కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, పరుచూరి అశోక్‌బాబును కలిసి ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేలు ఇవ్వాలని, డేట్ ఆఫ్ జాయినింగ్ నుంచి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ఉద్యోగోన్నతులు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
UMFB గుడివాడ బ్రాంచి-01461, డి.నెం. 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Schedule 6 Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1. శ్రీ తల్లపనేని సుబ్బారావు,** తండ్రి : తల్లపనేని వెంకటేశ్వరరావు, ఎఫ్. నెం. బి-102, గ్రౌండ్ ఫ్లోర్, బి-బ్లాక్, బైపాస్ రోడ్డు, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎ.పి.-521301. **2. శ్రీమతి తల్లపనేని త్రివేణి,** భర్త : సుబ్బారావు, ఎఫ్. నెం. బి-102, గ్రౌండ్ ఫ్లోర్, బి-బ్లాక్, బైపాస్ రోడ్డు, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎ.పి.-521301. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 21,02,813.00/- (అక్షరాలా ఇరవై ఒక్క లక్షల రెండు వేల ఎనిమిది వందల పదమూడు రూపాయలు మాత్రమే)** + అకౌంట్ **శ్రీ తల్లపనేని సుబ్బారావు & శ్రీమతి తల్లపనేని త్రివేణి,** (లోన్ అకౌంట్ నెం. 014630100127368) వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఇతర ఖర్చులు కలుపుకొని నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా **తేది. 11-09-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము తేది. 20-11-2024 న దిగున పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 21,02,813.00/- (అక్షరాలా ఇరవై ఒక్క లక్షల రెండు వేల ఎనిమిది వందల పదమూడు రూపాయలు మాత్రమే)** + ది. 10.05.2024 నుండి వడ్డీ మరియు ఖర్చులకు లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ తల్లపనేని సుబ్బారావు, తండ్రి : తల్లపనేని వెంకటేశ్వరరావు గారి పేరిట పిన్ కోడ్-521301, కృష్ణా జిల్లా, గుడివాడ, వలివర్తిపాడు గ్రామం, గణేష్ గ్రాండ్ అపార్ట్‌మెంట్స్, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్.ఎస్. నెం. 290/1 & 290/2, ఫ్లాట్ నెం. బి102 వద్ద మొత్తం 1172.00 చ॥అ॥లు విస్తీర్ణం, కామన్ ఏరియాతో కలిపి 222 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు, అవిభక్త & పేర్కొనబడని వాటా 35 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమికి చెందినది. **అపార్ట్‌మెంట్స్ హద్దులు : తూర్పు** : మద్దిరాజు లక్ష్మీ నారాయణ మరియు ఇతరులకు చెందిన భూమి; **దక్షిణం :** దిడ్డుపూడి మాధవరావు గారి భూమి; **పడమర** : ఆర్.ఎస్ నెం. 289లో ఉన్న భూమి; **ఉత్తరం** : 40 అ॥లు వెడల్పు మాస్టర్ ప్లాన్ రోడ్డు. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు** : శూన్యాకాశము, **దక్షిణం** : కామన్ కారిడార్, **పడమర** : కామన్ కారిడార్, **ఉత్తరం** : కామన్ కారిడార్.

తేది : 20-11-2024
స్థలం : గుడివాడ
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
UMFB గుడివాడ బ్రాంచి-01461, డి.నెం. 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు మరియు హామీదారులు : 1. శ్రీమతి పెయ్యల ఆనంద తేజ రాణి,** భర్త : శ్రీ పెయ్యల విలియం డేవిడ్ శామ్యూల్ రాజు, డోర్. నెం. 17/335-1, 1వ అంతస్తు, 17వ వార్డు, ఆదర్శ నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా., ఎ.పి.-521301. **2. శ్రీ పెయ్యల విలియం డేవిడ్ శామ్యూల్ రాజు,** తండ్రి : శ్రీ పెయ్యల జాకోబ్, డోర్. నెం. 17/335-1, 1వ అంతస్తు, 17వ వార్డు, ఆదర్శ నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా., ఎ.పి.-521301. **3. శ్రీ విజయ దేవ రాజు బెట్ల,** తండ్రి : శ్రీ బెట్ల దేవావరం, డోర్.నెం. 10-635, నాగవర్రప్పాడు, గుడివాడ, కృష్ణాజిల్లా., ఎ.పి.-521301. **4. శ్రీ పల్లపోతు రమేష్,** తండ్రి : శ్రీ పి. రామ నరసింహరావు, డోర్.నెం. 10/155-సి, రాజేంద్ర నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా., ఎ.పి.-521301 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 32,18,828.84/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల పంథెనిమిది వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే)** + అకౌంట్ **శ్రీమతి పెయ్యల ఆనంద తేజ రాణి & శ్రీ పెయ్యల విలియం డేవిడ్ శామ్యూల్ రాజు** (014630100008683, 014630100038781 & 014613100019120) వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఇతర ఖర్చులు కలుపుకొని నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా **తేది. 15-05-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 20-11-2024** న దిగున పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 32,18,828.84/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల పంథెనిమిది వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే)** + ది. 25.04.2024 నుండి వడ్డీ మరియు ఖర్చులకు లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం. 1 :
శ్రీమతి పెయ్యల ఆనంద తేజ రాణి, భర్త : శ్రీ పెయ్యల విలియం డేవిడ్ శామ్యూల్ రాజు గారి పేరిట కృష్ణాజిల్లా, గుడివాడ, ఆదర్శ నగర్, 17వ వార్డు, ప్లాట్ నెం. 35, యల్.పి నెం. 673/84, డోర్ నెం. 17/335-1 వద్ద మొత్తం 266 చ॥గ॥లు విస్తీర్ణంలోని 133 చ॥గ॥లు విస్తీర్ణం నందు గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌ను కలిగి ఉన్న రెసిడెన్షియల్ ప్లాట్. **ఆస్తికి హద్దులు : తూర్పు** : మున్సిపల్ రోడ్డు 33'-0" వెడల్పు; **దక్షిణం** : వి. ధన లక్ష్మి సులోచన గారి భూమి; **పడమర** : గరికపాటి సుగుణ కుమారి గారి భూమి; **ఉత్తరం** : బడుగు భూషణం గారి భూమి (పి.వి. ప్రసాద్ బిల్డింగ్).

ఐటమ్ నెం. 2 :
శ్రీమతి పెయ్యల ఆనంద తేజ రాణి, భర్త : శ్రీ పెయ్యల విలియం డేవిడ్ శామ్యూల్ రాజు గారి పేరిట కృష్ణాజిల్లా, గుడివాడ, ఆదర్శ నగర్, 17వ వార్డు, ప్లాట్ నెం. 35, యల్.పి నెం. 673/84, డోర్ నెం. 17/335-1 వద్ద మొత్తం 955 చ॥గ॥లు విస్తీర్ణంలోని 133 చ॥గ॥లు విస్తీర్ణం నందు గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌ను కలిగి ఉన్న రెసిడెన్షియల్ ప్లాట్. **ఆస్తికి హద్దులు : తూర్పు** : మున్సిపల్ రోడ్డు 33'-0" వెడల్పు; **దక్షిణం** : యమ్. బాబు రావు గారి భూమి; **పడమర** : గరికపాటి సుగుణ కుమారి మరియు ఇతరులకు చెందిన భూమి; **ఉత్తరం** : బంధువులకు చెందిన భూమి మరియు 60'-0" వెడల్పు రోడ్డు.

తేది : 20-11-2024
స్థలం : గుడివాడ
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన ప్రభుత్వరంగ సంస్థ)
చర్లగుడిపాడు బ్రాంచి
చర్లగుడిపాడు గ్రామము, గురజాల మండలం, పల్నాడు జిల్లా, ఎపి.
9100910485, mail :bm0085@cggb.co.in
Lr.No. 7085/CHAR/SARFAESI/2024-25/10 Dated : 18.11.2024

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(1) ననుసరించి జారీచేయడమైనది)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) ప్రకారము **చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, చర్లగుడిపాడు** బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(2)తో చదువుకునే నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: 1) శ్రీ బత్తుల వీరాంజనేయులు, తండ్రి: లక్ష్మయ్య,** డోర్ నెం. 4-123, చర్లగుడిపాడు గ్రామము, గురజాల మండలం, పల్నాడు జిల్లా. **సహపూచీదారు / హామీదారు: 2) శ్రీ బత్తుల తిమ్మయ్య, తండ్రి: కోటయ్య,** డోర్ నెం. 5-151, చర్లగుడిపాడు గ్రామము, గురజాల మండలం, పల్నాడు జిల్లా. **తనఖాదారు: 3) శ్రీ బత్తుల వీరాంజనేయులు, తండ్రి: లక్ష్మయ్య,** డోర్ నెం. 4-123, చర్లగుడిపాడు గ్రామము, గురజాల మండలం, పల్నాడు జిల్లా వార్లను నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ.5,70,468.13/- (అక్షరాల ఐదు లక్షల డెబ్బై వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే)** సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.04.11.2023న డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

ఋణగ్రహీత బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన యాక్ట్‌తో చదువుకునే రూలు 8 ప్రకారము **18 నవంబర్ 2024 తేదీన** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి **చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.6,60,371.13/- (అక్షరాల ఆరు లక్షల అరవై వేల మూడు వందల డెబ్బై ఒకటి రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే) మరియు ది.30-10-2024 తేదీనుండి వడ్డీ, మరియు ఇతర ఛార్జీలు** మొ॥నవి **చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్** వారి నిబంధనలకు లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. సదరు **చట్టం 13వ విభాగంయొక్క ఉప విభాగం (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అవకాశం కలదని ఋణగ్రహీతలకు విన్నవించటమైనది.**

ఆస్తి యొక్క షెడ్యూలు-1
ఆస్తికి సంబంధించిన యావదాస్తి.

ఆస్తి వివరములు	
లొకేషన్	వాటర్ ట్యాంక్ దగ్గర, చర్లగుడిపాడు గ్రామము పంచాయతీ, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
సర్వే నెం.	617/B, డోర్ నెం.1-101
విస్తీర్ణము	144.76 చ॥గ॥
యజమాని పేరు	శ్రీ బత్తుల వీరాంజనేయులు
హద్దులు	తూర్పు: పంచాయతీ సిమెంట్ రోడ్డు-39.6 అ॥ దక్షిణం: నందిపాటి బ్రహ్మయ్య ఇల్లు-33.8 అ॥ పడమర: మర్రి వెంకటేశ్వర్లు స్థలము-39.6 అ॥ ఉత్తరం: పంచాయతీ సిమెంట్ రోడ్డు-32 అ॥

ఆస్తి యొక్క షెడ్యూలు-2
ఆస్తికి సంబంధించిన యావదాస్తి.

ఆస్తి వివరములు	
లొకేషన్	పంచాయతీ ఆఫీస్ దగ్గర, చర్లగుడిపాడు గ్రామము పంచాయతీ, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
సర్వే నెం.	617/B, డోర్ నెం.4-133
విస్తీర్ణము	88.86 చ॥గ॥
యజమాని పేరు	శ్రీ బత్తుల వీరాంజనేయులు
హద్దులు	తూర్పు: మాదల వీరయ్య ఇల్లు-45.7 అ॥ దక్షిణం: కొక్కెర కోటమ్మ ఇల్లు-17.5 అ॥ పడమర: పాసం ఆంజనేయులు ఇల్లు-45.7 అ॥ ఉత్తరం: పంచాయతీ బజారు-17.5 అ॥

తేది : 18.11.2024
ప్రదేశం: చర్లగుడిపాడు
సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రై.లి., సినిమా థియేటర్ రోడ్డు, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. **2) కామేపల్లి బ్రహ్మానాయుడు,** తండ్రి : లేటు సుబ్బారావు, ఆర్/ఓ. డి.నెం. 1-768, పండరీపురం, 10వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా - 522616. **3) గోరంట్ల అంకమ్మ చౌదరి,** తండ్రి : రాధాకృష్ణమూర్తి, డి.నెం. 1-769, పండరీపురం, 10వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా - 522616. **4) గొట్టిపాటి రవికుమార్,** తండ్రి : జి. శేషగిరిరావు, ఆర్/ఓ. డి.నెం. 1-768, వాటర్ ట్యాంక్ దగ్గర, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా - 522616. **5) కామేపల్లి పద్మావతి,** భర్త : లేటు కామేపల్లి సుబ్బారావు, ఆర్/ఓ. డి.నెం. 1-768, వాటర్ ట్యాంక్ దగ్గర, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా - 522616. **6) గొట్టిపాటి ఝాన్సీ,** భర్త : గొట్టిపాటి రవికుమార్, ఆర్/ఓ. డి.నెం. 1-768, వాటర్ ట్యాంక్ దగ్గర, పండరీపురం, 9వ లైన్, చిలకూరిపేట, గుంటూరు జిల్లా - 522616. **7) కామేపల్లి జ్యోతి,** భర్త : బండారుపల్లి రామకృష్ణ, ఆర్/ఓ. ఫ్లాట్ నెం. 203, డి.నెం. 5-87-89, రిషి ఎన్‌క్లేవ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెనుక, లక్ష్మీపురం, గుంటూరు - 522007

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 21-08-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 01-11-2023 మరియు 02-11-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి.బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 21-08-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తుల వివరాలు క్రింద తెలుపబడ్డాయి :

ఆస్తి వివరములు : 1) : (డాక్యుమెంట్ నెం.1893/2002, తేది : 02-07-2002) లేటు శ్రీమతి కామేపల్లి వీరమ్మ, భర్త : నారాయణ (ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టపరమైన వారసులు) గారి పేరిట చిలకలూరిపేట మున్సిపాలిటీ, పురుషోత్తపట్నం, ప్లాట్ నెం. 93/ఎ, డోర్ నెం. 5-378/1, బ్లాక్ నెం. 5 వద్ద 152 చ॥గ॥లు మరియు డాక్యుమెంట్ ప్రకారం 242 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమి అర్బన్ రెసిడెన్షియల్ స్థలము అందలి శిథిలావస్థలో ఉన్న ఎ.సి. షీట్ రూఫ్ షెడ్ **హద్దులు : తూర్పు** : కామేపల్లి సుబ్బారావు గారి ఆస్తి, **దక్షిణం** : మున్సిపల్ బజారు, **పడమర** : అద్దంకి కోటేశ్వరమ్మ గారి ఆస్తి, **ఉత్తరం** : మెస్సర్స్ పోలిశెట్టి సోమ సుందరం కి చెందిన ఆస్తి.

ఆస్తి వివరములు : 2) చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం వద్ద ఎకరా 34.04 సెంట్ల విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ భూమికి చెందిన మొత్తం ఏరియా అందలి ఎ.సి. షీట్ మరియు గాల్వాల్యూమ్ షీట్ రూఫ్ షెడ్స్.

(డాక్యుమెంట్ నెం.3804/1999, తేది : 10-09-1999) 2ఎ ఐటమ్ నెం. 1 : లేటు కామేపల్లి సుబ్బారావు గారి పేరిట డి.నెం. 8-18 మరియు 203/బి2 వద్ద ఎకరా 3.29 సెంట్ల విస్తీర్ణం భూమి అందలి ఎకరా 1.64 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : గోల్డెన్ కంపెనీకి చెందిన భూమి, **దక్షిణం** : కె. సుబ్బారావు గారి ఆస్తి (సొంతం), **పడమర** : పెంటేల కోటేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం** : మద్ది రాజ్యలక్ష్మి గారి ఆస్తి. **(పై సరిహద్దుల మధ్య ఎకరా 1.64 సెంట్ల విస్తీర్ణంలోని భూమి మాత్రమే)**

(డాక్యుమెంట్ నెం. 4463/1999, తేది : 29-09-1999) 2బి ఐటమ్ నెం. 2 : లేటు కామేపల్లి సుబ్బారావు గారి పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 207/1సి వద్ద ఎకరా 4.23 సెంట్ల విస్తీర్ణం భూమి అందలి ఎకరా 1.25 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : కె. సుబ్బారావు గారి ఆస్తి (సొంతం), **దక్షిణం** : కె. సుబ్బారావు గారి ఆస్తి (సొంతం), **పడమర** : కామేపల్లి నారాయణ గారి ఆస్తి, **ఉత్తరం** : కామేపల్లి నారాయణ గారి ఆస్తి. **(పై సరిహద్దుల మధ్య ఎకరా 1.27 సెంట్ల విస్తీర్ణంలోని భూమి మరియు అందలి ఇప్పటికే నిర్మించిన నిర్మాణాలు మాత్రమే)**

(డాక్యుమెంట్ నెం. 4464/1999, తేది : 29-09-1999) 2సి ఐటమ్ నెం. 3 : లేటు కామేపల్లి సుబ్బారావు గారి పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 207/1సి వద్ద ఎకరా 4.23 సెంట్ల విస్తీర్ణం భూమి అందలి ఎకరా 2.11 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : మద్ది రాజ్యలక్ష్మి గారి ఆస్తి, **దక్షిణం** : యం. కోటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర** : కె. వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం** : గంగా కుమరయ్య మరియు ఇతరుల ఆస్తి, **(పై సరిహద్దుల మధ్య ఎకరా 2.11 సెంట్ల విస్తీర్ణంలోని భూమి మరియు అందలి ఇప్పటికే నిర్మించిన నిర్మాణాలు మాత్రమే)**

(డాక్యుమెంట్ నెం. 4370/2006, తేది : 26-09-2006) 2డి ఐటమ్ నెం. 4 : మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రై.లి. కంపెనీ పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 111/3ఎ వద్ద ఎకరా 4.76 సెంట్లు, డి.నెం. 111/1 వద్ద ఎకరా 0.81 సెంట్లు, డి.నెం. 111/3బి వద్ద ఎకరా 4.15 సెంట్లు మరియు డి.నెం. 111/3సి వద్ద ఎకరా 0.23 సెంట్లు పైన పేర్కొన 4 ఆస్తులను కలిపి ఒక్క ప్లాట్ చేయగా ఎకరా 9.95 సెంట్ల విస్తీర్ణం లోని భూమి. **హద్దులు : తూర్పు** : బొల్లినేని బుల్లెమ్మ మరియు ఇతరుల భూమి, **దక్షిణం** : జి. బలరామయ్య మరియు ఇతరుల భూమి, **పడమర** : సొంత ఆస్తి, **ఉత్తరం** : కోలా లక్ష్మిదేవి గారి ఆస్తి **(పై సరిహద్దుల మధ్య ఎకరా 9.95 సెంట్ల విస్తీర్ణంలోని భూమి)**

(డాక్యుమెంట్ నెం. 4369/2006, తేది : 26-09-2006) 2ఇ ఐటమ్ నెం. 5 : మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రై.లి. కంపెనీ పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 112/1ఎఫ్, 112/3ఎఫ్, 112/5ఎఫ్ వద్ద ఎకరా 6.07 సెంట్లు మరియు డి.నెం. 109/1ఎ, 109/1బి మరియు 109/1సి వద్ద ఎకరా 1.20 సెంట్లు మొత్తం ఎకరా 7.27 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : సొంత ఆస్తి, **దక్షిణం** : ఆవుల దొడ్డి ఆస్తి, **పడమర** : సర్కారు డొంక, **ఉత్తరం** : నార్నె వీరయ్య గారి భూమి. **(పై సరిహద్దుల మధ్య ఎకరా 7.27 సెంట్లు)**

(డాక్యుమెంట్ నెం. 2399/2008, తేది : 02-06-2008) 2ఎఫ్ ఐటమ్ నెం. 6 : మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రై.లి. కంపెనీ పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 111/3సి వద్ద ఎకరా 4.23 సెంట్లు మరియు అందలి ఎకరా 2.62 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : సొంత భూమి, **దక్షిణం** : కట్టా విజయలక్ష్మి, **పడమర** : సొంత భూమి, **ఉత్తరం** : సొంత భూమి, **(పై సరిహద్దుల మధ్య ఎకరా 2.62 సెంట్ల విస్తీర్ణంలోని భూమి)**

(డాక్యుమెంట్ నెం. 2767/2008, తేది : 21-06-2008) 2జి ఐటమ్ నెం. 7 : మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రై.లి. కంపెనీ పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 110/ఎ3/బి వద్ద ఎకరా 1.75 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : సొంత భూమి, **దక్షిణం** : సొంత భూమి, **పడమర** : సొంత భూమి, మరియు జి. బలరామయ్య గారి ఆస్తి, **ఉత్తరం** : సొంత భూమి, **(పై సరిహద్దుల మధ్య ఎకరా 1.75 సెంట్ల విస్తీర్ణంలోని భూమి)**

(డాక్యుమెంట్ నెం. 4964/2006, తేది : 24-10-2006) 2హెచ్ ఐటమ్ నెం. 8 : మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రై.లి. కంపెనీ పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 110/1/3సి వద్ద ఎకరా 0.16 సెంట్లు మరియు డి.నెం. 110/బి/3సి వద్ద ఎకరా 1.22 సెంట్లు మరియు డి.నెం. 110/సి3బి వద్ద ఎకరా 0.36 సెంట్లు మొత్తం కలిపి ఎకరా 1.74 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : సొంత భూమి, **దక్షిణం** : సొంత భూమి, **పడమర** : గుజ్జర్లపూడి బలరామయ్య గారి భూమి, **ఉత్తరం** : కట్టా జయలక్ష్మి మరియు ఇతరుల భూమి. **(పై సరిహద్దుల మధ్య ఎకరా 1.74 సెంట్ల విస్తీర్ణంలోని భూమి)**

(డాక్యుమెంట్ నెం. 2700/2004, తేది : 31-08-2004) 2ఐ ఐటమ్ నెం. 9 : మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రై.లి. కంపెనీ పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 110/3బి వద్ద ఎకరా 1.74 సెంట్లు అందలి ఎకరా 1.39 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : యం. వెంకటేశ్వరరావు గారి భూమి, **దక్షిణం** : విక్రేతకు చెందిన భూమి, **ఉత్తరం** : చల్లగుండ్ల హరినాథ్ బాబు గారి భూమి, **పడమర** : గంగా కుమరయ్య గారి భూమి. **(పై సరిహద్దుల మధ్య ఎకరా 1.39 సెంట్ల విస్తీర్ణంలోని భూమి)**

(డాక్యుమెంట్ నెం. 5791/2008, తేది : 25-10-2008) 2జె ఐటమ్ నెం. 10 : మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రై.లి. పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 126/బి1 వద్ద ఎకరా 1.28 సెంట్లు, 126/బి2 వద్ద ఎకరా 1.23 సెంట్లు మరియు 126/బి3 వద్ద ఎకరా 1.26 సెంట్లు మొత్తం కలిపి ఒక్క ప్లాట్ గా చేయగా ఎకరా 3.77 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : చుండి రంగనాయకులు మరియు మెస్సర్స్ స్వాతి కాటన్ కి చెందిన భూమి కొంతవరకు, **దక్షిణం** : మెస్సర్స్ స్వాతి కాటన్ కి చెందిన భూమి, **పడమర** : కోలా లక్ష్మీదేవి, **ఉత్తరం** : మెస్సర్స్ స్వాతి కాటన్ కి చెందిన భూమి. **(పై సరిహద్దుల మధ్య ఎకరా 3.77 సెంట్ల విస్తీర్ణంలోని భూమి)**

(డాక్యుమెంట్ నెం. 2481/2008, తేది : 05-06-2008) 2కె ఐటమ్ నెం. 11 : మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రై.లి. పేరిట డి.నెం. 8-18 మరియు డి.నెం. 126/ఎ వద్ద ఎకరా 0.90 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : మెస్సర్స్ స్వాతి కాటన్ కి చెందిన భూమి. **దక్షిణం** : కోలా పోలేశ్వరరావు గారి భూమి, **పడమర** : మెస్సర్స్ స్వాతి కాటన్ కి చెందిన భూమి, **ఉత్తరం** : కోలా పోలేశ్వరరావు గారి భూమి. **(పై సరిహద్దుల మధ్య ఎకరా 0.90 సెంట్ల విస్తీర్ణంలోని భూమి)**

తేది : 14-11-2024
ప్రదేశం : విజయవాడ
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

KVB Karur Vysya Bank — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ సత్యనారాయణపురం బ్రాంచ్
డోర్ నెం.23-22-60, శివాలయం వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520011. ఫోన్ నెం.0866-2530849, సెల్: 7331136217

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఉదహరించిన వ్యక్తి మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణమును తిరిగి చెల్లించలేదు. సదరు వ్యక్తులకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్నాము. సదరు నోటీసులు పంపినప్పటికీ బాకీని చెల్లించనందున / నోటీసు వారికి చేరక పోవుట వలనను / నగలు విడిపించుకోకపోవుటచేత బ్యాంకు నిబంధనల ప్రకారము **తేది.30-11-2024 శనివారం మ॥ 03.00 గం॥లకు** బ్యాంకు ఆవరణములో బహిరంగ వేలం వేయుటకు నిర్ణయించడమైనది. **షరతులు: 1)** నోటీసులు చేరినవారు ... 2) ఈ ప్రకటన ఖర్చు ఇందులో ఉదహరించిన వారే భరించవలెను. 3) ... 4) వేలంలో పాల్గొనువారు **రూ.15,000/-** ధరావత్తు చెల్లించవలెను. 5) ... 6) ...

ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	తూకం గ్రా॥
485795317225	శ్రీ కె.నారాయణ, 42-3/2-14, ఎఫ్ఎఫ్-1, [illegible] 730, బుద్ధరాజు వీధి, రామకృష్ణపురం	25.3
485795229630	శ్రీమతి పద్మావతి నల్లి, డి.నెం.50-4-1, ఆంజనేయ స్వామి టెంపుల్, అయ్యప్ప నగర్, గుణదల, విజయవాడ	10.6

తేది.22-11-2024
సం/-బ్రాంచి మేనేజర్, సత్యనారాయణపురం శాఖ

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ — IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) | సిఐఎన్: L65110TN2014PLC097792
సమోదిత కార్యాలయం: కెఆర్ఎం టవర్స్, 7వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000 | ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ ... వారి యొక్క లోన్ అగ్రిమెంట్ ... లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ... బకాయి ఉన్న మొత్తంను నోటీసులు ... [illegible]

క్ర.సం	లోను అకౌంట్ నెం	లోను రకం	ఋణగ్రహీత మరియు సహ-ఋణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేదీ	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి
1	96974221	ఆస్తి పై ఋణం	1. పద్మాప్ కోటేశ్వరరావు 2. పద్మాప్ సుస్మిత	28.10.2024	INR 3,99,092.58/-

ఆస్తి చిరునామా : గుంటూరు జిల్లా ... [illegible]

పైన తెలియజేయబడిన ... [illegible] ... మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)

తేది: 23.11.2024
ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ — IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్) సిఐఎన్ : ఎల్65110టిఎన్2014పిఎల్‌సి097792
రిజిస్టర్డు ఆఫీసు : కెఆర్ఎం టవర్స్, 7వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600 031, టెలి:+91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం-4-ఎ (రూల్ 8(6) & 9(1)) కు నియమాలను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్కరూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, దానిని **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్**(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్) **గా పేరుగలది** యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినది. కాలం (1) ప్రకారం రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతల నుండి **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్**కు బకాయి ను రికవరీచేయుట కొరకు"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" అన్న ప్రాతిపదికన విక్రయించబడుతుంది. అమ్మకపు వివరణాత్మక నియమాలు & షరతులు కొరకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వెబ్‌సైట్** అనగా., **www.idfcfirstbank.com** పై ఇవ్వబడిన లింకును దయచేసి పరిశీలించండి.

క్ర.సం.	(i) డిమాండ్ నోటీసు మొత్తాలు	(ii) అగ్రిమెంట్ ఐడి	(iii) రుణగ్రహీతల, సహ-రుణగ్రహీతల & హామీదారుల పేరు	(v) రిజర్వు ధర మొత్తాలు	(vi) ధరావత్తు మొత్తాలు	(vii) వేలం తేది & సమయం	(viii) ధరావత్తు డిపాజిట్‌చేయు తేది & సమయం	(ix) పరిశీలించు తేది & సమమం	(x) అధీకృత అధికారి పేరు & సంప్రదించాల్సిన నంబరు
1	రూ.4440041.93 పై.లు డిమాండ్ నోటీసు తేది : 30 జనవరి 2021	26583872	పలుచూరి రామకృష్ణ & పలుచూరి హేమవసంత దేవి	INR 6176412.00/-	INR 617641.20/-	11-Dec-2024 11.00 AM to 1.00 PM	10-Dec-2024 10.00 AM to 5.00 PM	05-Dec-2024 10:00 AM To 4:00 PM	పేరు : ప్రీతి తోష్నివాల్, సంప్రదించు నంబరు-9694702013. పేరు- ఎన్. రాజేందర్, సంప్రదించు నంబరు-8093772119.
(4) **తాకట్టు ఆస్తి చిరునామా :** గుంటూరు జిల్లా, ఎస్.ఆర్.ఓ.గుంటూరు పరిధుల్లో మరియు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో మంగళగిరి రోడ్, టొబాకో కాలనీ లోగల అసెస్మెంట్ నం.65440, డోర్ నం.లు 15-11-153 & 15-11-154తో గుంటూరు గ్రామం యొక్క డి.నం.494లో అన్ని ఇతర వసతులతోపాటు "వాసవి హోల్‌సేల్ క్లాత్ మర్చంట్ సొసైటీ" గుంటూరు పేరున ఏదైతే 1వ అంతస్తుల మరియు 2వ అంతస్తులో కమర్షియల్ షాప్ నం.లు 265 & 266తో ఏవైతే నిర్మించిన కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ లో 2 ఐటెంలు (రిజిస్టర్డు లింకు సేల్ డీడ్ నం.లు 8223/2007 & 8224/2007)తో కలిగియున్న పూర్తి విస్తీర్ణం 24173.25చ.గ.లకుగాను 34.66 చ.గ.లు లేదా 28.97 చ.మీ.లకుగాను 23.106 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని 4/6వ భాగం గల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు : తూర్పు:** 5 అ.ల ఉమ్మడి కారిడార్, **పడమర:** షాప్ నం.లు 264, 263, **ఉత్తరం:** షాపు నం.లు 266, 267 & **దక్షిణం :** సొసైటీ ల్యాండ్.									
2	రూ. 11292376.55 పై.లు డిమాండ్ నోటీసు తేది : 28 ఫిబ్రవరి 2020	12575097	వినాయక సానిటరీ వేర్, శ్రీమతి ధనలక్ష్మి పసుపులేటి & శ్రీమతి ధనలక్ష్మి పసుపులేటి (శ్రీ పి. ధనుంజయ రావు యొక్క చట్టబద్ధ వారసులు)	INR 16461900.00/-	INR 1646190.00/-	11-Dec-2024 11.00 AM to 1.00 PM	10-Dec-2024 10.00 AM to 5.00 PM	05-Dec-2024 10:00 AM To 4:00 PM	పేరు : ప్రీతి తోష్నివాల్, సంప్రదించు నంబరు-9694702013. పేరు- ఎన్. రాజేందర్, సంప్రదించు నంబరు-8093772119
(4) **తాకట్టుపెట్టిన ఆస్తి చిరునామా :** గుంటూరు, ఆం.ప్ర.-5222001 (డోర్ నం.15-18-125 దగ్గర), పట్టా నం.1059, డోర్ నం.667/1; 667/3; 667; ప్లాట్ నం.7&8, ఎఫ్.ఎల్.ఆర్.నం.940/2016/ టిఎస్ నం.1640/2016-17తో కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు : ఉత్తరం :** తెనాలికి రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నం.9, **తూర్పు :** రోడ్డు & **పడమర :** రహీం ఖాతున్ ఆస్తి.									
3	రూ.11135488.20 పై.లు డిమాండ్ నోటీసు తేది : 20 మే 2021	2128526 & 1443553	నరేంద్ర బాబు సుంకర & నర్మద సుంకర	INR 18395280.00/-	INR 1839528.00/-	11-Dec-2024 11.00 AM to 1.00 PM	10-Dec-2024 10.00 AM to 5.00 PM	05-Dec-2024 10:00 AM To 4:00 PM	పేరు : ప్రీతి తోష్నివాల్, సంప్రదించు నంబరు-9694702013. పేరు- ఎన్. రాజేందర్, సంప్రదించు నంబరు-8093772119
(4) **తాకట్టుపెట్టిన ఆస్తి చిరునామా :** కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట సబ్-రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట, ఆర్.ఎస్.నం.198/2, మున్సిపల్ వార్డు నం.32/5, కొత్త అసెస్మెంట్ నం.247636, పాత అసెస్మెంట్ నం.36188, డోర్ నం.74-13/1-7తో దానిలో 763 చ.అ.ల ప్లింత్ ఏరియా షీట్ షెడ్ మరియు దానిలో ఒక 384 చ.అ.ల ప్లింత్ ఏరియా ఆర్.సి.సి. భవనముతోపాటు ఆస్తి విస్తీర్ణం 252-17 చ.గ.లు (209-18 చ.మీ.లు)గల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు : తూర్పు :** ధనేకుల విమలమ్మ ఆస్తి-37 అ.లు, **పడమర :** 33 అ.ల వెడల్పు రోడ్డు-39 అ.లు, **ఉత్తరం :** 33 అ.ల వెడల్పు రోడ్డు-59 అ.లు & **దక్షిణం :** పండనేని గోపాల్‌కృష్ణ మూర్తి ఆస్తి, ప్లాట్ నం.21; 59-6 అ.లు.									
4	రూ. 2373485.21 పై.లు, డిమాండ్ నోటీసు తేది : 06 జనవరి 2020	11319178	శ్రీ రవి సుబాష్ రెడ్డి, శ్రీమతి రవి కృష్ణ కుమారి & శ్రీ సాయి బాలాజీ ఎంటర్‌ప్రైజెస్	INR 2069100.00/-	INR 206910.00/-	11-Dec-2024 11.00 AM to 1.00 PM	10-Dec-2024 10.00 AM to 5.00 PM	05-Dec-2024 10:00 AM To 4:00 PM	పేరు : ప్రీతి తోష్నివాల్, సంప్రదించు నంబరు-9694702013. పేరు- ఎన్. రాజేందర్, సంప్రదించు నంబరు-8093772119
(4) **తాకట్టుపెట్టిన ఆస్తి చిరునామా :** రాయనపాడు గ్రామం, విజయవాడ రూరల్ మండలం, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521241 వద్ద ఉడా ఎల్.పి.నం.28/2008, ఆర్.ఎస్.నం.74, ఫ్లోర్ నం.7-112 దగ్గర, 209 చ.గ.లు (174.751 చ.మీ.)ల విస్తీర్ణంతో ప్లాట్ నం.ఆర్53 కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు : ఉత్తరం :** ప్లాట్ నం.54 ఆస్తి, **దక్షిణం :** ప్లాట్ నం.52 ఆస్తి, **తూర్పు :** 33.0 అ.ల వెడల్పురోడ్డు & **పడమర్** ప్లాట్ నం.39 ఆస్తి.									
5	రూ. 2859023.77 పై.లు, డిమాండ్ నోటీసు తేది : 15 ఏప్రిల్ 2021	29439087	అవిర్నేని బుచ్చి బాబు & అవిర్నేని సరస్వతి	INR 1974375.00/-	INR 197437.50/-	11-Dec-2024 11.00 AM to 1.00 PM	10-Dec-2024 10.00 AM to 5.00 PM	05-Dec-2024 10:00 AM To 4:00 PM	పేరు : ప్రీతి తోష్నివాల్, సంప్రదించు నంబరు-9694702013. పేరు- ఎన్. రాజేందర్, సంప్రదించు నంబరు-8093772119
(4) **తాకట్టుపెట్టిన ఆస్తి చిరునామా :** ప్రసాదంపాడు గ్రామం & గ్రామపంచాయతి, విజయవాడ రూరల్ మండలం, & ఎస్ఆర్ఓ గునదాల పరిధిల్లో, విజయవాడ (ఈస్ట్), కృష్ణా జిల్లా-పిన్: 521108, ఆం.ప్ర. లోగల ఆర్.ఎస్.నం.70/6, డోర్ నం.9-245, అసెస్మెంట్ నం.2386 లో అన్ని ఇతర ఉమ్మడి సదుపాయాలతో, నీరు డ్రైనేజి, మెట్లు, మోటర్ మొ॥వంటి అన్ని ఇతర ఉమ్మడి వసతులతో "విష్ణుతేజ రెసిడెన్సీ" పేరుగల అపార్టుమెంట్‌లో ఏదైతే గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.2లో పూర్తి విస్తీర్ణం 435.6 చ.గ.లు లేదా 364.218 చ.మీ.లలో నిర్మించిన 35.0 చ.గ.లు లేదా (29.26 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగం యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు : తూర్పు :** ఒపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్ & లిఫ్టు, **ఉత్తరం:** పార్కింగ్ ఏరియా & **దక్షిణం :** ఒపెన్ టు స్కై.									
6	రూ. 2799653.04 పై.లు, డిమాండ్ నోటీసు తేది : 30 జూన్ 2021	28343404 & 12913865	ధార మాణిక్యాల రావు, ధార రుక్మినితాయారు & శ్రీ కట్యాయాని ఫ్యాన్సీ& జనరల్ స్టోర్స్	INR 2513592.00/-	INR 251359.20/-	11-Dec-2024 11.00 AM to 1.00 PM	10-Dec-2024 10.00 AM to 5.00 PM	05-Dec-2024 10:00 AM To 4:00 PM	పేరు : ప్రీతి తోష్నివాల్, సంప్రదించు నంబరు-9694702013. పేరు- ఎన్. రాజేందర్, సంప్రదించు నంబరు-8093772119
(4) **తాకట్టుపెట్టిన ఆస్తి చిరునామా :** పయకపురం, ప్రకాశ్ నగర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ జిల్లా-రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లా వద్దగల ఆర్.ఎస్.నం.8పి, 46, 47పి, 48, 57, 58, 59, 60పి, 66పి, 80పి, 85, మున్సిపల్ వార్డు నం.19, బ్లాక్ నం.40, ప్లాట్ నం.1016, డోర్ నం.77-40/1-5, కొత్త అసెస్మెంట్ నం.1657882, పాత అసెస్మెంట్ నం.43444 గల దానిలో ఒక ఆర్‌సిసి భవనముతోపాటు 72.00 చ.గ.లు (60-20 చ.మీ.)లు కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ నం.1045, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నం.1015, **దక్షిణం :** ప్లాట్ నం.1017.									
7	రూ. 3140001.22 పై.లు, డిమాండ్ నోటీసు తేది : 11 జూన్ 2019	7645116 & 7731820	సిహెచ్ శ్రీనివాస రావు, చేపర్తి రమాదేవి & తనుజ ఎలక్ట్రికల్	INR 2483658.00/-	INR 248365.80/-	11-Dec-2024 11.00 AM to 1.00 PM	10-Dec-2024 10.00 AM to 5.00 PM	05-Dec-2024 10:00 AM To 4:00 PM	పేరు : ప్రీతి తోష్నివాల్, సంప్రదించు నంబరు-9694702013. పేరు- ఎన్. రాజేందర్, సంప్రదించు నంబరు-8093772119
(4) **తాకట్టుపెట్టిన ఆస్తి చిరునామా :** కుమ్మరి బజారు, కొత్తపేట, పాత గుంటూరు, గుంటూరు, ఆం.ప్ర-522001 వద్ద టి.ఎస్.నం.118, డోర్ నం.16-1-16, మున్సిపల్ వార్డు నం.6, 10 (కొత్త), బ్లాక్ నం.5 తో ఆస్తి యొక్క మొత్తం భాగం.									
8	రూ.1061218.78 పై.లు, డిమాండ్ నోటీసు తేది : 05 ఫిబ్రవరి 2020	17374322	శ్రీ బండ్లమూడి వెంకట రామకృష్ణ, శ్రీ బండ్లమూడి వేంకటేశ్వర రావు & రోహన్ సాయి సెల్యులర్స్	INR 1116235.80/-	INR 111623.58/-	11-Dec-2024 11.00 AM to 1.00 PM	10-Dec-2024 10.00 AM to 5.00 PM	05-Dec-2024 10:00 AM To 4:00 PM	పేరు : ప్రీతి తోష్నివాల్, సంప్రదించు నంబరు-9694702013. పేరు- ఎన్. రాజేందర్, సంప్రదించు నంబరు-8093772119
(4) **తాకట్టుపెట్టిన ఆస్తి చిరునామా :** గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ చేబ్రోలు పరిధుల్లో కోవెలమూడి గ్రామం & గ్రామపంచాయతిలోగల సర్వే నం.120 1బి2, 121-సి2, తహసిల్దార్‌చే జారీచేయబడిన ఎండార్స్‌మెంట్ ప్రకారం ఆర్ఎస్ నం.లు119/ఎ, 119/01, 119/02, 120/2సి, 120/2బి, 120/1బి2, 121/ఎ3, 121/బి3, 121/సి2లో ఎక.4.07 సెంట్లకుగాను 425.33చ.గ.లు లేదా 355.62 చ.మీ.ల విస్తీర్ణంతో & ఏదైతే డోర్ నం.118/2ఎఫ్‌లో ఉత్తరం వైపు ప్లాట్ నం.65 గల ఖాళీ నివాసిత సైటు గల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు : ఉత్తరం :** గనగంటి పిచ్చయ్య ఆస్తి, **దక్షిణం :** ఎ. మూడల భద్రయ్యకు చెందిన ల్యాండ్, **తూర్పు :** 23.6 అ.ల వెడల్పు రోడ్డు & 3 వల్లూరు వెంకట్రామయ్యకు చెందిన ల్యాండ్.									

ప్రకటన : దయచేసి గమనించండి - సదరు నోటీసును స్థిరాస్తిని అమ్ముటకు మాత్రమే జారీచేయబడినది మరియు స్థిరాస్తిలో ఏవేని ఉన్న చరాస్తులను విక్రయించుటకు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌కు హక్కులు లేవు.

తేది : 23.11.2024
సం/- అధీకృత అధికారి, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ గా పేరుగలది)





మీకోసం

మొటిమలు బాగా వాచి నొప్పి పెడుతుంటే.. ఐస్‌క్యూబ్‌తో మెల్లగా రుద్దుతుంటే ఉపశమనం కలుగుతుంది.

జీవన సౌరభం

దేశ అభివృద్ధి, ఆ దేశ మహిళల ప్రగతిని బట్టి అంచనా వేసుకోవాలి.

కలం ఆత్మకథ



హాయ్ ఫ్రెండ్స్!

నేను మీ చేతిలో వుండే కలాన్ని మాట్లాడుతున్నాను. నేను లేనిదే మీ నోటు పుస్తకాల్లో రాయలేరు. మీరు అందంగా రాస్తే అందంగా వుంటాను, చిందరవందరగా రాస్తే గలిబిలిగా వుంటాను. ఒక కవితగా, వాక్యంగా, ఒక పద్యంలా, ఒక పాటలా, ఒక మంచి కథగా మీ భావాలకు ప్రతిబింబంగా మారిపోతుంటాను.


ఈ ప్రపంచంలో ఎన్ని భాషలున్నాయో అన్ని భాషల్లోనూ రాస్తాను. అనేక రంగుల్లోనూ రాస్తాను. కాలం మారేకొద్దీ మీతోబాటు నేను కూడా మారుతూ వున్నాను. ఇంద్రధనుస్సు కంటే ఎక్కువ రంగుల్లో పదాలను వెదజల్లుతాను. పిల్లలకు ఇష్టమైన బొమ్మలా, అందంగా, ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా మీ చేతుల్లో ఇమిడిపోతున్నాను.

మీ పుస్తకాల నిండా నేను రాసిన అక్షరాలే ఉంటాయి. స్కూల్లో విద్యార్థులకు ఆటల పోటీల్లోగానీ ఇంకేదైనా పోటీల్లోగానీ గెలిస్తే ఎక్కువగా నన్నే బహుమతిగా ఇస్తారు. పిల్లలకే కాదు పెద్దల గుండెకు కూడా నేను దగ్గరగా వుంటాను.



– సంజన, 10వ తరగతి,
గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల,
పి.ఆమిటి,
గుమ్మలక్ష్మీ పురం మండలం.

పల్లె... కన్నతల్లి



పల్లెటూరి పచ్చదనం
ప్రకృతిచ్చిన గొప్పవరం

కష్టసుఖాల్లో తోడుండే ప్రజలు
కంటిపాపలా చూసే పెద్ద దిక్కులు

వరిపంటల వయ్యారాలు
అన్నదాతల నిలయాలు

పసుపుతోటి వాకిళ్ళు
పచ్చదనం లోగిళ్ల

పల్లె అంటే కుటుంబం..
గడపగడపలో ఆనందం..

పల్లె మన కన్నతల్లి
బతుకునిచ్చే పాలవెల్లి!



– మల్యాల సాయిరాం,
10వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
కడవేర్గు.

నేను గీసిన బొమ్మ





– ఎ.రాహుల్,
9వ తరగతి,
జి.ప.ఉ.పా; నర్సింహుల పల్లి,
పెద్దపల్లి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జాయ్‌ఫుల్ లెర్నింగ్ ...



ఆయనకు విజ్ఞానశాస్త్రమంటే అమితమైన ప్రేమ. సైన్స్ ఉపాధ్యాయుడిగా విధులను నిర్వర్తిస్తూ, విద్యార్థుల్లో విజ్ఞాన జిజ్ఞాస పెంపొందించే కృషి చేస్తున్నారు. అందుకుగానూ ఇటీవల జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. ఆ ఉపాధ్యాయుడి పేరు మిద్దె శ్రీనివాసరావు. కృష్ణా జిల్లా గుడివాడలోని శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం బోధిస్తున్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం పోలిశెట్టిపాడుకు చెందిన మిద్దె శ్రీనివాసరావు డిఎస్సీ 2000 ద్వారా గుడివాడ ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరారు. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యాబోధన చేస్తున్నారు. జాయ్‌ఫుల్ లెర్నింగ్ ద్వారా ప్రతి ఒక్క విద్యార్థీ కృత్యాల్లో పాల్గొనేలా చేస్తున్నారు. తద్వారా ప్రతి ఒక్కరూ తమ అనుభవాలు, ధైర్యంగా చెప్పటానికి అవకాశం ఉంటుంది. ప్రతిరోజూ సైన్స్‌కు సంబంధించిన కొత్త విషయాలను నేర్పిస్తుంటే అందరికీ సబ్జెక్టు పాఠాలు అర్థమవుతాయి. అర్థం కానివారు కూడా స్వేచ్ఛగా తమను అడిగేలా శ్రీనివాసరావు ప్రోత్సహిస్తున్నారు.

శ్రీనివాసరావు బోధనకే పరిమితం కారు. సులభంగా ఎలా బోధించాలో మెటీరియల్ రూపొందిస్తారు. గత ఆరేళ్లుగా ఆంధ్ర, తెలంగాణాలోని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు హ్యాండ్‌బుక్స్, స్టడీమెటీరియల్, లెసన్‌ప్లాన్ బుక్స్, పవర్ పాయింట్ లెసన్స్, ప్రాజెక్టు వర్క్, ల్యాబ్ యాక్టివిటీస్ అందించారు. ఇంటర్మీడియట్‌లో బాలికల డ్రాపౌట్స్‌ను తగ్గించటం కోసం దాతల సహాయంతో రూ.3 లక్షల విలువ చేసే ప్రత్యేకమైన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.

ఇన్నోవేటిక్ సైన్స్ ప్రాజెక్టులు

జిల్లా అప్‌కాస్ట్ కోఆర్డినేటర్‌గా శ్రీనివాసరావు గత రెండేళ్లుగా పనిచేస్తున్నారు. రెండుసార్లు జాతీయ స్థాయిలో కృష్ణా జిల్లా ప్రాజెక్టులను పంపించారు. కోవిడ్ కాలంలో దూరదర్శన్ సప్తగిరి ఛానల్‌లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'విద్యా అమృతం', 'విద్యావారధి' కార్యక్రమాల ద్వారా పాఠాలు బోధించారు. 2023లో ఆయన తయారు చేసిన ఇన్నోవేటివ్ సైన్స్ క్యాలెండర్ పలువురి ప్రశంసలు పొందింది. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు ఎలా ప్రిపేర్వ్వాలో యూట్యూబ్ ద్వారా విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు.

కరోనా–19 సమయంలో 90 రోజులపాటు స్వచ్ఛంద సేవ, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యాశాఖ ద్వారా రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ వర్క్‌షాపుల్లో సబ్జెక్టు నిపుణుడిగా పాల్గొని మోడల్ పేపర్లు, మెటీరియల్స్‌ను తయారు చేశారు. రాష్ట్రంలోని భౌతిక రసాయన శాస్త్ర, మున్సిపల్ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ బోధనా మెళకువలను వివరిస్తూ అత్యధిక ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహిస్తున్నారు. ట్రిపుల్ ఐటిల్లో విద్యార్థులు సీట్లు సాధించేలా కృషి చేస్తున్నారు. కృష్ణా జిల్లా ఎన్ఎంఎంఎస్‌కు నోడల్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఎక్కువమంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందేలా బోధన అందేలా సహకరిస్తున్నారు. సైన్స్ ప్రాజెక్టు తదితర అంశాల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నారు. 'జాయ్ ఫుల్ లెర్నింగ్'తో ఒత్తిడిలేని విద్యాబోధన చేస్తున్నారు.

'శ్రీని సైన్స్ మైండ్' వెబ్‌సైట్ ద్వారా...

ఆరేళ్ల క్రితం 'శ్రీనిసైన్స్ మైండ్' అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించి, అందులో అనేక అంశాలను వివరిస్తున్నారు శ్రీనివాసరావు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టీచర్లకు, విద్యార్థులకు హ్యాండ్‌బుక్స్, స్టడీ మెటీరియల్, లెసన్‌ప్లాన్స్, ల్యాబ్ యాక్టివిటీ, ప్రాజెక్టు వర్కులను అందిస్తూ వస్తున్నారు. 2022లో జిల్లా స్థాయిలో, 2023లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారాలు పొందారు.

ప్రతి విద్యార్థిపైనా కేంద్రీకరణ

ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక కేంద్రీకరణ చేసి, వారికి అర్థమయ్యే రీతిలో వివరించటం ఒక విధానంగా అమలు చేస్తున్నాను. నేను విశ్లేషణ (అనాలసిస్), ప్రశ్నించటం (క్వశ్చనింగ్), భావప్రసరణ (ట్రాన్సలైజేషన్) వంటి పద్ధతుల ద్వారా బోధన అందిస్తున్నా. తరగతిలో గదిలోనే కాకుండా క్రీడామైదానాలు, ఆవరణలు, క్షేత్రస్థాయి సందర్శనల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. సైన్స్ విజ్ఞానపరమైన కృత్యాలను వ్యక్తిగతంగానూ, జట్టు కృత్యంగా చేయిస్తూ మెరుగైన ఫలితాలు చేసిన వారికి బహుమతులు ఇస్తూ, ప్రోత్సహిస్తున్నాను. ఆటల్లో గెలుపు ఓటములు, ఆలోచనల్లో అనుకూల, వ్యతిరేక అంశాల నిర్వహణ, సైన్స్ సూత్రాలు, ప్రాజెక్టు వంటి అంశాలపై కృత్యపద్ధతులపై అవగాహన కల్పిస్తున్నాం.

–మిద్దె శ్రీనివాసరావు,
భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు

ఇన్నోవేషన్ ఆలోచనలు



సార్ చెప్పే కాన్సెప్ట్స్, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను విన్న తర్వాత నాలో ఇన్నోవేషన్ ఆలోచనలు ఎన్నో వచ్చాయి. భవిష్యత్తులో శాస్త్రవేత్తగా ఎదుగుతాననే నమ్మకం ఏర్పడింది. మంచి పరిశోధనలు జరిపి, దేశానికి ఉపయోగపడాలని భావిస్తున్నా.

– డి.మధుహాసిని, 9వ తరగతి

సబ్జెక్టుపై ఆసక్తి




భౌతిక రసాయన శాస్త్రం కష్టం అనే భావనను సార్ తొలగించారు. పైగా నేర్చుకుంటే ఇది చాలా తేలిక అన్న భావన కలిగించారు. ప్రత్యక్ష ఉదాహరణలు, ప్రయోగాలు, ప్రాజెక్టుల ద్వారా తెలియజేసినా సర్‌కు అభినందనలు. సర్ చెప్పే ప్రతి క్లాస్ కోసం మేము ఎదురుచూస్తుంటాం. మాలో దాగున్న శక్తిని వెలికితీసే విధంగా బోధన అద్భుతంగా ఉంటుంది.

– టి.సాగర్, 9వ తరగతి



27న పాట విడుదల

రామ్ చరణ్, శంకర్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమా 'గేమ్ ఛేంజర్'. ఈ సినిమా నుండి మూడో సింగిల్‌గా మెలోడీ పాటను తీసుకు రానున్నట్లు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ తెలిపారు. ఈ పాట ప్రేక్షకులందరినీ కొత్త ప్రపంచంలోకి తీసుకెళుతుందని, సరికొత్త అనుభూతిని ఇస్తుందని చెప్పారు. పాట ప్రోమోని నవంబర్ 25న.. సాంగ్‌ని నవంబర్ 27న రిలీజ్ చేయబోతున్నట్లు తాజాగా తమన్ ట్వీట్ చేశారు. ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎస్.జె.సూర్య, అంజలి, సునీల్, తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా జనవరి 10న విడుదలకు సిద్ధంగా ఉంది. రిలీజ్‌కు ఇంకా 50 రోజులు మాత్రమే ఉందని చెబుతూ ఓ సరికొత్త పోస్టర్‌ని కూడా చిత్రబృందం తాజాగా విడుదల చేసింది.



సింపుల్‌గా చేయమన్నారు

నాగచైతన్య, శోభితా ధూలిపాళ్ల వివాహం డిసెంబర్ 4న అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనుంది. ఇప్పటికే పెళ్లి పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ వేడుక గురించి నాగార్జున ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చారు. పెళ్లి చాలా సింపుల్‌గా చేస్తున్నట్లు వెల్లడించారు. నాగచైతన్య–శోభిత పెళ్లికి అన్నపూర్ణ స్టూడియోస్ వేదిక కావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఇది కేవలం స్టూడియో మాత్రమే కాదని.. తమ కుటుంబ వారసత్వంలో ఒక భాగమన్నారు. ఈ స్టూడియోస్ తన నాన్న గారికి ఎంతో ఇష్టమైన ప్రదేశం అని చెప్పారు. పెళ్లిని చాలా సింపుల్‌గా చేయాలని చైతూ కోరినట్లు నాగార్జున పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సినీ ప్రముఖులు మొత్తం 300 మందిని మాత్రమే ఈ వివాహ వేడుకకు ఆహ్వానించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. స్టూడియోలో ఏర్పాటు చేసిన అందమైన సెట్‌లో చై–శోభిత ఒక్కటి కాబోతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పెళ్లి పనులు కూడా వారిద్దరే దగ్గరుండి చూసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే సంప్రదాయ తెలుగు పద్ధతిలో పెళ్లి చేస్తున్నట్లు వివరించారు. పెళ్లి తర్వాత రిసెప్షన్‌కు సంబంధించిన వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని నాగార్జున స్పష్టం చేశారు.



'మిమ్మల్ని మీరు నమ్మితే..'

సమంత తాజాగా తన ఇన్‌స్టాలో ఓ కవితని షేర్ చేశారు. 'మిమ్మల్ని అందరూ నిందిస్తున్నప్పుడు.. మీరు తలెత్తుకొని నిలబడితే.. పురుషులంతా మిమ్మల్ని అవమానించినప్పుడు.. మిమ్మల్ని మీరు నమ్మితే..' అంటూ ఈ కవిత మొదలైంది. 'రిస్క్ చేసి ఓడిపోయావా!? కొత్త ప్రయాణం మొదలుపెట్టు. అంతేకానీ ఓటమి గురించి ఆలోచిస్తూ కూర్చోకు. హృదయాన్ని కఠినం చేసుకో.. సుదీర్ఘ ప్రయాణంకై ధైర్యంగా కదులు.. నీ దగ్గర ఏమీ లేనప్పుడు సంకల్పమే నిన్ను నడిపిస్తుంది. అప్పుడు నిన్ను నిందించేవారికి సైతం సమాధానం చెప్పొచ్చు' అంటూ సాగిన ఈ కవితని పోస్ట్ చేసి, దీన్ని అందరితో పంచుకోవాలని ఉందని క్యాప్షన్ జతచేశారు.



'ఆర్‌సీ-16' జగపతిబాబు

రాంచరణ్‌తో బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వస్తోన్న చిత్రం ఆర్‌సీ–16. ఈ మూవీలో జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ విషయాన్ని తాజాగా మేకర్స్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో బాలీవుడ్ నటి జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ మూవీకి తంగలాన్ కాస్ట్యూమ్ డిజైనర్ ఏగన్ ఏకాంబరం పనిచేస్తున్నారు. ఈ మూవీని సుకుమార్ రైటింగ్స్–మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నారు.



'బచ్చల మల్లి' 'అదే నేను అసలు లేను..'

అల్లరి నరేశ్ హీరోగా తెరకెక్కుతున్న 'బచ్చల మల్లి' చిత్రం నుండి తాజాగా పాట విడుదలైంది. అమృత అయ్యర్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా చేస్తున్నారు. ఈ చిత్రాన్ని సుబ్బు మంగదేవి తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'అదే నేను అసలు లేను' అంటూ సాగే పాట విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణ కాంత్ లిరిక్స్ అందించారు. విశాల్ చంద్రశేఖర్ స్వరాలు సమకూర్చారు.



'కన్నప్ప' మోహన్‌బాబు

మంచు విష్ణు నటిస్తున్న 'కన్నప్ప' చిత్రం నుండి తాజాగా మోహన్‌బాబు లుక్ విడుదలైంది. ఈ చిత్రంలో మహదేవ శాస్త్రి పాత్రలో ఆయన కనిపించనున్నారు. 24 ఫిలిమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్, బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్, మళయాల నటుడు మోహన్ లాల్, శరత్ కుమార్ గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారు. కన్నప్ప సినిమాను డిసెంబర్ నెలలో రిలీజ్ చేస్తామని గతంలోనే మూవీ మేకర్స్ వెల్లడించారు. దాదాపు రూ. 100 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోందని వార్తలు వినిపిస్తున్నాయి.

తొలిరోజే 17వికెట్లు పతనం

- ఇండియా–150ఆలౌట్
- ఆస్ట్రేలియా – 67/7
- బుమ్రా, సిరాజ్ మెరుపులు
- పెర్త్‌లో పేసర్లదే హవా!



నితీశ్‌కుమార్‌రెడ్డికి టెస్టుల్లో అరంగేట్రం క్యాప్ అందిస్తున్న విరాట్ కోహ్లి

పెర్త్: పెర్త్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్ట్‌లో భారత జట్టు పట్టుబిగిస్తోంది. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 150పరుగులకే పరిమితమైనా.. కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా (4/17), మహ్మద్ సిరాజ్ (2/17) రాణించి ఆసీస్‌ను 67 పరుగులకే 7వికెట్లు పడగొట్టారు. దీంతో ఒక్కరోజే 17 వికెట్లు పడ్డాయి.

టాస్ గెలిచిన భారత కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. రెండో ఓవర్లోనే మిచెల్ స్టార్క్ డేంజరస్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(0)ను డకౌట్ చేశాడు. ఆ తర్వాత 23బంతులు ఎదుర్కొని దేవ్‌దత్ పడిక్కల్ కూడా పరుగుల ఖాతా తెరవకుండానే నిష్క్రమించాడు. ఓవైపు కంగారూ పేసర్లు చెలరేగుతున్నా కేఎల్ రాహుల్(26) ఆచి తూచి ఆడాడు. మరోవైపు క్రీజులో కుదురుకున్నట్టే కనిపించిన విరాట్ కోహ్లీ(5)ని హేజిల్‌వుడ్ బౌన్స్‌తో బోల్తా కొట్టించాడు. ఆ దశలో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి(41) రిషభ్ పంత్(37) చెక్కుచెదరని ఏకాగ్రతతో ఆడారు. దాంతో, భారత జట్టు 150 పరుగులు చేయగలిగింది. అనంతరం ఇన్నింగ్స్ మొదలెట్టిన ఆసీస్‌కు బుమ్రా ఆదిలోనే షాకిచ్చాడు. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(8), నాథన్ మెక్‌స్వీనే(10)లను ఔట్ చేసి భారత్‌కు బ్రేకిచ్చాడు. మార్నస్ లబూషేన్(2)ను ఔట్ చేసిన సిరాజ్ కంగారూలను మరింత కష్టాల్లో పడేశాడు. క్రీజ్‌లో కీపర్ అలెక్స్ క్యారీ(19), స్టార్క్(6) ఉన్నారు. తొలిరోజు ఆట ముగిసే సరికి ఆస్ట్రేలియా 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 83 పరుగులు వెనకబడి ఉంది.

నితీశ్, హర్షిత్ అరంగేట్రం

తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి, ఢిల్లీ పేసర్ హర్షిత్ రాణా టెస్టుల్లో అరంగేట్రం చేశారు. పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా శుక్రవారం నుంచి ప్రారంభమైన తొలిటెస్ట్‌లో వీరిద్దరూ టీమిండియా జట్టులో చోటు దక్కించుకున్నారు. టీమిండియా కష్టాల్లో ఉన్న దశలో నితీశ్ రెడ్డి బ్యాటింగ్‌లో రాణించి 59 బంతుల్లో 6ఫోర్లు, సిక్సర్ సాయంతో 41పరుగులు చేయగా.. బౌలింగ్‌లో హర్షిద్ రాణా ఆసీస్ బ్యాటర్ హెడ్‌ను ఔట్‌చేసి కెరీర్ తొలి వికెట్‌ను సాధించాడు.

కెఎల్ రాహుల్ ఔట్ వివాదాస్పదం

టీమిండియా ఓపెనర్ కేఎల్ రాహుల్ ఔట్ వివాదాస్పదమైంది. ఇన్నింగ్స్ 23వ ఓవర్‌లో రెండో బంతిని మిచెల్ స్టార్ వేయగా.. ఆఫ్‌సైడ్ వెళ్తున్న ఆ బంతిని రాహుల్ ఆడేందుకు ప్రయత్నించాడు. ఫీల్డ్ అంపైర్ ఆ బంతి బ్యాట్ తాకలేదనే అభిప్రాయంతో ఔట్ ఇవ్వలేదు. కానీ, థర్డ్ అంపైర్ మాత్రం సమీక్షలో కేఎల్ ఔట్ అయినట్లు ప్రకటించాడు. దీంతో ఫీల్డ్ అంపైర్ కూడా తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సి వచ్చింది. దీంతో ఇది వివాదాస్పదంగా మారింది. డీఆర్ఎస్ సమీక్షలో బంతి బ్యాట్‌ను తాకినట్లు స్పష్టత లేదు. అది ప్యాడ్‌ను బ్యాట్ తాకడంతో స్పైక్స్ వచ్చినట్లు రాహుల్ పేర్కొన్నాడు. దీంతో పూర్తిగా చెక్ చేయకుం డానే నిర్ణయాన్ని వెలువరించడం సరైంది కాదంటూ సర్వత్రా విమర్శలూ వచ్చాయి.

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)స్వీపే (బి)స్టార్క్ 0, కెఎల్ రాహుల్ (సి)క్యారీ (బి)స్టార్క్ 26, పడిక్కల్ (సి)క్యారీ (బి)హేజిల్‌వుడ్ 0, కోహ్లి (సి)ఖవాజా (బి)హేజిల్‌వుడ్ 5, పంత్ (సి)స్మిత్ (బి)కమిన్స్ 37, జురెల్ (సి)లబూషేన్ (బి)మిఛెల్ మార్ష్ 11, సుందర్ (సి)క్యారీ (బి)మాఛెల్ మార్ష్ 4, నితీశ్ రెడ్డి (సి)ఖవాజా (బి)కమిన్స్ 41, హర్షిత్ (సి)లబూషేన్ (బి)హేజిల్‌వుడ్ 7, బుమ్రా (సి)క్యారీ (బి)హేజిల్‌వుడ్ 8, సిరాజ్ (నాటౌట్) 0, అదనం 11. (49.4ఓవర్లలో ఆలౌట్) 150పరుగులు. **వికెట్ల పతనం:** 1/5, 2/14, 3/32, 4/47, 5/59, 6/73, 7/121, 8/128, 9/144, 10/150 **బౌలింగ్:** స్టార్క్11-3-14-2, హేజిల్‌వుడ్ 13-5-29-4, కమిన్స్ 15.4-2-67-2, లియాన్ 5-1-23-0, మార్ష్ 5-1-12-2.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: ఖవాజా (సి)కోహ్లి (బి)బుమ్రా 8, స్వీపే (ఎల్‌బి)బుమ్రా 10, లబూషేన్ (ఎల్‌బి)సిరాజ్ 2, స్మిత్ (ఎల్‌బి)బుమ్రా 0, హెడ్ (బి)హర్షిత్ రాణా 11, మిఛెల్ మార్ష్ (సి)రాహుల్ (బి)సిరాజ్ 6, క్యారీ (బ్యాటింగ్) 19, కమిన్స్ (సి)పంత్ (బి)బుమ్రా 3, స్టార్క్ (బ్యాటింగ్) 6, అదనం 2. (27ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 67పరుగులు. **వికెట్ల పతనం:** 1/14, 2/19, 3/19, 4/31, 5/38, 6/47, 7/59 **బౌలింగ్:** బుమ్రా 10-3-17-4, సిరాజ్ 9-6-17-2, హర్షిత్ రాణా 8-1-33-1.

సెమీస్‌కు సాత్విక్-చిరాగ్

చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ




షెన్‌జెంగ్(చైనా): చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ సింగిల్స్‌లో భారత పోరాటం ముగియగా.. పురుషుల డబుల్స్‌లో చిరాగ్–సాత్విక్ జంట సెమీస్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 18–21, 15–21తో 3వ సీడ్, డెన్మార్క్‌కు చెందిన ఆంటోన్సెన్ చేతిలో ఓటమిపాలయ్యాడు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో తొలి గేమ్‌లో పోరాడిన లక్ష్యసేన్.. రెండో గేమ్స్‌లో పుంజుకొనేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. ఇక పురుషుల డబుల్స్‌లో 6వ సీడ్ సాత్విక్–చిరాగ్ జంట 21–16, 21–19తో 2వ సీడ్, డెన్మార్క్‌ఉ చెందిన అస్త్రుఫ్–ఆండెర్స్‌ను ఓడించారు. శనివారం జరిగే సెమీస్‌లో భారతజంట కొరియాతో తలపడనుంది.

ప్రొ కబడ్డీ సీజన్–11

యుపి యోధా గెలుపు

నోయిడా: ప్రొ కబడ్డీ సీజన్–11లో యుపి యోధా జట్టు మరో విజయాన్ని నమోదు చేసుకుంది. షాహిద్ విజయ్‌సింగ్ పాఠక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో యుపి జట్టు 40–24పాయింట్ల తేడాతో తమిళ్ తలైవాస్‌పై ఘన విజయం సాధించింది. యుపి జట్టులో భవానీ రాజ్‌పుత్(10) రైడ్స్‌లో రాణించగా.. హితేజ్(6) ట్యాకిల్స్‌లో మెరిసారు. యుపి జట్టు రైడ్స్‌ద్వారా 17, ట్యాకిల్స్ ద్వారా 14పాయింట్లు సాధించడంతోపాటు ఏకంగా నాలుగుసార్లు తమిళ్ జట్టును ఆలౌట్‌కూడా చేసింది. ఇక తమిళ్ జట్టులో విశాల్ చాహల్(6) రైడ్స్‌లో, నితీశ్(6) ట్యాకిల్స్‌లో రాణించారు. ఈ గెలుపతో యుపి జట్టు 28పాయింట్లతో 9వ స్థానానికి ఎగబాకింది. మరో మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 35–21పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ ప్యాంథర్స్‌ను చిత్తుచేసింది. ఢిల్లీ రైడర్ ఆషు మాలిక్(9), యోగేశ్(5) రాణించారు. ఢిల్లీ జట్టు నాలుగుసార్లు జైపూర్‌ను ఆలౌట్ చేసింది.

సెహ్వాగ్ తనయుడు డబుల్ సెంచరీ



ఆర్యన్ సెహ్వాగ్(297)

న్యూఢిల్లీ: టీమిండియా మాజీ క్రికెటర్ వీరంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యవీర్ సెహ్వాగ్ కూచ్ బెహర్ ట్రోఫీలో తృటిలో ట్రిపుల్ సెంచరీని మిస్ చేసుకున్నాడు. షెల్లాంగ్‌లోని ఎంసిఎ గ్రౌండ్‌లో ఢిల్లీ ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆర్యవీర్.. మేఘాలయపై ఈ ఫీట్‌ను సాధించాడు. ఆర్యవీర్ మెరుపు ఇన్నింగ్స్ 51ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. అతడితోపాటు ఓపెనర్ అర్నవ్ బుగ్గ(114), ధన్య నక్రా(130)లు శతకాలు మెరవడంతో మూడోరోజు ఆట ముగిసే సమయానికి ఢిల్లీ జట్టు 5 వికెట్ల నష్టానికి 623 పరుగులు చేసింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో మేఘాలయ 260పరుగులు చేసింది. ఆర్యవీర్–బుగ్గన తొలివికెట్‌కు 180పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అండర్–19 ఆటగాళ్లకోసం బిసిసిఐ ఆధ్వర్యంలో నాలుగురోజుల మ్యాచ్‌లు జరుగుతున్నాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68